# ప్రజా తపన

prajathapana.com

*News that matters*




అల్పమైన విషయాలకై ప్రార్థించకండి, శరీర సుఖాల కోసం తాపత్రయపడితే మనుషులకు, జంతువులకు వ్యత్యాసం ఏముంటుంది?

- స్వామి వివేకానంద


సంపుటి :01 సంచిక: 39 బుధవారం 22 మార్చి 2023 మిరియాల. మంజునాథ ఆధ్వర్యంలో పేజీలు :08 ధర :05/-


## ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పిల్లలకు రాగిజావ

**ప్రజాతపన ,అమరావతి**



ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పిల్లలకు రాగిజావ అందించే కార్యక్రమాన్ని తన క్యాంపు కార్యాలయం నుంచి ప్రారంభించారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి. ఈ సందర్భంగానే ఆయన మాట్లాడుతూ... తాము అధికారంలోకి వచ్చిన మొదటిరోజు నుంచి కూడా విద్యార్థుల కోసం చాలా అడుగులు వేశామని చెప్పారు. బడి మానేసే పిల్లల సంఖ్యను తగ్గించడం ఎలా, స్కూళ్లలో సదుపాయాలను కల్పించడం ఎలా, మేథో వికాసాన్ని పెంచడానికి ఎలాంటి చర్యలు తీసుకోవాలని అలోచించి మరీ అనేక చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు.

గర్భవతులైన మహిళల దగ్గర నుంచి చిన్నారులు వరకు సంపూర్ణ పోషణ ద్వారా పౌష్టికాహారాన్ని అందిస్తున్నామని సీఎం జగన్ పేర్కొన్నారు. తర్వాత ఇంగ్లిషు మీడియం, సీబీఎస్ఈ సిలబస్, బైలింగువల్ టెక్ట్స్‌బుక్స్, ఐఎఫ్‌పీ ప్యానెల్స్ ఆరో తరగతి నుంచి ఏర్పాటు, 8వ తరగతి పిల్లలకు ట్యాబులు ఇవ్వడం? ఇలా ప్రతి అడుగులోనూ పిల్లలను చేయిపట్టి నడిపిస్తున్నామన్నారు. అమ్మ ఒడి, విద్యాకానుక అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. పై చదువుల్లో కూడా అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నామని ఆయన వివరించారు. విద్యాదీవెన, వసతి దీవెన కార్యక్రమాలు అమలు చేస్తున్నామన్న ఆయన... మన పిల్లలు అందర్నీకూడా భావి ప్రపంచంతో పోటీ పడి వారు నెగ్గేలా ఈ కార్యక్రమాలు చేపట్టామని వెల్లడించారు. గోరుముద్ద కార్యక్రమాన్ని మరింతగా పటిష్టంగా అమలు చేసేలా అడుగులు వేస్తున్నట్లు వ్యాఖ్యానించారు. ఈరోజు నుంచి రాగిజావ కూడా పిల్లలకు అందిస్తామన్నారు. గోరుముద్దను మరింత మెరుగ్గా చేయడానికే ఈ ప్రయ్నతాలని సీఎం జగన్ స్పష్టం చేశారు. పిల్లలకు ఐరన్ కాని, కాల్షియం కాని పెరగడానికి ఈ ఆహారం ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. 1 నుంచి 10 తరగతి పిల్లలకు దాదాపు 38 లక్షల మంది పిల్లలకు పౌష్టికాహారాన్ని అందిస్తున్నామన్నారు. తమ ప్రభుత్వం రాకముందు పరిస్థితులు ఎలా ఉన్నాయో, ఇప్పుడు పరిస్థితులు ఎలా ఉన్నాయో.. ఒకసారి తేడాను గమనించాలని కోరారు. మొత్తం సంవత్సరం అంతా కలిపినా కూడా గతంలో ఏడాదికి కేవలం రూ.450 కోట్లు కూడా ఖర్చు చేయలేని పరిస్థితి ఉండేదని గుర్తు చేశారు ఆయాలకు 8-10 నెలలు బకాయిలు పెట్టే పరిస్థితి ఉండేదని.. సరుకులు కూడా 6-8 నెలలుగా బకాయిలు పెట్టే వాళ్లను చెప్పారు. ఇలా బకాయిల పెడితే? క్వాలిటీ అనేది ఉండదని

(మిగతా 2లో)



## ప్రపంచంలో చాలా ముఖ్యమైన విదేశీ రాజకీయ పార్టీ బీజేపీ

**అమెరికన్ మీడియా వాల్ స్ట్రీట్ జర్నల్**

**ప్రజాతపన ,న్యూఢిల్లీ :**

భారతీయ జనతా పార్టీ ప్రపంచంలో చాలా ముఖ్యమైన విదేశీ రాజకీయ పార్టీ అని వాల్ స్ట్రీట్ జర్నల్ లో ప్రచురితమైన ఓ వ్యాసం పేర్కొంది. అయితే ఈ పార్టీపై అవగాహన చాలా తక్కువగా ఉందని తెలిపింది. వాల్టర్ రసెల్ మీడ్ ఈ వ్యాసాన్ని రాశారు."అమెరికా జాతీయ ప్రయోజనాల దృష్ట్యా, భారత దేశ అధికార పార్టీ బీజేపీ ప్రపంచంలో చాలా ముఖ్యమైన విదేశీ రాజకీయ పార్టీ. దీనిపై చాలా తక్కువ అవగాహన ఉంది" అని ఈ వ్యాసం పేర్కొంది. 2014, 2019 లోక్‌సభ ఎన్నికల్లో గెలిచిన బీజేపీ, 2024లో మరోసారి విజయం సాధించే దిశగా దూసుకెళ్తోందని తెలిపింది. భారత దేశం ఓవైపు జపాన్‌తోపాటు ఆర్థిక శక్తిగా ఎదగడంతోపాటు, మరోవైపు ఇండో-పసిఫిక్‌లో అమెరికా వ్యూహంలో చాలా ముఖ్యమైన దేశంగా నిలిచిందని పేర్కొంది.భారత దేశంలో సమీప

(మిగతా 2లో)

## మహిళ గోప్యత హక్కుకు భంగం కాదా?

**ఈడీ అధికారికి కవిత రాసిన లేఖ**

**ప్రజాతపన ,న్యూఢిల్లీ,**



ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో ఈడీ దర్యాప్తు అధికారి జోగేంద్రకు కల్వకుంట్ల కవిత సంచలన లేఖ రాశారు. తాను ఫోన్లను ధ్వంసం చేశానని ఆరోపణ చేయడాన్ని కవిత తీవ్రంగా తప్పుపట్టారు. ఈడీ అధికారులు దురుద్దేశ పూర్వకంగా వ్యవహరిస్తున్నారని, అందుకని తాను గతంలో వాడిన ఫోన్లను సమర్పిస్తున్నానని అన్నారు. అయినా ఒక మహిళ ఫోన్‌ను స్వాధీనం చేసుకోవడం గోప్యత హక్కుకు భంగం కలగదా? అని కవిత ప్రశ్నించారు. దుర్బుద్ధితో వ్యవహరిస్తున్న దర్యాప్తు సంస్థ ఈడీ తాను ఫోన్లను ధ్వంసం చేశానని పేర్కొందని లేఖలో పేర్కొన్నారు. తనను కనీసం సమన్ చేయకుండా లేదా అడగకుండానే ఏ పరిస్థితుల్లో ఎందుకు దర్యాప్తు సంస్థ ఈ ఆరోపణలు చేసిందని కవిత ప్రశ్నించారు. తనను తొలిసారిగా మార్చి నెలలో విచారణ కోసం ఈడీ పిలిచిందని అన్నారు. కానీ గత ఏడాది నవంబరులోనే ఫోన్లు ధ్వంసం చేశానని ఈడీ ఆరోపించడం అంటే దురుద్దేశపూర్వకంగా తప్పుడు ఆరోపణలు చేయడమే అని కవిత తీవ్రంగా తప్పుబట్టారు. తప్పుడు ఆరోపణను ఉద్దేశపూర్వకంగా లీకేజీ ఇవ్వడం వల్ల తన రాజకీయ ప్రత్యర్థులు తనను

(మిగతా 2లో)

## ఉరి శిక్ష అమలుపై నిపుణుల కమిటీ



**ప్రజాతపన ,న్యూఢిల్లీ :**

కొన్ని కేసుల్లో కోర్టులు మరణశిక్షవిధిస్తున్న విషయం తెలిసిందే. అయితే ఇవాళ ఆ అంశంపై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. మెడకు ఉరివేసి చంపడం కన్నా.. నొప్పి లేనటువంటి ఇతర పద్ధతుల్లో ప్రాణాలు తీసే వీలు ఉందా అని ఇవాళ సుప్రీంకోర్టు ప్రశ్నించింది. మెడకు ఉరి వేసి శిక్షించడం కన్నా.. తక్కువ స్థాయిలో

(మిగతా 2లో)



## వచ్చె రెండు నెలల్లో సిఎం విశాఖ నుంచి పాలన

**ప్రజాతపన ,అమరావతి**

చీర కొంటే కార్ ఫ్రీ అన్న రీతిలో స్కిల్ డవలప్మెంట్ స్కీంలో టీడీపీ అధినేత చంద్రబాబు స్కాం చేశారని ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ విమర్శించారు.స్కిల్ డెవలప్‌మెంట్ స్కీం స్కాంలో దేశంలో నే అతి పెద్దదన్నారు. చంద్రబాబు తన 40 ఏళ్ల రాజకీయ అనుభవం ఉపయో గించుకుని స్కాంలో చక్రం తిప్పాడరి చెప్పారు.ఇండియాపై కెన్యా గెలిచిన ట్టు ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ గెలిచిం దన్నారు.అయితే టమిపై ఆత్మ పరిశీల న చేసుకుంటామని, మూలలు తెలు సుకుంటామన్నారు. ఇప్పటికే రాష్ట్రం లో వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో 175 సీట్లు గెలుస్తామన్నారు. సరిగ్గా రెండు నెలల్లో విశాఖ కేంద్రంగా పరిపాలన రాజధాని ప్రక్రియ ప్రారంభమవుతుందని స్పష్టం చేశారు.

త్వరలోనే సీఎం జగన్ విశాఖ నుంచే పరిపాలన సాగిస్తారని, అది స్వయంగా ముఖ్యమంత్రే చెప్పారన్నా రు. ఈమేరకు విశాఖలో ఏర్పాట్లు కూడా పూర్తయ్యాయన్నారు.

## ఆకాశాన్ని తాకుతున్న బంగారం ధరలు



**త్వరలోనే రూ.70,000 కు చేరే ఛాన్స్**

**ప్రజాతపన ,న్యూఢిల్లీ,**

బంగారం ధరలు మళ్లీ ఎగిసిపడుతున్నాయి. దేశీయ మార్కెట్‌లో ఇప్పటికే 24 క్యారెట్ గోల్డ్ రేటు రూ.60,000 దాటింది. గడిచిన 10 రోజుల్లోనే 10 గ్రాముల ధర దాదాపు రూ.5,000 పుంజుకోవడం గమనార్హం. ఈ క్రమంలో తర్వలోనే మునుపెన్నడూ లేనివిధంగా తులం విలువ రూ.70,000లను తాకవచ్చన్న అంచనాలు ఇప్పుడు గట్టిగా వినిపిస్తున్నాయి. గత వారం భువనేశ్వర్‌లో రూ.57,620గా ఉన్న 10 గ్రాముల 99.9 స్వచ్ఛత పసిడి రేటు.. ప్రస్తుతం రూ.61,400లకు చేరింది. దీంతో ఇదే జోరు కొనసాగితే రాబోయే రోజుల్లో ధర రూ.70,000లకు వెళ్లవచ్చనే అభిప్రాయం మార్కెట్ వర్గాల్లో వ్యక్తమవుతున్నది.

**నగల ధరలు ఇలా..**

ఆభరణాల బంగారమైన 22 క్యారెట్ ధరలు కూడా దూసుకుపోతున్నాయి. ఈ నెల 9న 99.5 స్వచ్ఛత కలిగిన పుత్తడి ధర భువనేశ్వర్‌లో 50,500లుగా ఉన్నది. అయితే ఇప్పుడిది రూ.55,400 పలుకుతుండటం విశేషం. పెండ్లిళ్ల సీజన్ కావడంతో మార్కెట్‌లో బంగారానికి డిమాండ్ కనిపిస్తున్నదని నగల వర్తకులు చెప్తున్నారు. ఈ నేపథ్యంలోనే తులం 24 క్యారెట్ ధర రూ.70,000 తాకితే.. 22 క్యారెట్ రేటు సైతం రూ.65,000-66,000 దరిదాపుల్లోకి రావచ్చన్న అంచనాలను వెలిబుచ్చుతున్నారు.

బ్యాంకింగ్ సంక్షోభం వల్లే..

అమెరికా, ఐరోపాల్లో తలెత్తిన బ్యాంకింగ్ సంక్షోభం వల్లే

(మిగతా 2లో)

ప్రజా తపన
prajathapana.com
News that matters

# ఉగాది విశిష్టత



## ప్రజాతపన , పర్వదినం

మన పండుగలలో ఉగాది ఎంతో విశిష్టమైనది. చాంద్రమాన సంవత్సరం ప్రారంభ రోజు ఉగాది. మన భారతీయ పండుగలు అన్నీ ఖగోళ శాస్త్ర అంశాలతో ముడిపడి ఉన్నవి. అందుకని ముందుగా ఈ విషయమై కొంత పరిచయం చేస్తున్నాను. విశ్వం లోని అంశాలైన నక్షత్రాలు, గ్రహాలు, ఉపగ్రహాలు, తోకచుక్కలు, గ్రహశకలాలు మొదలయిన వాటి స్థితి గతుల్ని వివరించే శాస్త్రమే "ఖగోళశాస్త్రం". శాస్త్రాలన్నింటిలో ప్రముఖమైన శాస్త్రంగా .. దీన్ని చెప్పుకోవచ్చు.

**ఖగోళం :** భూమి వాతావరణానికి అవతల వ్యాపించి యున్న అనంత విశ్వాన్ని 'అంతరిక్షం' అంటారు. గ్రహతారకాదులతో కూడి వున్న ఆ అంతరిక్ష పరిధినే "ఖగోళం" అని వ్యవహరిస్తాం. కాలమానానికి ఆధారం "ఖగోళం".

ఖగోళశాస్త్ర పరంగా మన 'ఉగాది' ని సంవత్సరారంభం' గా నిర్ణయించారు. మన పూర్వీకులు. 'సంవత్సరం" అనేది కాలమానంలో ఒక అంశం. నక్షత్రాల, గ్రహాల ఉనికీ చలనాలను బట్టి ఖగోళశాస్త్ర పరంగా కాలమానం ఏర్పడింది. భారతదేశంలో కాలగణన మూడు విధాల సాగుతున్నది. మనది చాంద్రమానం. సౌరమానం, బార్హస్పత్య మానాలు కూడా దేశంలో ఆయా ప్రాంతాల్లో అనుసరింపబడుతున్నాయి. చాంద్రమానం అంటే చంద్రుడికీ, నక్షత్రాలకు సమీప సంబంధాన్ని పురస్కరించుకొని గుణించే విధానం.

భూమి ఒక ఆత్మ ప్రదక్షిణం చేస్తే 1 రోజు' అనీ, చంద్రుడు ఒక భూ ప్రదక్షిణం చేస్తే '1నెల' అని, భూమి ఒక సూర్య ప్రదక్షిణం చేస్తే '1 సంవత్సరం" ....... ఇలా కాలమానాన్ని ఖగోళ ఆధారంగానే లెక్కించుకుంటున్నాం మనం. మనం పాటించేది చాంద్రమానం. ఇందులో 15 తిథులు రెండు పక్షాలు కలిపి ఒక నెల అవుతుంది. చైత్రమాసం నుండి ఫాల్గుణ మాసం వరకు 12 నెలలతో ఒక సంవత్సరం పూర్తి అవుతుంది. ఇలాంటి చాంద్రమాన సంవత్సరాలు 60. ఈ 60 సంవత్సరాలకు పేర్లు ఉన్నాయి. నిన్నటి వరకు గడిచిన సంవత్సరం శుభకృత్ నామ సంవత్సరం. ఈ ఉగాది నుండి ప్రారంభమయ్యే సంవత్సరం పేరు శోభకృత్ నామ సంవత్సరము. దీనికే శోభన నామ సంవత్సరము అని కూడా పేరు. 60 సంవత్సరాలలో ఇది 37వ సంవత్సరం.

## శ్రీ శోభన నామ సంవత్సర ఫలమ్

శ్లో: శోభనే వత్సరే సర్వసస్యానామతివృద్ధయః!
నృపాణాం స్నేహమన్యోన్యం ప్రజానాం చ పరస్పరం !!

శ్రీ శోభన సంవత్సరంలో మంచి వర్షములు, ఆరోగ్యము, సంపద, పాడిపంటలు బాగుగా వృద్ధిచెందును, లోకములో యాగములు ఉత్సవములు బాగుగా జరుగుట, రాజులు నూతన స్నేహములు పెంచుకొనుట, ప్రజలతో మైత్రి వృద్ధికై మంచి ప్రయత్నములు చేయుట జరుగును. అని మన జ్యోతిష్య సిద్ధాంత గ్రంథాలలో ఈ సంవత్సర ఫలితాన్ని చెప్పారు.

## ఉగాది ప్రాధాన్యం:

ఉగాది "యుగాది" అనే సంస్కృత పదానికి తెనుగు రూపం. తెనుగు, కర్ణాటక, మరాఠీ, మాళవ మొదలగు ప్రాంతాలలో సంవత్సరం చైత్ర శు? పాడ్యమి అంటే ఉగాదితో ప్రారంభమవుతుంది. కాలమానాన్ని గణించడానికి ఇది తొలి రోజు. శిశిర ఋతువు ఆకురాలు కాలం. ప్రకృతి చలితో ' గడ్డకట్టుకొనిపోతుంది. మోడు వారుతుంది. సంకోచం పొంది ఉంటుంది, శిశిరం తర్వాత వసంతం వస్తుంది. వసంతాగమనంతో ప్రకృతి. ఒక్కసారి పులకిస్తుంది. కొత్తదనాన్ని సంతరించుకుంటుంది. చెట్లు చిగిర్చి నూత్న సృష్టి అంకురిస్తుంది. సర్వత్రా ఒక చైతన్యం అంతరంగ ములను కదిలిస్తుంది. సృష్టి అంతటా నవకంతో పూలు తొడిగి, పిందెలు వేసి, కాయలు కాచి ఫలవంత మవుతుంది. కోకిలలు ఈ నూతనోత్సరానికి చక్కని గీతాలతో స్వాగతం పలుకుతాయి. శిశిర శైథిల్యం వదిలి సంకోచం పోయి వసంతం నూతనత్వంతో ప్రపుల్లమవుతుంది. ఇది సృష్టి క్రమం.

ఉగస్య ఆది అనేదే ఉగాది. "ఉగ" అంటే నక్షత్ర గమనం – జన్మ – ఆయుష్షు అని అర్థాలు. వీటికి 'ఆది' అనగా మొదలు 'ఉగాది'. అంటే ప్రపంచం జన్మ ఆయుష్షులకు మొదటిరోజు కనుక ఉగాది అయింది. ఇంకొకవిధంగా చెప్పాలంటే, 'యుగం' అనగా రెండు లేక జంట అని కూడా అర్థం. ఉత్తరాయణ, దక్షిణాయనములనబడే ఆయన ద్వయ సంయుతం 'యుగం' (సంవత్సరం) కాగా, ఆ యుగానికి ఆది యుగాది అయింది. అదే సంవత్సరాది. ఉగాది – వసంతాలకు గల అవినాభావ సంబంధం, సూర్యునికి సకల ఋతువులకు ప్రాతః సాయం కాలాది త్రికాలాలకు ఉషాదేవతయే మాతృస్వరూపం. భారతీయ సంప్రదాయం ప్రకారం చైత్ర శుక్ల పాడ్యమి నాడే అనగా ఉగాది రోజున సృష్టి జరిగిందని పురాణైతికంగా చెప్పబడింది.

## ఉగాది నేపథ్యం:

వేదాలను హరించిన సోమకుని వధించి మత్స్యవతారిదారియైన విష్ణువు వేదాలను బ్రహ్మకప్పగించిన శుభతరుణ పురస్కారంగా విష్ణువు ప్రీత్యర్థం 'ఉగాది' ఆచరణలోకి వచ్చిందని పురాణప్రతీతి. చైత్రశుక్లపాడ్యమినాడు విశాలవిశ్వాన్ని బ్రహ్మదేవుడు సృష్టించాడు కనుక సృష్టి ఆరంభించిన సంకేతంగా ఉగాది జరుపబడుతుందని కూడా చెప్పబడుతుంది. శాలివాహన చక్రవర్తి చైత్రశుక్లపాడ్యమినాడే పట్టాభిషిక్తుడై తన శౌర్యపరాక్రమాలతో శాలివాహన యుగకర్తగా భాసిల్లిన కారణాన ఆ యోధాగ్రని స్మృత్యర్థం ఉగాది ఆచరింపబడుతుందని చారిత్రక వృత్తాంతం. ఏది ఏమైనా జడప్రాయమైన జగత్తులో చైతన్యాన్ని రగుల్కొల్పి మానవాళిలో నూతనాశయాలను అంకురింపచేసే శుభదినం 'ఉగాది'. అంతేకాకుండా శ్రీకృష్ణ నిర్యాణం తర్వాత కలి ప్రారంభమైనది ఉగాదినాడే. మేషరాశిలో తొమ్మిది గ్రహాలు అశ్వి నక్షత్రంలో ప్రారంభమైన రోజు చైత్ర శుద్ధ పాడ్యమి నాడు ఉగాదిగా పిలవబడుతోంది. శిశిర ఋతువు ఆకురాలే కాలం. శిశిరం తరువాత వసంతం వస్తుంది. చెట్లు చిగుర్చి ప్రకృతి శోభాయమానంగా వుంటుంది. కోయిలలు కుహూకుహూ అని పాడుతాయి. ఉగాది రోజు నుండే తెలుగు సంవత్సరం మొదలవుతుంది, కాబట్టి ఇది తెలుగువారి మొదటి పండుగ. ఉగాది రోజున కొత్తగా పనులు ప్రారంభించటం పరిపాటి. ఆ రోజున ఉదయాన్నే లేచి ఇళ్లు, వాకిళ్లు, శుభ్ర పరచుకుంటారు. ఇంటి గుమ్మాలకు మామిడి తోరణాలు కట్టి అలంకరిస్తారు. తలంటి స్నానం చేసి, కొత్త బట్టలు ధరించి, ఉగాది పచ్చడితో దినచర్య ప్రారంభిస్తారు."ఈ పండుగను ద్రావిడ భాషలు మాట్లాడే ప్రజలు మరాఠీ ప్రాంతానికి వ్యాప్తి చేసారు. అక్కడ ఈ పండుగ గుడిపడ్వాగా పేరుపొందిందింది. హిందువులకు అత్యంత శ్రేష్ఠమైన ఈ ఉగాది ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర తదితర ప్రాంతాల్లో విశేషంగా జరుపుకుంటారు. ఆంధ్ర, కర్ణాటకల్లో ఉగాదిగా పరిగణిస్తే మహారాష్ట్రలో 'గుడిపాడ్వా' పేరుతో పిలుస్తారు. తమిళులు "పుత్తాండు" అనే పేరుతో, మలయాళీలు "విషు" అనే పేరుతోను, సిక్కులు "వైశాఖీ" గానూ, బెంగాలీలు "పొయ్‌లా బైశాఖ్" గానూ జరుపుకుంటారు. అయితే పండుగను నిర్వహించడంలో పెద్దగా తేడాలు లేవనే చెప్పవచ్చును. ఆంధ్రప్రదేశ్ లో ఉగాది రోజున పంచాంగ శ్రవణం జరుపుట ఆనవాయితీగా వస్తుంది. ఆ సంవత్సరంలోని మంచి చెడులను, కందాయ ఫలాలను, ఆదాయ ఫలాయాలను, స్థూలంగా తమ భావిజీవిత క్రమం తెలుసుకొని దాని కనుగుణమైన నిర్ణయాలు తీసుకోవటానికి ఇష్టత చూపుతారు. ఇలా ఉగాది పండుగను జరుపుకుంటారు. ఉగాది సంప్రదాయానుసారంగా రైతులను గౌరవించే వేడుకగా చెప్పడం జరిగింది. రైతులతో పాటుగా తెలుగు వారు ప్రతిఒక్కరు కూడా తమదిగా భావించే పండుగ ఉగాది-పర్వదినం.

## ఉగాది నాడు చెయవలసిన పనులు:

మన పంచాంగ కర్తలు ఉగాది నాడు చేయవలసిన పనులను ఇలాచెబుతున్నారు. 'అబ్దాది తైలాభ్యంగం– నూతన వస్త్రాభరణ ధారణం– నింబ కుసుమ భక్షణం – పంచాంగ శ్రవణం ప్రపాదానం రాజదర్శనం– వాసంత నవరాత్రి ప్రారంభం.

వ్రత గ్రంథాల్లో, ఈ పనులేకాకుండా ఎక్కువగా ఛత్రచామరాది స్వీకారం, బ్రహ్మపూజనం, దమనకపూజ, ఉమామహేశ్వర పూజ, సర్వాపచ్ఛాంతికర మహాశాంతి, పౌరుష ప్రతిపద్వ్రతం మొదలైనవి ఈనాటి కృత్యాలుగా చెప్పబడుతున్నాయి. వీటన్నిటిని సమన్వయం చేసి పరిగణిస్తే ఆనాటి విధాయక కృత్యాలలో క్రింది పది పనులు ముఖ్యమైనవిగా తెలుస్తున్నాయి..

(1)ప్రతిగృహధ్వజారోహణం, 2) తైలాభ్యంగం (3) నవవస్త్రాభరణధారణం, ఛత్రచామరాదిస్వీకారం(4) దమనేన బ్రహ్మపూజనం.(5) సర్వాకచ్ఛాంతకరమహాశాంతి, పౌరుష ప్రతిపద్వ్రతం.(6) నింబకుసుమ భక్షణం (7) పంచాంగ పూజ, పంచాంగ శ్రవణం.
(8) ప్రపాదాన ప్రారంభం (9) రాజదర్శనం 10) వాసంత నవరాత్రి ప్రారంభం.

వీటిలో కొన్నింటి గురించి వివరాలను తెలిసుకోవడం మంచిది.

## ప్రతి గృహధ్వజారోహణం:

పూర్వ గ్రంథాల్లో ఈనాడు ప్రతియింట ధ్వజారోహణం విధాయకకృత్యంగా చెప్పబడింది. ప్రతి యింటి పైనా ధ్వజాన్ని నిలపడం విజయచిహ్నం. ప్రతిదేవాలయానికి ధ్వజస్తంభం ఉంటుంది. మనకు స్వరాజ్యం వచ్చినప్పటి నుంచీ జెండా ప్రతిష్ఠాపనోత్సవాలు పరిపాటిగా ఉంటున్నాయి. సంవత్సరాది నాడు పూర్వం మన దేశంలో ప్రతి ఇంట్లో ఈ ధ్వజారోపణోత్సవాలు జరుగుతుండేవి. ఇంద్రలోకంలో ఇంద్రుడు నెలకొల్పే ధ్వజస్తంభాలకి ఇక్కడ నెలకొల్పే ఈ ధ్వజాలు వాటికి అనుకరణాలనీ మహారాష్ట్రుల విశ్వాసం" ఈ రెండు ఆచారాలు ఆంధ్రులలో ఉన్నట్లు కనపడదు.

## తైలాభ్యంగనం

సంవత్సరాది కృత్యాలలో తైలాభ్యంగ స్నానం అతిముఖ్యమైంది. తైలాభ్యంగనం అంటే నువ్వులనూనెతో తలంటి పోసుకోవడం. సకల శుభ కార్యాలకు ముందుగా తలంటి పోసుకోవడం మన విధుల్లో ఒకటి. సంవత్సరంలోని మొదటి పండుగకు అలాంటి మంగళస్నానం మరీ ముఖ్యం . తలంటు పోసుకోవడం వలన శరీరంలోని అన్ని ఇంద్రియాలకు పాటవం కలుగుతుంది. సుఖనిద్ర కలుగుతుంది.

### నవ వస్త్రాభరణధారణం, ఛత్రచామరాది స్వీకరణం:

సంవత్సరాది నాటి విధాయక కృత్యాలలో కొత్తబట్టలు, కొత్త నగలు, ధరించడం కొత్తగొడుగు కొత్త విసనకర్ర స్వీకరించడం, చెప్పబడ్డాయి. ఈ పండుగనాడు స్నానం చేసి శుచి అయి కొత్తబట్టలు కట్టుకుని కొత్తనగలు పెట్టుకొని దేహాన్ని అలంకరించుకోవడం మంగళకరమైంది. సంతోషప్రదమైంది. ఉత్సాహజనకమైంది. ఎండాకాలం ప్రారంభమౌతుంది కాబట్టి ఇప్పటి నుంచి గొడుగు వేసి కోవడం చాలా అవసరం. కాగా ఉగాదినాడు కొత్త గొడుగు సంపాదించి ఉంచుకోవాలని హితవు. ఛత్రధారణ నేత్ర శాంతికరంబీఅంటే కళ్లకు మంచిది. ఎండ, గాలి, వాన మొదలైన వాటి నుండి కాపాడి సౌఖ్యప్రదంగా ఉంచుతుంది. ఉగాదినాడు చామరము కూడా స్వీకరించాలి. వచ్చేవి గాలికోరే రోజులు. చామరాలతో విసురుకోవడం అవసరం. కాబట్టి వింజామరలు సేకరించి భద్రపరుచుకోవాలి. పూర్వం ఇవి బాగా వాడుకలో ఉంటూ ఉండేవి. ఇప్పుడు వీటిని మనం దేవాలయాల్లో మాత్రం చూస్తున్నాం.

## ఉగాది పచ్చడి:

ఉగాది పచ్చడి" ఈ పండుగకు ప్రత్యేకమైంది. షడ్రుచుల సమ్మేళనం – తీపి (మధురం), పులుపు (ఆమ్లం), ఉప్పు (లవణం), కారం (కటు), చేదు (తిక్త), వగరు (కషాయం) అనే ఆరు రుచులు కలసిన ఉగాది పచ్చడి తెలుగువారికి ప్రత్యేకం. సంవత్సరం పొడుగునా ఎదురయ్యే మంచి చెడులను, కష్ట సుఖాలను సంయమనంతో స్వీకరించాలన్న సందేశాన్ని ఉగాది పచ్చడి మనకు తెలియజేస్తుంది.. ఈ పచ్చడి కొరకు చెరకు, అరటి పళ్ళు, మామిడి కాయలు, వేప పువ్వు, చింతపండు, జామకాయలు, బెల్లం మొదలగునవి వాడుతుంటారు. వేపపువ్వు ప్రధాన ద్రవ్యంగా ఉగాదినాడు ఒక విధమైన పచ్చడిచేస్తారు. దీనికి ఉగాది పచ్చడి అనిపేరు. ఇది ఒక ఔషధయోగమని చెప్పవచ్చును. కొత్త చింతపండు తెచ్చి నీటితో పిసికి గింజలు, ఉట్లు, తొక్కలు మొదలగునవి లేకుండా తీసివేసి చిక్కటి గుజ్జు తయారు చేయాలి. ఆగుజ్జులో కావలసినంత కొత్త బెల్లము వేయాలి. అందులో వేపపూవులను కాడలు, పుల్లలు లేకుండా బాగు చేసి వేయాలి. అలా తయారు చేసిన గుజ్జులో కొద్దిగా నెయ్యి చేర్చి కలిపి తీసుకోవాలి. దీనిని పరగడుపున మొదటి జాములోనే పుచ్చుకోవాలి. దీనికి శాస్త్ర ప్రమాణం

శ్లోః యద్వర్షాదౌ నింబసుమం
శర్కరామ్ల ఘృతైర్యుతమ్
భక్షితం పూర్వయామేస్యా
త్తద్వర్షం సౌఖ్యదాయకమ్.

ఉగాదినాడు ఆ సంవత్సరపు వేపపువ్వు, చక్కెర, చింతపండు, నెయ్యి కలిపి మొదటి జాములోనే తింటే ఆ సంవత్సరమంతా సుఖంగా జరుగుతుందని పై శ్లోక తాత్పర్యం. శాస్త్రంలో చక్కెర అని చెప్పబడి ఉన్నా కొత్త బెల్లం వేయడం సంప్రదాయంగా ఉంది. మన పెద్దలు కొన్ని కొన్ని వస్తువుల వాడకానికి కొన్ని కొన్ని తిథులుగడవాలని నియమాలు విధించారు. వినాయక చవితి వెళితే కాని వెలగకాయలు, నాగులచవితి వెళితేకాని తేగలు తినకూడదని మన పెద్దల మాట. అలాగే కొత్త చింతపండు, కొత్త బెల్లం సంవత్సరాది వరకు ముట్టరాదన్నారు. ఇప్పుడు ఈ నియమాలు పెద్దగా పాటించబడడం లేదు. ఇప్పుడు సంక్రాంతి నాటికే కొత్త బెల్లం, కొత్త చింతపండూ వస్తున్నాయి.

శాస్త్రంలో వేపపువ్వు, చింతపండు, బెల్లం, నెయ్యి వీటితోనే ఉగాది పచ్చడి చేయాలని స్పష్టంగా చెప్పబడి ఉండగా వాడుకలో ఇంకా ఇందులో అనేకమైన వస్తువులు చేరుస్తూ ఉండడం కనిపిస్తోంది. చాలామంది ఈ గుజ్జులో మామిడి కాయ ముక్కలు చేరుస్తున్నారు. మామిడి కాయలు శివరాత్రి నాటికి జీడి పిందెలుగా అవుతాయి. అయితే వాటిని సంవత్సరాదికి పూర్వం తినకూడదని మన పెద్దలు నిషేధించారు. సంవత్సరాదితో మామిడికాయలకు పురుడు వెళ్లిపోతుంది కాబట్టి ఆనాటి పచ్చడిలో మామిడి కాయ ముక్కలు చేర్చడం చిరకాలంగా ఆచారంగా వస్తోంది. వేసవిలో తప్పకుండా తీసుకోవలసిన పదార్థాలలో మామిడి కాయలు ప్రముఖమైనవి. వడదెబ్బకు తట్టుకునే శక్తిని మానవులకు అందించే కాయలలో మామిడికాయలు ముఖ్యమైనవిగా . ఆయుర్వేద గ్రంథాలు చెబుతున్నాయి. ఉగాదిపచ్చడిలో మొదటిసారిగా మామిడి కాయముక్కలను చేర్చుకొని తిన్న తర్వాత వసంత గ్రీష్మ ఋతువులలో మామిడికాయలు యథేచ్ఛగాఉపయోగిస్తూ రావడం ఆరోగ్య మార్గమని గుర్తించవచ్చును. చెరుకు ముక్కలు, అరటిపళ్లు మొదలయినవి కూడా ఈ ఉగాది. పచ్చడిలో చేర్చడం కొన్ని ప్రాంతాల్లో ఆచారంగా ఉంది. ఇవి చేర్చే విషయంలో అభ్యంతరం చెప్పడానికి ఏమీ ఆస్కారం కనిపించట్లేదు.

ఈ పచ్చడిలో కొందరు తేనె కూడా కలుపుతారు. "హిందువుల పండుగలు"లో శ్రీసురవరము ప్రతాపరెడ్డి వ్రాసిన దానినిబట్టి ఈ పచ్చడిలో గసగసాలు, చారపప్పు మొదలయిన మసాలా దినుసులు వేయడం కూడా కొన్ని ప్రాంతాల్లో వాడుకగా ఉన్నట్లు కనిపిస్తుంది. వృద్ధాచార రీత్యాకాని, ఆరోగ్యవిజ్ఞానదృష్ట్యా కాని ఈ ఉగాదిపచ్చడిలో మసాలా దినుసులు చేర్చడం. సమర్థనీయం కాదని చెప్పవలసి ఉంటుంది. ఈ పచ్చడిలో ఉప్పు ఎంత మాత్రం చేర్చకూడదని కొందరి అభిప్రాయం. వసంత ఋతువు ప్రారంభంలో ఆకాలాన దొరికే వేపపువ్వు, చింతపండు, బెల్లం కలిపి పచ్చడి చేసి తీసుకోవడం రాగల కాలానికి ఒకవిధంగా స్వాగతోపచారం చేయడమే కదా! మధురామ్ల ద్రవ్యాలతో చేర్చి చేదు రుచిలో ఉండే వేప పువ్వును గుజ్జు పచ్చడిగా చేసికొని తినడంలో వేదాంతార్థం కూడా కొంత ఇమిడి ఉందనవచ్చు. ఈ పచ్చడి తినడం తియ్యనినోట చేదు మేపడమే. వేప తిక్తరస ప్రధానమైంది. తిక్త పదార్థాన్ని మధురామ్ల ద్రవ్యాలతో కలిపి తినడం కాలంలో రాగల కష్టసుఖాలకు సంసిద్ధులుగా ఉన్నామని చాటడం. కష్టాలు కానీ, సుఖాలురానీ మేము అనుభవిస్తామనడానికి ఈ పచ్చడి సేవనం ఒక సూచన. రాగల అరిష్టాలకు, అదృష్టాలకు మేము సిద్ధంగా ఉంటామని శపథం తీసుకొన్నదానికి ఈ పచ్చడి లక్ష్యమై ఉంటుందని భావించవచ్చు.

## పంచాంగ శ్రవణం

ఉగాదినాడు పంచాంగ పూజ చేసి మధ్యాహ్నం పంచాంగ శ్రవణం చేయడం ఆచారంగా ఉంది. తిథి, వార, నక్షత్ర, యోగ, కరణాలు అనే అయిదు భాగాలను కలిగినది పంచాంగం. సంపద కోరేవాడు తిథి విషయమై జాగ్రత్త వహించాలి. దీర్ఘాయువును కోరేవారు వారం విషయంలో మెలకువవహించాలి. పాపం నుంచి విముక్తి కోరేవాడు నక్షత్ర విషయం గమనించాలి. రోగాలనుండి రక్షణ కోరేవారు యోగవిషయం శ్రద్ధ పెట్టాలి.. తాను చేసే పనులలో విజయం కోరేవారు కరణం విషయం జాగ్రత్త పడాలి. గ్రహాదుల ప్రభావం సరిగ్గా తెలుసుకొని జాగ్రత్తగా వర్తిస్తే మానవుని జీవితం సుఖం, జయప్రదం అవుతుంది. గ్రహాదుల ప్రభావం సరిగ్గా తెలుసుకోవడానికి పంచాంగ పరిజ్ఞానం చాలా అవసరం. తెలివైన వాళ్లు నక్షత్రాలను తమకు అనుకూలంగా నడుపుకుంటారనే నానుడి ఈ సందర్భంలో పుట్టిందే. అయితే పూర్వకాలంలో పంచాంగాలు ఇప్పటిలాగ అచ్చుపడి అందరికి అందుబాటులో ఉండేవికావు. అప్పుడు పంచాంగాలు తాటాకుల మీదకాని, భూర్జర పత్రాలమీద కాని వ్రాసి ఉండేవి. ఒక్కొక్క గ్రామానికి ఆ గ్రామ పురోహితుడి దగ్గర మాత్రమే అపురూపంగా ఒక పంచాంగం ఉండేది. ఆ పంచాంగం ఆధారంగా పెట్టుకుని అతడు గ్రామస్థులకు పండుగలు, పబ్బాలు, నోములు, వ్రతాలు, చేయవలసిన రోజులు, ప్రయాణాది విషయాలలో మంచి చెడ్డలు, ముహూర్తాలు మొదలయినవి చెప్పేవాడు.

సంవత్సరాదినాడు ఊళ్లో దేవాలయంలో అతడు కొత్త పంచాంగానికి పసుపుబొట్టు పెట్టి పూజ చేసేవాడు. అక్కడ చేరినవారికి పంటపర్యాయాలు, వర్షయోగాలు, రాజపూజ్యావమానాలు, ఆదాయవ్యయాలు, కందాయ ఫలాలు, గ్రహణ కాలాలు మొదలయినవి చెప్పేవాడు. దీనినే పంచాంగ శ్రవణ మంటారు. సంవత్సర ఫలం తెలిసికోవడానికి ఇది అవసరం. "వత్సరాదినాడు పంచాంగ శ్రవణము మహాఫలప్రదము. నూతన సంవత్సరమునందు కలుగబోయే ఫలాఫలములు ఆదాయ వ్యయములు, గ్రహచారములు మొదలగుననేక విషయములు ముందుగా తెలిసికొనవలసి ఉంటుంది. ఇక ముందు సంవత్సరం పొడుగునా ఆచరింప దగిన శ్రౌత స్మార్తాది కర్మలకన్నీటికీ కాలవిశేషములను తెలియజేయునది పంచాంగమే కనుక ఆ నూతన సంవత్సర పంచాంగాన్ని పూజించి వత్సరాదినాడే భగవత్సన్నిధానంలో వినిపించి తాము కూడా శ్రవణం చేయాలి. కనుకనే

*శో: శ్రీ కళ్యాణ గుణావహం రిపుహరం దుస్వప్న దోషాపహం..*
*గంగాస్నాన విశేష పుణ్యఫలదం గోదానతుల్యం నృణామ్*
*ఆయుర్వృద్ధిద ముత్తమం శుచికరం సంతాన సంపత్ప్రదం*
*నానా కర్మసుసాధనం సముచితం పంచాంగ మాకర్ణ్యతామ్... అని పంచాంగ శ్రవణానికి ఫలశ్రుతి చెప్పబడింది.*

ఉగాదినాడు చేయవలసిన మరొక పని ప్రపాదాన ప్రారంభం. ప్రప అంటే చలిపందిరి. ప్రపాదానం అంటే చలివేంద్రం పెట్టి. దాహతీర్థాలు ఇవ్వడం. అలా ఇవ్వడానికి సంవత్సరాదినుంచి ప్రారంభం చేయాలి. సంవత్సరాది వసంతఋతువుకు మొదటి రోజు. వసంత ఋతువు పైబడ్డ కొద్దీ ఎండలు పెరిగి గ్రీష్మ ఋతువులో భరింపరానివిగా ఉంటాయి. కాగా ఈ రోజులలో దప్పిక కొన్నవారికి దాహతీర్థాలు ఈయడం పుణ్యకార్యం. ప్రతివారు చలివేంద్రాలు పెట్టలేరు. యథాశక్తిని దాహతీర్థాలు ఇస్తూ ఉండాలి.

## ఉగాది : ఆంధ్రకర్షకులు

కృష్ణా గోదావరి ప్రాంతపు రైతుల ఉగాదినాడు ఏరువాక సాగుతారు. ఎద్దులను కట్టి దున్నడానికి సిద్ధంచేసిన నాగలిని ఏరు అంటారు. ఏరువాక అంటే దున్నడాన్ని ఆరంభించడం అని అర్థం. రైతులు ఉగాదినాడు తలంటి పోసుకొని. బొట్టుపెట్టుకొని, కొత్త బట్టలు కట్టుకుని నాగలికి పాతతాళ్లు తీసివేసి పసుపు రాసిన కొత్త తాళ్లు కడతారు. నాగలికి కాడికి రావిమండలు కడతారు. ఎడ్లకు పసుపురాసి కుంకుమబొట్టు పెట్టి పూజిస్తారు. కొత్తకర్ర పదకొండు లేక తొమ్మిది గణుపులది. దాపలిఎద్దు వెలపలి కొమ్ముకి, ఆ పక్కనే కాడికి, చేతి కర్రకు ముడేసి రావి మండలు కడతారు. పసుపురాసి గంధం కుంకుమబొట్లు పెడతారు, ఏటి కర్రకు, మేడితోకకు కూడా పసుపు రాస్తారు. నాగలిలేని రైతులు గెడ్డపార పాతి దానికే కొబ్బరికాయ కొడతారు. ఏరువాక సాగిన తరువాత మూడు రోజులు ఎడ్లకు ఎలాంటి పని కాని చెప్పరు. నాలుగో రోజు నాగలిని విప్పి జాగ్రత్త పెడతారు. ఏరువాక సాగినవారు పొలంలో సరుకు కాని, ఇంటి దగ్గర సరుకుకాని అప్పుసప్పులుగా ఇవ్వరు. ఏ కారణం వలనైనా ఉగాదినాడు ఏరువాక సాగడానికి వీలు లేకపోతే మరొక మంచిరోజున సాగుతారు. ఏరువాక సాగనిదే కొత్త సంవత్సరంలో ఎడ్లచేత మరే వ్యవసాయ పనినీ చేయించరు. తెలంగాణాలో కొన్ని చోట్ల ఈనాటి సాయంకాలం ఊరిలోని బండ్లను అన్నింటినీ అలంకరిస్తారనీ, మంచి ఎడ్లను పూన్చి వాటిని కొంత దూరము లాగిస్తారనీ తెలుస్తోంది..

చైత్రశుక్ల పాడ్యమినాడు చతుర్వర్గ చింతామణిలో విద్యా, పౌరుష ప్రతిపత్, తిలక, ధనావ్యాప్తి, సర్వాప్తి, చతుర్యాగ, చతుర్మూర్తి, , దేవమూర్తి నదీ, లోక, శైల, సముద్ర, ద్వీప, సప్తమూర్తి, సప్త సాగర మొదలైన చాలా వ్రతాలు చేస్తారని ఉంది.

ఇదీ ఉగాది విశిష్టత. అందరికీ శ్రీ శోభకృత్ నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు.



**డా.రాంభట్ల వేంకటరాయ శర్మ**
**ఎమ్.ఏ. పిహెచ్.డి తెలుగు, ఎమ్.ఏ. జ్యోతిషం, ఎమ్.ఎస్సి. మైక్రోబయాలజీ**
**..పద్యకవి, రచయిత, నాటకకర్త, జ్యోతిశ్శాస్త్రవేత్త,**
**విశాఖపట్నం 7989110805**

ప్రజా తపన
prajathapana.com
News that matters

## ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పిల్లలకు రాగిజావ

(మొదటిపేజీ తరువాయి)

సీఎం జగన్ తెలిపారు. గోరు ముద్ద ద్వారా ప్రతిష్టాత్మకంగా మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామన్నారు. అలాగే ఇప్పుడు ఏడాదికి రూ.1824 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నామని.. రోజుకో మెనూతో పిల్లలకు భోజనం పెడుతున్నామని వివరించారు. ఒక ముఖ్యమంత్రి స్థానంలో ఉన్న వ్యక్తి పిల్లలు ఏం తింటున్నారు అనే ఆలోచన చేసిన పరిస్థితి గతంలో ఎప్పుడూ లేదున్నారు. పిల్లలకు మంచి మేనమామలా? ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు పేర్కొన్నారు. మనం చేయకపోతే.. ఇంకెవరు చేస్తారన్న ఉద్దేశంతోనే గోరుముద్ద పథకాన్ని చేపట్టినట్లు వివరించారు. మొత్తం 15 రకాల ఆహార పదార్థాలు పిల్లలకు గోరుముద్ద ద్వారా అందిస్తున్నట్లు వెల్లడించారు. అలాగే వారంలో 5 రోజుల పాటు ఉడికించిన గుడ్లు ఇస్తున్నామని.. మూడు రోజులు చిక్కి ఇస్తున్నామని చెప్పుకొచ్చారు. మిగిలిన మూడు రోజులు మంగళ, గురువారం, శనివారాల్లో రాగి జావ ఇప్పుడు ఇస్తున్నట్లు వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో సత్యాసాయి ట్రస్టు భాగస్వాములు కావడం సంతోషకరంగా ఉందన్నారు. శ్రీ సత్యసాయి స్వామి వారి ఆశీస్సులు కూడా ఈ కార్యక్రమానికి ఉంటాయని భావిస్తున్నట్లు సీఎం జగన్ పేర్కొన్నారు. పరీక్షలు రాయబోతున్న పిల్లలందరికీ ఆల్ ది వెరీ బెస్ట్ చెప్పారు. ఏడాదికి రూ.84 కోట్లు రాగిజావ కోసం ఖర్చు చేస్తుండగా... మొత్తం గోరుముద్దకోసం చేస్తున్న ఖర్చు రూ.1910 కోట్లకుపైగా ఖర్చు అవుతుందన్నారు.

## ప్రపంచంలో చాలా ముఖ్యమైన విదేశీ రాజకీయ పార్టీ బీజేపీ

(మొదటిపేజీ తరువాయి)

భవిష్యత్తులో ప్రభావితం చేయగలిగే నిర్ణయాలు తీసుకునే సత్తా బీజేపీకి ఉందని, పెరుగుతున్న చైనా శక్తి, సామర్థ్యాలను దీటుగా ఎదుర్కొనేందుకు అమెరికా ప్రయత్నాలు చేస్తోందని, భారత దేశం సహాయం లేకుండా ఈ ప్రయత్నాలు లక్ష్య సాధనకు సరిపోవని తెలిపింది.బీజేపీ గురించి తెలియకపోవడానికి కారణాలు బీజేపీ గురించి ప్రపంచానికి అవగాహన చాలా తక్కువగా ఉందని ఈ వ్యాసం పేర్కొంది. భారతీయులు కానివారిలో చాలా మందికి తెలియని రాజకీయ, సాంస్కృతిక చరిత్ర నుంచి ఈ పార్టీ వృద్ధి చెందిందని, దీని గురించి తెలియకపోవడానికి ఇదే కారణమని తెలిపింది. ఒకప్పుడు అస్పష్టంగా, నామ మాత్రంగా ఉన్న ఓ సాంఘిక ఉద్యమం సాధించిన విజయం ఎన్నికల్లో బీజేపీ ఆధిక్యతలో ప్రతిబింబిస్తుందని తెలిపింది. తరతరాలుగా సామాజికవేత్తలు, ఉద్యమకారులు చేసిన కృషి ఆధారంగా జాతీయ పునరుజ్జీవం జరగాలనేది ఈ సాంఘిక ఉద్యమమని తెలిపింది. ఆధునికతకు విలక్షణమైన హిందూ మార్గాన్ని రూపొందించడం కోసం సామాజిక ఆలోచనపరులు, ఉద్యమకారులు తరతరాల పాటు కృషి చేశారని పేర్కొంది.అధికార పక్షాన్ని విమర్శించే పాత్రికేయులు వేధింపులకు గురవుతుండటం, మైనారిటీలపై మూకదాడులు జరుగుతుండటం, మత మార్పిడులకు వ్యతిరేకంగా చేస్తున్న చట్టాలు, ఆరెస్సెస్ గురించి భయాలు వంటి ఆందోళనకరమైన అంశాలను అమెరికన్ విశ్లేషకులు ప్రస్తావిస్తున్నప్పటికీ, భారత దేశం చాలా సంక్లిష్టమైనదని, అక్కడ ఇతర అంశాలు కూడా ఉన్నాయని తెలిపింది. ఈశాన్య భారత దేశంలో క్రైస్తవులు అధికంగా ఉన్న రాష్ట్రాల్లో బీజేపీ ఇటీవల రాజకీయంగా విజయాలు సాధించిందని తెలిపింది. బీజేపీ ఇటీవలి కాలంలో సాధించిన విజయాల్లో చాలా ముఖ్యమైన విజయం ఇది అని వివరించింది. 20 కోట్ల జనాభాగల ఉత్తర ప్రదేశ్‌లో షియా ముస్లింల మద్దతు బీజేపీకి ఉందని పేర్కొంది. కుల వివక్షపై పోరాటంలో ఆరెస్సెస్ కార్యకర్తలు చెప్పుకోదగ్గ పాత్ర పోషిస్తున్నట్లు తెలిపింది.“సీనియర్ బీజేపీ, ఆరెస్సెస్ నేతలతో, అదేవిధంగా, వారి విమర్శకులతో, అనేకసార్లు సమావేశమైన తర్వాత, ఓ సంక్లిష్టమైన, శక్తిమంతమైన ఉద్యమం గురించి అమెరికన్లు, పాశ్చాత్యులు మరింత ఎక్కువగా తెలుసుకోవలసిన అవసరం ఉందని నేను గట్టిగా భావిస్తున్నాను” అని ఈ వ్యాస రచయిత వాల్టర్ రసెల్ మీడ్ ఈ వ్యాసంలో పేర్కొన్నారు. ఆరెస్సెస్ ప్రపంచంలో అత్యంత శక్తిమంతమైన పౌర సమాజ సంస్థగా ఎదిగిందన్నారు.

## ఉరి శిక్ష అమలుపై నిపుణుల కమిటీ

(మొదటిపేజీ తరువాయి)

నొప్పితో చనిపోయే పద్ధతులగురించి సమాచారాన్ని సేకరించి, ఆ అంశాన్ని చర్చించాలని సుప్రీంకోర్టు కేంద్రాన్ని కోరింది. ఉరిశిక్ష ప్రభావం గురించి స్టడీ చేసి రిపోర్టు ఇవ్వాలని అటార్నీ జనరల్ ఆర్ వెంకటరమణిని సుప్రీంకోర్టు కోరింది.ఈ అంశంపై నిపుణుల కమిటీ వేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు సుప్రీంకోర్టు చెప్పింది. మరణశిక్ష పడ్డవాళ్లకు నొప్పిలేకుండా చావును ఇవ్వాలన్న అంశంపై దాఖలైన పిటిషన్ విచారణ నేపథ్యంలో కోర్టు ఈ అంశాన్ని పేర్కొన్నది. ఉరికి బదులుగా తుపాకీతో కాల్చడం, ప్రాణాంతక ఇంజెక్షన్ఇవ్వడం, ఎలక్ట్రిక్ షాక్ లాంటి పద్ధతులను అమలు చేయాలంటూ పిటీషన్‌లో సూచించారు.మెడకు ఉరి వేసి చంపడం అనే చాలా క్రూరమైనపద్ధతి అని లా కమిషన్లాయర్ రిషి మల్హోత్రా తెలిపారు. ఇది చాలా ఆలోచించాల్సిన అంశమే అని, కానీ దీనిపై సైంటిఫిక్ డేటా అవసరమని, నొప్పుల గురించి స్టడీ చేసిన డేటా ఇవ్వాలని, త్వరలో కమిటీని ఏర్పాటు చేస్తామని సీజేఐడీవై చంద్రచూడ్ తెలిపారు. ఈ కేసు విచారణను మే 2వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు ఆయన చెప్పారు.కేసు విచారణ సమయంలో.. వివిధ రకాల మరణాల గురించి జడ్జీలు డిస్కస్ చేశారు. అమెరికాలో లీథల్ ఇంజెక్షన్ ఇచ్చి శిక్ష విధించే పద్ధతి అమలులో ఉన్నా.. ఆ పద్ధతిలో కూడా నొప్పి ఉన్నట్లు జస్టిస్ పీఎస్ నర్సింహాఅభిప్రాయపడ్డారు. ఇంజెక్షన్ ద్వారా చంపడమూ నొప్పే అని, ఇక షూటింగ్ అంటే అదో మిలిటరీ గేమ్ అవుతుందని, ఇది మానవ హక్కుల్ని ఉల్లంఘించినట్లే అని సీజేఐ చంద్రచూడ్ అన్నారు. ఒకవేళ ప్రాణాంతక ఇంజెక్షన్ విధానాన్ని ఆశ్రయిస్తే, అప్పుడు ఎటువంటి కమికల్వాడాలన్న దానిపై రీసర్చ్ చేయాలని జడ్జిలు అభిప్రాయపడ్డారు. ఉరి తీయడాన్ని రాజ్యాంగ వ్యతిరేకంగా ప్రకటిస్తే, అప్పుడు ఇతర పద్ధతుల గురించి తెలుసుకోవాల్సి ఉంటుందని జస్టిస్ చంద్రచూడ్ అన్నారు.

## మహిళ గోప్యత హక్కుకు భంగం కాదా?

(మొదటిపేజీ తరువాయి)

ప్రజల్లో నిందిస్తున్నారని కవిత వాపోయారు. తద్వారా తన ప్రతిష్ఠకు తీవ్ర భంగం కలగడమే కాకుండా తన పరువును, తమ పార్టీ ప్రతిష్ఠను ప్రజల్లో తగ్గించే ప్రయత్నం జరిగిందని అన్నారు. రాజకీయ ప్రయోజనాలకు అనుగుణంగా ఈడీ లాంటి దర్యాప్తు సంస్థ నిష్పక్షపాతంగా దర్యాప్తు చేయాలన్న విధిని తొక్కిపెట్టి వ్యవహరించడం దురదృష్టకరం అని కల్వకుంట్ల అన్నారు. “దురుద్దేశ పూర్వకంగా వ్యవహరిస్తున్నప్పటికీ కూడా నేను గతంలో వాడిన ఫోన్లను సమర్పిస్తున్నాను. ఒక మహిళ ఫోన్ను స్వాధీనం చేసుకోవడం గోప్యత హక్కుకు భంగం కలగదా? దుర్బుద్ధితో వ్యవహరిస్తున్న దర్యాప్తు సంస్థ నేను ధ్వంసం చేశానని పేర్కొంది. నన్ను కనీసం సమన్ చేయకుండా లేదా అడగకుండానే ఏ పరిస్థితుల్లో ఎందుకు దర్యాప్తు సంస్థ ఈ ఆరోపణలు చేసింది? నన్ను తొలిసారిగా మార్చి నెలలో విచారణ కోసం ఈడీ పిలిచింది. కానీ గత ఏడాది నవంబరులోనే ఫోన్లు ధ్వంసం చేశానని ఈడీ ఆరోపించడం అంటే దురుద్దేశపూర్వకంగా తప్పుడు ఆరోపణలు చేయడమే. తప్పుడు ఆరోపణను ఉద్దేశపూర్వకంగా లీకేజీ ఇవ్వడం వల్ల నా రాజకీయ ప్రత్యర్థులు నన్ను ప్రజల్లో నిందిస్తున్నారు.“తద్వారా నా ప్రతిష్టకు తీవ్ర భంగం కలగడమే కాకుండా నా పరువును మా పార్టీ ప్రతిష్టను ప్రజల్లో తగ్గించే ప్రయత్నం జరిగింది. రాజకీయ ప్రయోజనాలకు అనుగుణంగా ఈడీ వంటి దర్యాప్తు సంస్థ నిష్పక్షపాతంగా దర్యాప్తు చేయాలన్న విధిని తొక్కి పెట్టి వ్యవహరించడం దురదృష్టకరం” అని లేఖ రాశారు.ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో ఎమ్మెల్సీ కవిత మూడోసారి ఈడీ విచారణ కోసం ఢిల్లీలోని ఈడీ కార్యాలయానికి వెళ్లారు. ఉదయం 11.30 గంటల సమయంలో ఆమె తన కారులో తండ్రి కేసీఆర్ నివాసం నుంచి ఈడీ కార్యాలయానికి బయలుదేరి వెళ్లారు. వెళ్లే ముందు తాను గతంలో వాడిన ఫోన్లను చూపించారు. రెండు కవర్లలో దాదాపు 10 ఫోన్లను మీడియాకు చూపించారు. ఈ కేసులో ఆధారాలు దొరక్కుండా తన ఫోన్లను కవిత ధ్వంసం చేశారని గతంలో ఆరోపణలు వచ్చిన సంగతి తెలిసిందే. తాజాగా విచారణకు వెళ్లే ముందు ఆ ఫోన్లు ప్రత్యేకంగా రెండు కవర్లలో వేసి చూపించడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఆ ఫోన్లకు స్టిక్కర్లు కూడా అతికించి ఉన్నాయి. ఇంటి నుంచి బయలుదేరే ముందే కాకుండా, ఈడీ కార్యాలయానికి చేరుకున్నాక, లోనికి వెళ్లే ముందు కూడా ఆ ఫోన్లు ఉన్న కవర్లను మరోసారి కవిత పైకి ఎత్తి చూపించారు.

## జూన్‌లోనే పేపర్ లీకేజీకి స్కెచ్!

**హైదరాబాద్:**

టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీ వ్యవహారంలో నిందితుల నుంచి సిట్ అధికారుల దర్యాప్తు కొనసాగుతోంది. ప్రధాన నిందితులైన ప్రవీణ్‌కుమార్, రాజశేఖర్‌రెడ్డి గ్రూప్-1 పేపర్ కోసం జూన్ నుంచే ప్రయత్నాలు మొదలు పెట్టి, అక్టోబర్ మొదటి వారంలో పేపర్‌ను అపహరించినట్లు విచారణలో వెల్లడైంది. పేపర్ లీకేజీ ఘటనలో నిందితులుగా 9 మందిని మూడో రోజు సిట్ అధికారులు విచారించారు. వీరి నుంచి పలు ప్రశ్నలపై సమాధానాలు రాబట్టారు. మొదటి రెండు రోజులు ఒక్కొక్కరిని, ఇద్దరిద్దరిని కలిపి విచారించిన సిట్, మూడో రోజు కొద్ది సేపు అందరినీ కలిపి విచారించింది.ప్రధాన నిందితుల నుంచి రేణుక, డాక్యా దంపతులకు పేపర్ అందిన తర్వాత, ఆమె సోదరుడైన రాజేశ్వర్ ద్వారా కానిస్టేబుల్ శ్రీనివాస్‌ను ఎప్పుడు సంప్రదించారు? శ్రీనివాస్ ద్వారా గోపాల్‌నాయక్, నీలేశ్‌నాయక్‌లకు ప్రశ్నపత్రం ఎప్పుడు అందించారు? వారిద్దరిని పరీక్ష కోసం ఎక్కడ సిద్ధం చేశారు? అనే విషయాలపై నిందితులను ఉమ్మడిగా విచారించారు.

ప్రవీణ్, రాజశేఖర్‌లను మరోసారి టీఎస్‌పీఎస్సీ కార్యాలయానికి సిట్ అధికారులు మార్చి 20న తీసుకెళ్లారు. పేపర్ కస్టోడియన్ శంకరలక్ష్మి తన డైరీలో పాస్‌వర్డ్ రాసుకోవడంతో దానిని అపహరించామని ముందుగా నిందితులు చెప్పారు. శంకరలక్ష్మి తన వాంగ్మూలంలో ఎక్కడ కూడా పాస్‌వర్డ్ రాసిపెట్టలేదని వెల్లడించడంతో పోలీసులు ఈ విషయంలో స్పష్టత కోసం సిస్టమ్ అడ్మిన్ రాజశేఖర్‌ను ప్రత్యేకంగా విచారించారు.కస్టోడియన్ సిస్టమ్‌తోపాటు మరికొన్ని కంప్యూటర్లు లాన్‌లో ఉండటం, ఆ సిస్టమ్స్ ఐపీలు అడ్మిన్ రాజశేఖర్ వద్ద ఉండటంతో సునాయసంగా ఆమె సిస్టమ్‌ను ఓపెన్ చేసినట్టు వెల్లడించాడు. కస్టోడియన్ కార్యాలయంలోని ప్రశ్నాపత్రాలు ఉన్న కంప్యూటర్ వద్దకు ఎవరూ వెళ్లేందుకు వీలుండదు. కస్టోడియన్ లేని సమయంలో రాజశేఖర్ అందులోకి వెళ్లి ఆమె కంప్యూటర్‌ను ఆన్‌చేసి, లాన్‌లో తన కంప్యూటర్ ద్వారా ఓపెన్ చేసినట్టు వెల్లడించినట్టు సమాచారం.సిస్టమ్‌లో సీక్రెట్‌గా ఉండాల్సిన ఫోల్డర్లకు పటిష్టమైన భద్రతాఏర్పాట్లు చేసుకోకపోవడం, సిస్టమ్ అడ్మిన్ రాజశేఖర్‌కు అన్ని అంశాలపై అవగాహన ఉండటంతో ఈజీగా ఓపెన్ చేసినట్టు విచారణలో వెల్లడించినట్టు తెలిసింది. ఫిబ్రవరి 27నే కాకుండా పలుమార్లు ఆమె కంప్యూటర్‌ను రాజశేఖర్, ప్రవీణ్‌లు ఓపెన్ చేశారని విచారణలో తేలినట్టు సమాచారం.ప్రశ్నపత్రాలుండే కస్టోడియన్ సిస్టమ్ గురించి పూర్తి అవగాహన ఉండటంతో సిస్టమ్ అడ్మిన్ రాజశేఖర్ గతేడాది జూన్ నుంచే గ్రూప్-1 ప్రశ్నపత్రం కోసం ప్రయత్నించాడు. అప్పటికి ప్రశ్నాపత్రాలు రాకపోవడంతో తిరిగి రెండు మూడు దఫాలుగా ప్రయత్నించి, అక్టోబర్ మొదటి వారంలో పేపర్‌ను పెన్‌డ్రైవ్‌లోకి కాపీ చేసినట్టు తెలిసింది. అది విజయవంతం కావడంతో ఫిబ్రవరి 27న మరోసారి ఆ సిస్టమ్‌ను ఓపెన్ చేసి ఆ ఫోల్డర్‌లో ఉన్న మొత్తం ప్రశ్నలను కాపీ చేశానని నిందితుడు వెల్లడించినట్టు సమాచారం. మరో పక్క ప్రవీణ్, రాజశేఖర్ ఇండ్లల్లోనూ పోలీసులు తనిఖీలు చేశారు. వారి బ్యాంకు స్టేట్‌మెంట్లు సేకరించారు. మరో మూడు రోజులపాటు నిందితులు సిట్ కస్టడీలోనే ఉండనున్నారు.మరోవైపు వికారాబాద్ జిల్లా కుల్కచర్లలో ఉపాధిహామీ పథకంలో పనిచేస్తున్న టెక్నికల్ అసిస్టెంట్ డాక్యానాయక్‌ను విధుల నుంచి తొలగిస్తూ డీఆర్డీవో ఉత్తర్వులు జారీచేసినట్టు ఎంపీడీవో నాగవేణి తెలిపారు. డాక్యానాయక్.. టీఎస్‌పీఎస్సీ ప్రశ్నపత్రం లీకేజీ కేసులో ఏ4 నిందితుడిగా ఉన్నాడని వెల్లడించారు. మహబూబ్‌నగర్ జిల్లా గండీడ్ మండలం పంచంగాల్‌తండాలోని అతని కుటుంబసభ్యులకు ఈ ఉత్తర్వులు అందించినట్టు ఆమె వివరించారు. ఇప్పటికే ఏ3గా ఆయన భార్య రేణుక డాక్యానాయక్‌ను అరెస్టు చేసిన విషయం తెలిసిందే.

## ఆకాశాన్ని తాకుతున్న బంగారం ధరలు

(మొదటిపేజీ తరువాయి)

బంగారం ధరల్లో ఈ పెరుగుదల అని మార్కెట్ నిపుణులు తాజా ట్రేడింగ్ సరళిని విశ్లేషిస్తున్నారు. అమెరికా, యూరప్‌ల్లో ప్రధాన బ్యాంకులు మూతబడటంతో స్టాక్ మార్కెట్లపై మదుపరుల్లో విశ్వాసం సన్నగిల్లిందని, దీంతో క్యాపిటల్ మార్కెట్ల నుంచి వారు పెట్టుబడులను వెనక్కి తీసుకుంటున్నారని, ఈ పెట్టుబడులను తిరిగి బంగారం వైపు మళ్లిస్తున్నారని మార్కెట్ నిపుణుడు త్రినాథ్ లెంక తెలిపారు. ఇన్వెస్టర్లకు ఇప్పుడు పుత్తడి ఓ సురక్షిత పెట్టుబడి సాధనంగా ఉందని అంటున్నారు. పైగా ఈ బ్యాంకింగ్ సంక్షోభం ఓ కొలిక్కి వచ్చేదాకా బంగారం ధరలు పెరుగుతూనే ఉంటాయని అంచనా వేశారు. ఉక్రెయిన్-రష్యా యుద్ధంతో ఏడాది కిందట ఔన్సు బంగారం ధర 2,052 డాలర్లను తాకినది తెలిసిందే.

## వివేకా కేసు ఆలస్యంపై సుప్రీం సీరియస్

**కడప :**

వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసు దర్యాప్తు ఆలస్యం కావడంపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. కేసు విచారణ పురోగతిని సీల్డ్ కవర్‌లో అందచేయాలని ఆదేశించింది. కేసు విచారణను దర్యాప్తు అధికారి ఎందుకు పూర్తి చేయడం లేదని... వివేకా హత్య కేసు విచారణను త్వరగా ముగించలేకపోతే వేరే దర్యాప్తు అధికారిని ఎందుకు నియమించకూడదని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. ఈ అంశంపై సీబీఐ డైరక్టర్ అభిప్రాయం తెలుసుకుని చెప్పారని సీబీఐ తరపు లాయర్‌ను సుప్రీంకోర్టు ఆదేశించింది. కేసు విచారణలో ఆలస్యం చేస్తున్నారని దర్యాప్తు అధికారిని మార్చాలంటూ నిందితుడు శివశంకర్ రెడ్డి భార్య తులశమ్మ దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు విచారణ జరిపింది. ఈ సందర్భంగా జరిగిన విచారణలో కేసును దర్యాప్తు అధికారి సక్రమంగానే దర్యాప్తు చేస్తున్నారని సీబీఐ తరపు లాయర్ కోర్టుకు తెలిపారు. మాజీ ఎంపీ వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న వైఎస్ భాస్కర్ రెడ్డి తెలంగాణ హైకోర్టులో పిటిషన్ వేశారు. వివేకా హత్య కేసులో ఏ-4 గా ఉన్న దస్తగిరిని అప్రూవర్?గా ప్రకటించడాన్ని సవాలు చేస్తూ భాస్కర్ రెడ్డి ఈ పిటిషన్ వేశారు. దస్తగిరి స్టేట్‌మెంట్ ఆధారంగానే అవినాష్ రెడ్డి, భాస్కర్ రెడ్డిలను సీబీఐ విచారణ చేయగా.. అసలు దస్తగిరిని అప్రూవర్?గా ఎలా ప్రకటిస్తారని భాస్కర్ రెడ్డి అంటున్నారు. ఈ మేరకు ఆయన్ను అప్రూవర్?గా ప్రకటించడాన్ని వ్యతిరేకిస్తూ వైఎస్ భాస్కర్ రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. దస్తగిరి స్టేట్‌మెంట్ ను ఆధారంగా చేసుకొని తమను ఈ కేసులోకి లాగడం కరెక్టు కాదని పిటిషన్‌లో వైఎస్ భాస్కర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ హత్య కేసులో దస్తగిరి కీలక పాత్ర పోషించారని, అలాంటి ఆయనకు బెయిల్ ఇవ్వడం కూడా సరికాదని పిటిషన్‌లో వివరించారు. వివేకానంద రెడ్డి హత్య కేసులో కీలకంగా ఉన్న ఆయుధాన్ని కొనుగోలు చేసింది దస్తగిరే అని గుర్తు చేశారు. దస్తగిరి బెయిల్ సమయంలోను సీబీఐ సహకరించిందని, దస్తగిరిపై ఉన్న ఆధారాలను కింది కోర్టు పట్టించుకోలేదని అన్నారు. దస్తగిరికి ఇచ్చిన బెయిల్?ను రద్దు చేయాలని పిటిషన్‌లో భాస్కర్ రెడ్డి కోర్టును కోరారు.కొద్ది రోజుల కిందట తెలంగాణ హైకోర్ లో వైఎస్ వివేకా పీఏ ఎంవీ కృష్ణారెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. వివేకా కేసులో దస్తగిరిని అప్రూవర్‌గా అనుమతించడాన్ని కృష్ణారెడ్డి సవాల్ చేశారు. సీబీఐ కుట్రపూరితంగా దర్యాప్తు చేస్తోందని పిటిషన్‌లో పేర్కొన్నారు. కృష్ణారెడ్డికి పిటిషన్ వేసే అర్హత లేదని హైకోర్టుకు సీబీఐ తెలిపింది. ఈ పిటిషన్ ఇంకా తెలంగాణ హైకోర్టులో విచారణకు రాలేదు. వివేకా హత్య కేసులో నిందితులు, వారి కుటుంబసభ్యులు ఇలా వరుసగా అనేక పిటిషన్లను కింది కోర్టు నుంచి సుప్రీంకోర్టు వరకూ దాఖలు చేస్తున్నారు. మరో వైపు సీబీఐ అధికారులు దర్యాప్తును కొనసాగిస్తున్నారు.

## ఆనం, కోటంరెడ్డి బాటలో వరప్రసాద్

**నెల్లూరు :**

ఉమ్మడి నెల్లూరు జిల్లాలో ఇప్పటికే ఇద్దరు ఎమ్మెల్యేలు వైసీపీ నుంచి దూరం జరిగారు. ఇప్పుడు మరో వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి తలనొప్పిగా మారుతున్నారు. ఆయనే గూడూరు ఎమ్మెల్యే వరప్రసాద్. జగన్ పై ఆయనకు ఉన్న విశ్వాసం ఏమాత్రం సన్నగిల్లలేదుకానీ, స్థానిక నాయకులతో ఆయన సర్దుకుపోవడం లేదు. తాజాగా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ మేరిగ మురళి విజయోత్సవానికి గూడూరు ఎమ్మెల్యే వరప్రసాద్ డుమ్మా కొట్టారు. భారీ ఎత్తున నిర్వహించిన ఈ కార్యక్రమంలో నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి హడావిడి చేశారు. ఇతర స్థానిక నాయకులు పాల్గొన్నారు, కానీ స్థానిక ఎమ్మెల్యేగా వరప్రసాద్ మాత్రం రాలేదు.వాస్తవానికి మేరిగ మురళి గతంలో గూడూరు టికెట్ ఆశించారు. కానీ తిరుపతి ఎంపీగా ఉన్న వరప్రసాద్ ని గూడురుకి తెచ్చి పోటీ చేయించారు జగన్. అప్పుడే మురళికి తగిన ప్రాధాన్యమిస్తామని హామీ ఇచ్చారు. ఇప్పుడు ఎమ్మెల్సీని చేశారు. కానీ గూడూరు టికెట్ వ్యవహారంలో ఒకే సామాజిక వర్గానికి చెందిన వరప్రసాద్, మురళి మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే పరిస్థితి. తీరా ఇప్పుడు మురళి ఎమ్మెల్సీగా ఎన్నికైన తర్వాత కూడా వరప్రసాద్ మొహం చాటేయడం విశేషం.స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా ఎన్నికైన మేరిగ మురళి తొలిసారిగా గూడూరులో ఏర్పాటు చేసిన స్వాగత సభకు హాజరయ్యారు. పార్టీని నమ్ముకుని



నిబద్ధతతో పనిచేస్తే తగిన గుర్తింపు ఉంటుందని దానికి తానే ఉదాహరణ అని అన్నారు మురళి. ఎన్నో సంవత్సరాలుగా తమ కుటుంబం రాజకీయాల్లో ఉందని ప్రత్యేకించి గూడూరు నియోజకవర్గం తో అనుబంధం కలిగి ఉన్నామని చెప్పారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారాయన.గూడూరు ఎమ్మెల్యే వరప్రసాద్ పై ఇప్పటికే జగన్ వద్ద చాలా ఫిర్యాదులున్నట్లు తెలుస్తోంది. స్థానికంగా అందుబాటులో ఉన్న గ్రూపుల్ని ప్రోత్సహిస్తున్నారని, పార్టీ కోసం పనిచేసిన వారిని దూరం పెట్టారని అంటున్నారు. దానికి తోడు స్థానిక సమస్యల పరిష్కారంలో కూడా ఆయన చొరవ చూపించడంలేదు. దీంతో స్థానిక నాయకులెవరూ ఆయనకు దగ్గరగా లేరు. ఆయనే ఒంటరిగా కార్యక్రమాలు చేసుకుంటుంటారు. అంతమాత్రాన జోరుగా గడప గడపకు ప్రభుత్వం నిర్వహిస్తున్నారని కూడా అనుకోలేం. ఇరుగు పొరుగు నియోజకవర్గాల ఎమ్మెల్యేలతో కూడా వరప్రసాద్ కి సఖ్యత లేదని అంటారు. స్థానిక నేత మేరిగ మురళితో కూడా వివాదాలున్నాయి. ఇప్పుడు మురళి ఎమ్మెల్సీ కావడంతో తనకు ప్రాధాన్యత తగ్గుతుందనే భావన ఆయనలో ఉందివచ్చే దఫా ఉమ్మడి నెల్లూరు జిల్లానుంచి వైసీపీ టికెట్లు కష్టం అనుకునేవారిలో వరప్రసాద్ కూడా ఒకరు. వాస్తవానికి ఆయనకు ఉన్న సీనియార్టీ ప్రకారం, తొలి దఫా ఆయనకు మంత్రి పదవి ఇవ్వాల్సి ఉంది. ఎస్సీ కోటాలో ఆయన మంత్రి అవుతారని అందరూ అనుకున్నారు. కనీసం రెండోసారి కూడా ఆయనకు జగన్ ఛాన్స్ ఇవ్వలేదు. ఇక 2024 ఎన్నికల్లో ఆయనకు టికెట్ రాదని కూడా ప్రచారం జరుగుతోంది. కానీ ఆయన మాత్రం మారలేదు. స్థానిక నాయకులతో కలవడంలేదు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మేరిగ మురళి స్థానం ఏకగ్రీవం అయినా కూడా ఆయన విజయోత్సవ ర్యాలీని ఘనంగా నిర్వహించారు. పట్టభద్రుల స్థానంలో వైసీపీ మూడు చోట్లా ఓడిపోవడంతో అందరూ సైలెంట్ గా ఉన్నారు. ఆ సైలెన్స్ ని బ్రేక్ చేయడం కోసమే గూడూరులో కావాలని ఈ విజయోత్సవ ర్యాలీ పెట్టుకున్నారు. కానీ స్థానిక ఎమ్మెల్యే మాత్రం హ్యాండిచ్చారు.

## ఎమ్మెల్సీలను సన్మానించిన నారా లోకేష్

**కదిరి**

టీడీపీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ని పట్టభద్రుల ఎమ్మెల్సీలుగా విజయం సాధించిన రాం గోపాల్ రెడ్డి, కంచర్ల శ్రీకాంత్, వేపాడ. చిరంజీవి. మంగళవారం నాడు మర్యాదపూర్వకంగా కలిసారు. వారికి లోకేష్ శాలువా కప్పి సన్మానించారు. లోకేష్ మాట్లాడుతూ వైసిపి అక్రమాలకు ఎదురొడ్డి పోరాడిన మీరు రియల్ హీరోలు. ఎన్ని ఇబ్బందులు పెట్టినా వెనక్కి తగ్గకుండా సైకో పాలన పై మీరు చేసిన పోరాటం స్ఫూర్తిదాయకం. ప్రజా సమస్యల పై మండలి లో గళం వినిపించాలని అన్నారు. ఎమ్మెల్సీలు మాట్లాడుతూ మాపై ముందు నమ్మకం పెట్టుకొని సీటు ఇచ్చిన మీకే మా గెలుపును అంకితం చేస్తున్నాం. 2024 ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం మీ డైరక్షన్ లో పనిచేస్తామని అన్నారు.

## పాఠశాలలే టార్గెట్ గా దొంగతనాలు

**సంగారెడ్డి**

సంగారెడ్డి జిల్లా కోహీర్ మండలం దిగ్వాల్ లోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో దొంగలు చోరీకి పాల్పడ్డారు. ప్రాథమిక పాఠశాల సహా స్థానిక ప్రైవేటు శారద విద్యాలయం కార్యాలయాలు, తరగతి గదుల తాళాలు పగలగొట్టారు. ప్రధానోపాధ్యాయుల గదులు, కార్యాలయంలోని బీరువాలను బద్దలు కొట్టి వస్తువులను చిందరవందరంగా పారేశారు. మధ్యాహ్నం భోజనం కోసం వినియోగించే పాత్రలు, బియ్యం బస్తాలను దొంగలు ఎత్తుకెళ్లారు. పదికి పైగా తరగతి గదుల తలాలు పగలగొట్టిన దొంగలు ఫర్నిచర్ ను ధ్వంసం చేశారు. ప్రాథమిక పాఠశాలలో కంప్యూటర్లు, భారీ ఎల్ఈడి టీవీని దొంగలు ఎత్తుకెళ్లకపోవడం విశేషం. గ్రామంలోని ఇళ్ల మధ్యనే ఉండే పాఠశాలలో చోరీ పట్ల స్థానికులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పాఠశాలకు కాపల దారున్ని ఏర్పాటుచేసి ప్రభుత్వం చోరీలు నియంత్రించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## అదుపు తప్పి కారు బోల్తా?


**పల్నాడు**

పల్నాడు జిల్లా ముప్పాళ్ళ మండలం మాదల సమీపంలో రోడ్డుప్రమాదం సంభవించింది. నరసరావుపేట నుంచి సత్తెనపల్లి వస్తుండగా మాదల సమీపంలోని పెట్రోల్ బంక్ వద్ద కారు అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ఘటనలో నాదెండ్లకు చెందిన రమేష్ అక్కడికక్కడే మృతి చెందాడు. ప్రమాద సమయంలో కారులో ఒక్కడే ఉండటంతో పెను ప్రమాదం తప్పింది. పోలీసులు ఘటన స్థలాన్ని చేరుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## పూజారి దారుణ హత్య

## బండరాళ్లతో చంపిన దుండగులు

**ములుగు**



లుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం గ్రామంలో దారుణం చోటు చేసుకుంది. మేడారం కొండాయి గ్రామానికి చెందిన గోవిందరాజుల పూజారి దబగట్ల రవి(45) ని బండరాళ్ల తో కొట్టి గుర్తు తెలియని వ్యక్తులు హత్య చేశారు. బంధువుల ఫిర్యాదు మేరకు హత్య పై తాడ్వాయి పోలీసులు కేసు నమోదు చేసుకొని విచారణ చేస్తున్నారు. ఘటన జరిగి రెండు రోజులయిందని పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ రెండు రోజులు ముందు మృతుడు ఎవరితో ఉన్నాడు అనే విషయమై వివరాలు సేకరిస్తున్నారు.


## ఈడీ ముందు హాజరయిన కవిత

**న్యూఢిల్లీ**

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత మంగళవారం నాడు ఈడీ కార్యాలయానికి వెళ్లారు. ఈడీ కార్యాలయానికి బయల్దేరే ముందు కవిత పాత ఫోన్లను అందరికి చూపిస్తూ బయల్దేరారు ఆమె వెంట భర్త అనిల్ ఉన్నారు. గతంలో వాడిన ఫోన్లను ఆమె చూపించారు. ఢిల్లీలోని కేసీఆర్ నివాసం దగ్గర ఒకసారి.. ఈడీ ఆఫీసు ముందు మరోసారి రెండు కవర్లలో కొన్ని ఫోన్లను అందరికి చూపించారు. గతంలో కవిత ఆధారాలు దొరక్కుండా ఫోన్లు ధ్వంసం చేశారని ఆరోపణలు వచ్చిన సంగతి తెలిసిందే. తాజాగా విచారణకు వెళ్లే ముందు ఆ ఫోన్లు ప్రత్యేకంగా రెండు కవర్లలో వేసి చూపించడం విశేషం. మొదటిరోజు విచారణ రోజే కవిత వ్యక్తిగత ఫోన్ను ఈడీ సీజ్ చేసింది.

## ఎంఆర్పి రేట్లకే విక్రయించాలి

**మహానంది**



మహానంది పోలీస్ స్టేషన్లో ఎస్సై సీసీ నాగార్జున్ రెడ్డి చిరు వ్యాపారస్తులకు తోపుడుబండ్లకు హోటల్ వారికి ఎమ్మార్పీ రేట్లకే ధరలకే విక్రయించాలని వారికి చెప్పడం జరిగింది .. గత సంవత్సరం శ్రీశైలంలో జరిగిన సంఘటన గుర్తుకు తెచ్చుకోవాలని వారికి చెప్పడం జరిగింది .

# విశాఖ మెట్రో పై ప్రతిపాదనలు రాలేదన్న కేంద్రం

**విశాఖపట్టణం:**

రాష్ట్ర ప్రభుత్వం నుంచి విశాఖపట్నం మెట్రో రైలు ప్రాజెక్టుకు ఎటువంటి ప్రతిపాదన లేదని కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి హర్దీప్ పూరి తెలియజేశారు. రాజ్యసభలో ఎంపీ జీవీఎల్ నరసింహారావు అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి హర్దీప్ పూరి సమాధానమిస్తూ, విశాఖపట్నం మెట్రో రైలు ప్రాజెక్ట్ మంజూరు కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుంచి ఎటువంటి ప్రతిపాదన లేదని తేల్చి చెప్పారు. సవరించిన మెట్రో రైలు విధానం, 2017 ప్రకారం మెట్రో రైలు ప్రతిపాదనను మళ్లీ సమర్పించాలని భారత ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని కోరినప్పటికీ ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం ఎటువంటి ప్రతిపాదన పంపలేదని హర్దీప్ పూరి లిఖితపూర్వక సమాధానంలో పేర్కొన్నారు. అయితే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2018 సంవత్సరంలో పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్షిప్ (ఖఖఖ) కింద లైట్ రైల్ ప్రాజెక్ట్ను నిర్మించాలనుకుంటున్నట్లు తెలియజేసిందని, కొరియా (కొరియన్ ఎగ్జిమ్ బ్యాంక్) నుంచి ఆర్థిక సహాయం కోసమై భారత ప్రభుత్వాన్ని అభ్యర్థించిందని కేంద్ర మంత్రి తెలిపారు. ఈ ప్రతిపాదనను భారత ప్రభుత్వం కొరియన్ ఇచీఎఓ బ్యాంక్కు అందించగా ఈ ప్రాజెక్ట్కు నిధులు అందించలేమని తెలియచేసిందన్నారు. ఈ విషయాన్ని 2019 ఏప్రిల్ లో ఏపీ ప్రభుత్వానికి కేంద్రం తెలిపింది. విశాఖపట్నం మెట్రో ప్రాజెక్ట్ ప్రతిపాదన విషయమై రుణ సహాయం కోసం ఇతర ఏజెన్సీలకు సంప్రదించవచ్చని సలహా ఇచ్చిందని కేంద్రం తెలిపింది. అయితే, ఇప్పటి వరకు విశాఖపట్నం లైట్ మెట్రో రైల్ ప్రాజెక్ట్ కోసం ఏ ఏజెన్సీ నుంచి ఆర్థిక సహాయం ప్రతిపాదనను ఏపీ ప్రభుత్వం సమర్పించలేదని కేంద్ర మంత్రి తెలియజేశారు. పార్లమెంట్లో కేంద్రమంత్రి సమాధానంపై ఎంపీ జీవీఎల్ నరసింహారావు మాట్లాడుతూ.... విశాఖకు ఎంతో అవసరమైన మెట్రో రైలు ప్రాజెక్టు రాకపోవడానికి వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం,నిరాసక్తే కారణం అన్నారు. వైసీపీ ప్రభుత్వం విశాఖపట్నం మెట్రో రైలు ప్రాజెక్టు నిర్మాణానికి కొత్త ప్రతిపాదనలు రూపొందించి, వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ (విజిఎఫ్) కోసం కేంద్ర ప్రభుత్వం నుంచి సహకారం తీసుకోవాలని ఎంపీ జీవీఎల్ సూచించారు. ప్రధాని మోదీ రైల్వే రంగంలో వందే భారత్ రైలు వంటి విప్లవాత్మకమైన అభివృద్ధి చూపిస్తున్న నేపథ్యంలో ఏపీ మెట్రో రైలు వంటి అవకాశాలను అందిపుచ్చుకోలేకపోవడం రాష్ట్ర ప్రభుత్వ తీవ్ర నిర్లక్ష్యానికి, చేతకానితనానికి నిదర్శనం అన్నారు. ఇది విశాఖ అభివృద్ధిపై రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యమని ఎంపీ జీవీఎల్ వ్యాఖ్యానించారు. విశాఖ మెట్రోరైల్ ప్రాజెక్టుపై గతంలో ఒకసారి సీఎం జగన్ సమీక్షించారు. మెట్రో ప్రాజెక్టుకు వనరుల సమీకరణపై అధికారులతో చర్చించారు. సుమారు 75 కిలోమీటర్ల మేర మెట్రో రైల్ ప్రతిపాదనలు వచ్చాయన్నారు. మెట్రోరైల్ ప్రాజెక్టుపై సమగ్ర నివేదిక ఇవ్వాలని అప్పట్లో సీఎం ఆదేశించారు. ప్రస్తుతం ఉన్న ప్రాజెక్టులో భాగంగా కోచ్ల డిజైన్, స్టేషన్లలో ఉండే సౌకర్యాలు తదితర వివరాలు సమగ్రంగా సమర్పించాలన్నారు. పర్యావరణహిత విధానాలకు పెద్దపీట వేయాలన్నారు. విశాఖ మెట్రోపై ప్రతిపాదనలు అందాయని చెబుతున్న రాష్ట్ర ప్రభుత్వం... కేంద్ర ప్రభుత్వానికి ఎందుకు సమర్పించలేదని ఎంపీ జీవీఎల్ ప్రశ్నించారు.

# ఘనంగా ప్రపంచ అటవీ దినోత్స వేడుకలు

**నిర్మల్ :**

మానవ మనుగడలో అడవుల పాత్ర ఎంతో కీలకమైందని,. ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక, పర్యావరణ అభివృద్ధికి అడవులు ఎంతో అవసరమని తెలియజేయడం కోసమే ప్రపంచ అటవీ దినోత్సవం ముఖ్య ఉద్దేశమని అటవీ,పర్యావరణ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి అన్నారు. ప్రపంచ అటవీ దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్మల్ జిల్లా కేంద్రంలో అడవుల ఆవశ్యకత తెలుపుతూ అటవీ శాఖ ఆద్వర్యంలో నిర్వహించిన ర్యాలీని మంత్రి జెండా ఊపి ప్రారంభించి, ర్యాలీలో పాల్గొన్నారు. జిల్లా అటవీ శాఖ కార్యాలయం నుంచి ప్రొఫెసర్ జయశంకర్ సార్ చౌరస్తా వరకు ఈ ర్యాలీ నిర్వహించారు. అనంతరం గండిరామన్న హరితవనంలో మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి మొక్కలు నాటారు. తర్వాత పార్క్ లో మంత్రి సైక్లింగ్ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ఆరోగ్యవంతమైన ప్రజలకోసం అడవులుఅనే ఇతివృత్తంతో ప్రపంచ అటవీ దినోత్సవాన్ని జరుపుకోవాలని ఐక్యరాజ్య సమితి పిలుపునిచ్చిందని, అయితే రానున్న తరాలకు మంచి ఆరోగ్యకరమైన వాతావరణం అందించాలనే లక్ష్యంతో సీం



కేసీఆర్ గారు జంగల్ బచావో - జంగల్ బడావో నినాదంతో 2015 సంవత్సరంలోనే అత్యంత ప్రతిష్టాత్మకంగా హరితహారం కార్యక్రమాన్ని ప్రారంభించారని పేర్కొన్నారు. అనుకున్న లక్ష్యాన్ని అధిగమించి ఎనిమది ఏండ్లలోనే 273 కోట్లకు పైగా మొక్కలు నాటామని తెలిపారు. తెలంగాణలో 2015 నుంచి 2021 సంవత్సరాల మధ్య పచ్చదనం శాతం 7.70% పెరిగిందని, మరోవైపు తెలంగాణ ప్రభుత్వం అడవుల పరిరక్షణ కోసం తీసుకొన్న చర్యల ఫలితంగా వన్యమృగాల సంఖ్య గణనీయంగా వృద్ధి చెందిందని, కవ్వాల్, అమ్రబాద్ టైగర్ రిజర్వ్ ప్రాంతాల్లో పులుల సంఖ్య పెరిగిందని వెల్లడించారు. పొరుగున ఉన్న మహారాష్ట్రలోని తడోబా-అంధేరి టైగర్ రిజర్వ్నుంచి పులులు మన అవసాలకు వస్తున్నాయని, ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కవ్వాల్ టైగర్జోన్తో పాటు, ప్రాణాహిత, పెన్గంగ సరిహద్దు ప్రాంతాల్లో పులుల సంచారం బాగా పెరిగిందని చెప్పారు. అడవులను సంరక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, అడవులను నరికి వేస్తే భవిష్యత్ కాలంలో దుష్పరిణామాలు ఎదుర్కోవలసి వస్తుందని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి అడవులను కాపాడుకోవాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణకు విద్యార్థుల్లో అవగాహన పెరగటం చాలా అవసరం అని, తద్వారా వారు మిగతా సమాజానికి సంధానకర్తల్లా పనిచేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వరుణ్ రెడ్డి, జిల్లా అటవీ శాఖ అధికారి సునిల్ హిరామత్, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.

# కిషన్ రెడ్డి క్షమాపణ చెప్పాలి

**మంత్రి శ్రీనివాస్ గౌడ్**

**ఢిల్లీ**

తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ఆడబిడ్డను... బాధ్యతగల వ్యక్తిగా ఆడబిడ్డ పై ఆరోపణలు చేయడం ఎంతవరకు సమంజసమని మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మంగళవారం అయన ఢిల్లీలో మీడియాతో మాట్లాడారు. మంత్రి మాట్లాడుతూ ఏ ఆధారం లేకుండా ముందే ఊహించి నవంబర్ లోనే సెల్ ఫోన్ ఉన్నాయా లేవా నోటుస్లు ఇవ్వకుండా ఎలాంటి సమాచారం ఇవ్వకుండా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడాడు. నిన్న అడిగితే ఇవాళ తీసుకువస్తున్న అని ఎమ్మెల్సీ కవిత చెప్పింది. గతంలోనే చెప్పింది... ఫోన్లన్ని భద్రంగా ఉన్నాయి. ఈరోజు ఓ లేఖ ద్వారా ఈడీ కి సమర్పించింది. దీనికి ఎం సమాధానం చెప్తావు కిషన్ రెడ్డి. రాని మెడికల్ కాలేజి వచ్చిందని చెప్తారు. మతి భ్రమించి మాట్లాడుతున్నాడు. మీకు ఓ బిడ్డ ఉంది... తెలియదా తెలంగాణ ఉద్యమంలో ఎంత మంది ఆడవాళ్లు కొట్లాడారు తెలుసా. ఒకరిమీద మాట్లాడేప్పుడు ఆలోచించి మాట్లాడాలి. ఒక ఆడబిడ్డ ప్రతిష్ఠకు భంగం కలిగించారు... అసభ్యకరంగా మాట్లాడారు. ముందే ఈ అంశంపై ఢిల్లీలో ఇద్దరు బిజెపి ఎంపీలు ఎలా మాట్లాడుతారు. దేశ ప్రజలారా ఆలోచించండి. ఫోన్లు ఉన్నాయా, ఏమయ్యాయి అని సమాచారం అడగలేదు. కోట్ల విలువగల ఫోన్లు ధ్వంసం అయ్యాయని కిషన్ రెడ్డి ఎలా మాట్లాడాడు.? ఉద్దేశపూర్వకంగా కెసిఆర్ ను ఎదుర్కోలేక ఈ వ్యవహారాలకు పాల్పడుతున్నారు. దేశంలో యువత, మేథావులు, నాయకులు ఆలోచన చేస్తున్నారు. ఒక అడబిడ్డపైన మీ ప్రతాపమా..? 100 కోట్ల స్కామ్ అయితే... మీ నిరవ్ మోదీ, లలిత్ దీ, విజయ్ మాల్యా, ఆదానివి ఎన్ని లక్షల కోట్లు ఆవిరై పోయాయి. చోక్సీ భాయి చోక్సీ భాయి అని మాట్లాడారు. చోక్సీ భాయి ని కాపాడేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. రెడ్ కార్నర్ నోటీసులను ఉపసంహరించుకుంటూ... రెడ్ కార్పెట్ వేస్తున్నారు. లక్షల కోట్ల రూపాయలు దోచుకున్న వ్యక్తులను వదిలేశారు. దేశ సంపద దోచుకొని యూకే లో జల్సాలు చేస్తున్నారు. దోస్తులను వదిలేసి... తెలంగాణ బిడ్డను ఇబ్బందులకు గురిచేస్తున్నారు. 10 నెలలుగా ఆడబిడ్డను వేధిస్తున్నారు. ఎప్పుడు పిలిచిన ఎమ్మెల్సీ కవిత వచ్చింది. ఊరికే గంటలు గంటలు కూర్చోబెట్టారు. కొన్ని టివి చానెళ్ల పైశాచికం ఆనందం ఏంటి.? కొందరు చేయవట్టి అందరికి పేరొస్తుందని అన్నారు. నాలుగో స్థంభంగా ఉన్న మీడియా చాలా బాధ్యతగా వ్యవహరించాలి. ఎలాంటి ఆధారాలు లేకపోయినా ఉన్నవి లేనట్టు... లేనివి ఉన్నట్టు సృష్టించే ప్రయత్నం చేస్తున్నారు. నవంబర్ లో ఒక్క నోటీసు అయిన ఇచ్చారా ఇప్పుడు తలకాయ ఎక్కడ పెట్టుకుంటావ్ కిషన్ రెడ్డిని నిలదీసారు. అడపిల్ల అని చూడకుండా ఫోన్లు ధ్వంసం చేసారని చెప్పాలనే ఆలోచన ఎలా వచ్చింది. ఇష్టానుసారంగా మాట్లాడితే ప్రజలు క్షమించరు. ఎలాగైనా ఇరికించాలని చూస్తున్నారు. దేశం లూటీ చేసినోళ్ళను వదిలేస్తున్నారు. తెలంగాణ కోసం తెగించి కొట్లాడిన ఆడబిడ్డను పండుగ అని లేకుండా హింసిస్తున్నారు. మీకు తగిన శాస్త్రి జరుగుతుంది. అధికారం శాశ్వతం కాదు. తెలంగాణ మాదిరి పరిపాలన మీ బిజెపి పాలిత ఏ రాష్ట్రంలోనైనా ఉందా చెప్పగలరా..? ప్రశ్నించే గొంతులను పిసికేస్తున్నారు. కేసులున్న వాళ్ళు బీజేపీల చేరితే అయితే గంగ నదిలో మునిగినట్టు పాపాలు పోతాయి అన్నట్టు చేస్తున్నారు. మీకు చేతనైతే తెలంగాణకు మేలు చేయండి. సౌత్ గ్రూప్, పేరుతో మహిళన ఇబ్బందులు పెడుతున్నారు.

## బెదిరింపు కాల్స్ వస్తున్నాయి

## ఎమ్మెల్యే రాజాసింగ్

**హైదరాబాద్**

డీజీపీ అంజనీకుమార్కి గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ లేఖ రాశారు. తనకు పలు ఫోన్ నంబర్ల నుంచి బెదిరింపు కాల్స్ వస్తున్నాయంటూ లేఖలో పేర్కొన్నారు. పోలీసులుకు చెప్పినప్పటికి ఇప్పటి వరకు ఎఫ్ఐఆర్ నమోదు చేయలేదని రాజాసింగ్ ఆవేదన వ్యక్తం చేశారు.
తనకు పాకిస్తాన్ నుంచి చంపేస్తామంటూ బెదిరింపు కాల్స్ వచ్చినట్లు ట్విట్టర్ ద్వారా రాష్ట్ర డీజీపీకి ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. వాట్సాప్ ద్వారా పాకిస్థాన్ నుంచి ఓ వ్యక్తి ఫోన్ చేసి తన ఆచూకీ, కుటుంబ వివరాలు చెబుతూ... హైదరాబాద్లో ఉన్న యాక్టివ్ స్లీపర్ సెల్ ద్వారా చంపేస్తామని బెదిరించినట్లు రాజాసింగ్ తెలిపారు. బెదిరింపు కాల్స్ వచ్చినట్లు రాజాసింగ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

## చిన్నారిని చితకబాదిన టీచర్

**సంగారెడ్డి**

సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు లోని ఫాదర్ స్కూల్ లో ఒక టీచర్ రెచ్చిపోయింది. హోం వర్క్ చేయలేదని మూడో తరగతి చిన్నారిని చితకబాదిన వైనం బయటికి వచ్చిరంఇ. చిన్నారి చేతులపై వాతలు వచ్చేలా చిన్నారిని కొట్టింది. ఇదేంటని చిన్నారి తల్లి ప్రశ్నిస్తే స్కూల్ సిబ్బంది నిర్లక్ష్యంగా బదులిచ్చారు. అడగడానికి వచ్చిన ఇరుగుపొరుగు వారితోనూ వాగ్వదానికి దిగారు.

## ఏలూరులో వాటికల్ రాయబారి పర్యటన

**ఏలూరు**

ఏలూరు జిల్లా ఏలూరు నగరంలో ఈనెల 23వ తేదీన వాటికన్ రాయబారి మోస్ట్ రెవరెండ్ లియోఫోర్డ్ జిరెల్లి పర్యటించనున్నారని ఏలూరు పీఠాధిపతి బిషప్ జయరావు పొలిమేర తెలిపారు. బిషప్ హౌస్ లో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నగర పర్యటనలో భాగంగా ఆర్ సి ఎం చర్చిలో ఉదయం ఏడు గంటలకు దివ్య పూజ 10 గంటలకు పుర ప్రముఖులతో భేటీ అనంతరం దుగ్గిరాలలో ఉన్న సెయింట్ జోసెఫ్ డెంటల్ కాలేజ్ ని సందర్శిస్తారని తెలిపారు . గౌరీపట్నం లో ఉన్న నిర్మలగిరి క్షేత్రాన్ని దర్శించి దివ్య పూజా బలిని సమర్పిస్తారని తెలిపారు ఇండియా నేపాల్ రాయబారి లియోఫోర్డ్ జిరెల్లి ఇటలీ దేశంలో జన్మించి 2017 సెప్టెంబర్ 13వ తేదీన వాటికన్ రాయబారిగాను. జెరూసలేము పాలస్తీనా దేశానికి 20 21 మార్చి 13వ తేదీన ఇండియా నేపాల్ దేశాలకు పరిశుద్ధ పోపు గా నియమితులయ్యారన్నారు. ఈ సమావేశంలో ఫాదర్ డాక్టర్ బాల. ఫాదర్ మైకేల్. ఫాదర్ జి మోజేష్. ఫాదర్ రాజు. ఫాదర్ ఇమ్మానియేల్. ఫాదర్ బాబు జార్జి ఫాదర్ తోట ఆంతోని పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రి చికిత్స కోసం జేసి

**భూపాలపల్లి**

చిన్న సమస్య వచ్చినా సాధారణ వ్యక్తులు కూడా ప్రైవేట్ ఆసుపత్రులు చుట్టూ తిరుగుతున్న రోజుల్లో ఒక ఐఏఎస్ హోదాలో ఉండి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స చేయించుకొని పలువురికి ఆదర్శంగా నిలిచారు ఖమ్మం జిల్లా జాయింట్ కలెక్టర్ మధుసూదన్ రావు. గుండెకు సంబంధించిన సాదారణ పరీక్షల కోసం ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి పరీక్షలు చేపించుకున్నారు. జాయింట్ కలెక్టర్ ఎప్పుడు ఏ సమస్య వచ్చిన ప్రభుత్వ ఆసుపత్రికే వస్తారని వైద్యులు అంటున్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రుల చుట్టు తిరగకుండా ప్రభుత్వ ఆసుపత్రి ని వినియోగించుకోవాలని వైద్యులు కోరారు.

## గ్యాస్ సిలిండర్ల గుట్టు రట్టు

**కుత్బుల్లాపూర్**

సైబరాబాద్ పోలీసు పరిధి జగద్గిరిగుట్ట,బాచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిల్లో గ్యాస్ రీఫిల్లింగ్ సెంటర్స్ పై ఎస్.ఓ.టి పోలీసులు దాడి జరిపారు. డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్స్ నుండి కమర్షియల్ గ్యాస్ సిలిండర్స్ లోకి నింపుతున్న 6మంది నిందితులను అరెస్ట్ చేసారు. మరో ఇద్దరు పరారీ వున్నట్లు బాలానగర్ జోన్ డీసీపీ టి శ్రీనివాస రావు అన్నారు.
డిసిపి మాట్లాడుతూ నిందితుల నుండి 268 సిలిండర్స్ తో పాటు ఐదు కమర్షియల్ వెహికల్స్, 26 ఫిల్లింగ్ పైప్స్ తో పాటు తొమ్మిది మొబైల్స్ సీజ్ చేసాం. ద్వారక గ్యాస్ ఏజెన్సీ (హెచ్ పి) నర్సాపూర్ పై కేసు నమోదు చేసాం. సీజ్ చేసిన గ్యాస్ సిలిండర్ ల విలువ 30లక్షలు ఉంటుందని అంచనా వేస్తున్నామని అయన వెల్లడించారు.

## జామకాయలను పారేసిన రైతు

**యాదాద్రి**

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం గుండ్లబావి గ్రామ స్టేజ్ వద్ద జామకాయలకు బాట సింగారం పండ్ల మార్కెట్లో గిట్టుబాటు ధర లేదని నూజివీడు కు చెందిన రైతు లక్ష రూపాయల విలువగల జామకాయలని లోడ్ ని జాతీయ రహదారి పక్కన కింద పరబోసి వెళ్లిపోయాడు.. ఈ విషయం తెలిసిన గ్రామస్తులు, రోడ్డు మార్గాన వెళ్లే వాహనదారులు జామకాయల్ని తీసుకెళ్తున్నారు..

ప్రజా తపన
prajathapana.com
News that matters

# ఆమోదమా... తిరస్కారమా...

## వారంలోపు గవర్నర్ నిర్ణయం

**హైదరాబాద్ :**

తెలంగాణ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ బిల్లులను ఆమోదించడంలేదంటూ తెలంగాణ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు లో విచారణ జరిగింది. ఇందుకు సంబంధించి గవర్నర్‌కు నోటీసులు జారీ చేసేందుకు సీజేఐ చంద్రచూడ్ ధర్మాసనం తొలుత సిద్ధపడింది. కానీ గవర్నర్‌కు నోటీసులు ఇవ్వవద్దని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా విజ్ఞప్తి చేయడంతో కోర్ట్ వెనక్కి తగ్గింది. గవర్నర్‌కు, కేంద్రానికి నోటీసులు ఇస్తే అది తప్పుడు సంప్రదాయానికి దారి తీస్తుందని, గవర్నర్ పదవి రాజ్యాంగబద్ధమైనదని, అటువంటి వారికి నోటీసులు ఇవ్వడం సరికాదని తుషార్ మెహతా సూచించారు. తెలంగాణ ప్రభుత్వం చెబుతున్న బిల్లులలో కొన్నింటిని కొద్ది రోజుల క్రితమే పంపారని... అసలు విషయం ఏమిటో తెలుసుకొని కోర్టుకు నివేదిస్తానని చెబుతాన్నారు. దీంతో సోమవారం కల్లా కోర్టుకు వివరాలు చెప్పాలని సీజేఐ చంద్రచూడ్ సూచించారు. తదుపరి విచారణను సోమవారానికి వాయిదా వేశారు. గత ఏడాది సెప్టెంబర్‌లో జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ఉభయ సభలు ఆమోదముద్ర వేసిన 8 బిల్లుల్లో ఒక్క బిల్లును మాత్రమే ఆమోదించారు. ఏడు బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. ఇటీవల జరిగిన బడ్జెట్ సమావేశాల్లో ఆమోదించిన బిల్లుల్లో ద్రవ్య వినిమయ బిల్లుకు వెంటనే ఆమోదముద్ర వేసిన గవర్నర్ తమిళి సై మరో మూడు బిల్లులపై ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. దీంతో పది బిల్లులపై గవర్నర్ నిర్ణయం తీసుకోవాల్సి ఉన్నది. బడ్జెట్ సమావేశాల ముందు రాష్ట్ర ప్రభుత్వానికి, గవర్నర్ మధ్య విభేదాలు తలెత్తాయి. బడ్జెట్‌ను ఆమోదించకపోవడంతో తెలంగాణ సర్కార్ హైకోర్టుకె? వెళ్లింది. హైకోర్టు సూచన మేరకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున న్యాయవాది, రాజ్‌భవన్ తరఫున న్యాయవాది చర్చల జరిపారు. ఇరువురి మధ్య సఖ్యత కుదరడంతో బడ్జెట్ సమావేశాల సందర్భంగా గవర్నర్ ప్రసంగానికి తెలంగాణ సర్కార్ ఆమోదం తెలిపింది. ప్రభుత్వం, గవర్నర్ మధ్య ఉన్న వివాదాలు ఇక కొలిక్కి వచ్చినట్లేనని కొన్నినెలలుగా పెండింగ్‌లో ఉన్న బిల్లులకు కూడా ఆమోద ముద్ర పడుతుందని ప్రభుత్వం భావించింది. కానీ ఇప్పటికీ గవర్నర్ ఆమోదం తెలుపలేదు. పైగా మరో మూడు బిల్లులపైనా నిర్ణయం తీసుకోలేదు. విశ్వ విద్యాలయాల్లో నియామకాల కోసం తెచ్చిన కామన్ రిక్రూట్‌మెంట్‌బోర్డు ఏర్పాటు కోసం , సిద్దిపేట జిల్లా ములుగులో ఏర్పాటు చేసిన అటవీ కళాశాల, పరిశోధనా సంస్థను అటవీ విశ్వవిద్యాలయంగా మారుస్తూ తెచ్చిన బిల్లు. ప్రైవేట్ విశ్వవిద్యాలయాల చట్ట సవరణ, జీహెచ్‌ఎంసీ, పురపాలక చట్టాలకు సవరణ, పబ్లిక్ ఎంప్లాయిమెంట్ చట్ట సవరణ, అజామాబాద్ ఇండస్ట్రియల్ ఏరియా చట్ట సవరణ, జీఎస్టీ చట్ట సవరణ ఇలా ఏడు బిల్లులను ప్రభుత్వం తెచ్చింది. వీటిని అసెంబ్లీ, మండలిలో ఆమోదించి గవర్నర్ ఆమోదం కోసం పంపింది.వీటిలో జీఎస్టీ చట్ట సవరణ బిల్లును మాత్రమే గవర్నర్ ఆమోదించడంతో చట్టంగా రూపుదాల్చింది. మిగిలినవి పెండింగ్‌లో ఉన్నాయి. తాజాగా ఉభయ సభలు వ్యవసాయ విశ్వవిద్యాలయం, పురపాలక, పంచాయతీరాజ్ చట్ట సవరణ బిల్లులు ఆమోదం తెలిపాయి. వీటికి గవర్నర్ ఆమోదం తెలపలేదు. బడ్జెట్‌కు సంబంధించిన రెండు ద్రవ్య వినిమయ బిల్లులకు నిన్న గవర్నర్ ఆమోదం తెలిపారు. గత సమావేశాల్లోని 7, తాజాగా 3 కలిపి మొత్తం పది బిల్లులపై గవర్నర్ ఆమోదించలేదు. వీటి కోసం సుప్రీంకోర్టుకు తెలంగాణ సర్కార్ వెళ్లింది. బిల్లుల ఆమోదంలేదా తిరస్కరణ విషయంలో సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేయక ముందే ఓ నిర్ణయం తీసుకునే అవకాశం ఉందన్న వాదన వినిపిస్తోంది. ఈ అంశంపై వివరాలు తెలుసుకుని చెబుతానని సొలిసిటల్ జనరల్ కోరడంతోనే నోటీసులు జారీ చేయలేదు కాబట్టి వచ్చే వారం ఈ అంశాలపై క్లారిటీ వచ్చే అవకాశం ఉంది.

# పూర్తి కానున్న ఎల్ బీ నగర్ ఫ్లైఓవర్

**హైదరాబాద్ :**

నగరవాసులకు ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చేసేందుకు ఎస్.ఆర్.డి.పి ద్వారా చేపట్టిన పలు పనులు పూర్తి కానున్నాయి. ఈ నేపథ్యంలో ఎల్బీనగర్ కుడివైపు మరో ఫ్లై ఓవర్ నిర్మాణ పనులు పూర్తా ప్రారంభానికి సిద్ధంగా ఉంది. ఈ ఫ్లై ఓవర్ ని రాష్ట్ర మున్సిపల్ పరిపాలన, ఐటి, పరిశ్రమలు శాఖామంత్రి కేటీఆర్ త్వరలో ప్రారంభించనున్నారు. ఎన్నికల కోడ్ కారణంగా ఆలస్యమైన ఫ్లై ఓవర్ మార్చి చివరి నాటికి ప్రారంభం కానుంది. నగరంలో రోజురోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యను అధిగమించేందుకు జిహెచ్ఎంసి ప్రత్యేకంగా చొరవ చూపింది. ఎస్.ఆర్.డి.పి ద్వారా చేపట్టిన 47 పనులలో ఇప్పటివరకు 35 పనులు పూర్తి కాగా వాటిలో ఎల్బీనగర్ ఆర్.హెచ్.ఎస్ ఫ్లై ఓవర్ 19గా అందుబాటులోకి రానున్నది. ఎస్.ఆర్.డి.పి ద్వారా చేపట్టిన 47 పనులు కాగా జిహెచ్ఎంసి నిధులతో చేపట్టిన పనులలో 32 పనులు పూర్తయ్యాయి. మిగతా శాఖలకు సంబంధించిన ఆరింటిలో మూడు పూర్తికాగా మరో మూడు ప్రగతి దశలో ఉన్నాయి.గోల్నాక నుండి అంబర్ పేట్ వరకు గల ఈ ఫ్లై ఓవర్ జాతీయ రహదారుల శాఖ ద్వారా? ఉప్పల్ జంక్షన్ నుండి సి.పి.ఆర్.ఐ (మేడిపల్లి) వరకు గల ఫ్లైఓవర్, ఆరాంఘర్ నుండి శంషాబాద్ వరకు చేపట్టనున్న ఈ రెండు 6 లైన్ల ఫ్లైఓవర్లను రోడ్లు భవనాల శాఖ ద్వారా చేపట్టారు. అట్టి పనులు సత్వరమే పూర్తి చేసేందుకు జిహెచ్ఎంసి ప్రయత్నిస్తోంది. జీహెచ్ఎంసీకి సంబంధించిన రూ. 2335.42 కోట్ల విలువ గల వివిధ రకాల10 పనుల్లో ఫ్లై ఓవర్లు, ఇతర పనులన్నింటినీ ఈ ఏడాది డిసెంబర్ నాటికి పూర్తి చేసేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంది. జిహెచ్ఎంసి ఎల్బీనగర్ ఆర్ హెచ్ ఎస్ ఫ్లై ఓవర్ ను సివిల్ పనులు, యుటిలిటి షిఫ్టింగ్ తో పాటు భూసేకరణతో సహా మొత్తం రూ.32 కోట్ల రూపాయల వ్యయంతో పూర్తి చేశారు.ఈ ఫ్లైఓవర్ ప్రారంభం ద్వారా ఆంధ్రప్రదేశ్ నుండి ఖమ్మం, నల్గొండ ఉమ్మడి జిల్లాల నుండి వచ్చే ప్రజలతో పాటు.. నగర వాసులకు హయత్ నగర్ మీదుగా నగరంలో ఇతర ప్రాంతాల వెళ్లేందుకు ఎంతగానో దోహద పడుతుంది. 700 మీటర్ల పొడవు 12 మీటర్ల వెడల్పు గల ఈ ఫ్లై ఓవర్ వల్ల వాహన వేగం కూడా పెరుగనున్నది. ఎల్ బి నగర్ జంక్షన్ వద్ద ఎలాంటి ట్రాఫిక్ అంతరాయం లేకుండా నేరుగా వెళ్లేందుకు ఎంతగానో దోహదపడుతుంది.

# పేపర్ లీక్ పుట్టలో వేలు పట్టిన సిట్ !

**హైదరాబాద్ :**

భారత రాష్ట్ర సమితికి ప్రస్తుతం పరిస్థితులు అంత కలిసి రావడం లేదు. లిక్కర్ స్కామ్‌లో ఎమ్మెల్సీ కవిత తీవ్రంగా ఇబ్బంది పడుతూంటే.. కేటీఆర్‌కు టీఎస్‌పీఎస్సీ పేపర్ల లీకేజీ వివాదాలు ఇబ్బందికరంగా మారాయి. విపక్షాల ఆరోపణలకు కేసీఆర్ వివరణ ఇచ్చినట్లుగా స్పందించడంతో అటు రేవంత్ రెడ్డి ఇటు బండి సంజయ్ ఆరోపణల తీవ్రత పెంచారు. అయితే ఈ ఆరోపణలు ఎదుర్కోవడానికా అన్నట్లుగా సిట్ అధికారులు రాజకీయంలో జోక్యం చేసుకోడం ఇప్పుడు సంచలనంగా మారింది. అసలు సిట్ ను వేసిందే ఈ కేసును నిర్వీర్యం చేయడానికని విపక్షాలు ఆరోపణలు అందుకుంటున్నాయి. రాజకీయానికి అధికారవర్గానికి చాలా స్పష్టమైన తేడా ఉంటుంది. రాజకీయ నేతలు ఎన్ని ఆరోపణలు చేసుకుంటారో లెక్క పెట్టాల్సిన పని లేదు. కానీ ఈ ఆరోపణల్లో అధికారవర్గాలు జోక్యం చేసుకుంటే గందరగోళం ఏర్పడుతుంది. పేపర్ల లీకేజీ విషయంలో రేవంత్ రెడ్డి చేసిన కొన్ని వ్యాఖ్యలకు ఆధారాలు కావాలని సిట్ ఆయనకు నోటీసులు జారీ చేసింది. ఇంటికి ఆ నోటీసుల్ని అంటించింది. ఇరవై మూడో తేదీన తమ ఎదుటకు హాజరు కావాలని ఆదేశించింది. నిజానికి అలాంటి వ్యాఖ్యలు బండి సంజయ్ కూడా చేశారు. ఆయనకు ఈ నోటీసులు ఇవ్వలేదు. ఇస్తామని చెబుతున్నారు. కానీ బండి సంజయ్ ముందుగానే తనకు నోటీసులు ఇచ్చే దమ్ముందా అని సవాల్ చేస్తున్నారు. అదే సమయంలో రేవంత్ రెడ్డి తనకు నోటీసులు ఇచ్చారు సరే.. దర్యాప్తుకు సంబంధించిన కీలకమైన విషయాలు చెప్పిన కేటీఆర్‌కూ నోటీసులు ఇవ్వాలని లేకపోతే హైకోర్టుకు వెళ్తానని ప్రకటించారు. ఇప్పుడు అటు రేవంత్ కానీ ఇటు సంజయ్ కానీ ఎదురు దాడి చేస్తోంది ప్రభుత్వం మీద కాదు.. సిట్ అధికారులపైనే. సిట్ ఇలా రాజకీయ పార్టీల నేతలకు నోటీసులు ఇవ్వడం ఇప్పుడు చర్చనీయాంశం అవుతోంది. వారు సిట్ అధికారులపై ఎదురుదాడి చేస్తారు. సిట్ అధికారులు ఎవరికి సన్నిహితులో ప్రచారం చేస్తారు. రాజకీయ కక్ష సాధింపుల కోసం వారిని ఉపయోగించుకుంటున్నారని వాదిస్తారు. ఈ వ్యవహారంలో సిట్ దర్యాప్తు అసలు కోణంలో జరగడం కష్టమవుతుంది. అసలు సిట్ చేయాల్సింది వేరు. రాజకీయంగా ఎవరు ఎన్నైనా ఆఆరోపణలు చేసుకోవచ్చు కానీ.. వాటికి ఆధారాలు అడగడం అంటే... సిట్ విచారణ దారి తప్పినట్లే. ప్రత్యేక దర్యాప్తు బృందం అసలు చేయాల్సింది..నేరం ఎలా జరిగింది..ఎవరు చేశారు.. ఎంత నష్టం జరిగింది.. నిరుద్యోగులు నష్టపోకుండా ఏం చేయగలగాలి వంటివే. కానీ ఇప్పుడు రాజకీయంలో వేలు పెట్టేసింది. తెలంగాణ ఏర్పడిన తర్వాత తొలి సారి పెద్ద ఎత్తున ఉద్యోగ ప్రకటనలు ఇస్తున్నారు. అసలు ఉద్యమ ఎజెండాలోనే ఉద్యోగాలు ఉన్నాయి. తెలంగాణ వస్తే తమకు ఉద్యోగం వస్తుందని నిరుద్యోగులు నమ్మారు. ఎనిమిదేళ్ల పాటు ఎదురు చూసి ఇప్పుడు ఉద్యోగాల కోసం ప్రయత్నిస్తూంటే.. అడ్డగోలుగా తన్నుకుపోతున్నారన్న ఆవేదన వారిలో కనిపిస్తోంది. అందుకే ఓ నిరుద్యోగి ఆత్మహత్య కూడా చేసుకున్నారు. ఖచ్చితంగా ఇది ప్రభుత్వ లోపమే. ఉద్యోగ ప్రశ్నాప త్రాలను ఇంత ఈజీగా తస్కరించవచ్చని ఎవరూ అనుకోరు. అది అంత తేలికగా అయ్యేది కాదు. అందుకే నిరుద్యోగుల్లో అసహనం కనిపిస్తోంది. రాజకీయ పార్టీలు ఆరోపణలు వారు మరింత ఆగ్రహానికి గురయ్యేలా చేస్తున్నాయి. ఇలాంటి సందర్భంలో ప్రభుత్వం నిరుద్యోగులకు మరింత భరోసా ఇచ్చేలా దర్యాప్తు చేయాల్సిఉంది. తక్షణం చర్యలు తీసుకుని నిరుద్యోగుల్లో నమ్మకం పెంచుకుంటేనే ప్రయోజనం . లేకపోతే మొదటికే మోసం వస్తుంది. అందుకే కేటీఆర్ కూడా డిఫెన్సివ్ పాలిటిక్స్ చేస్తున్నారు. కానీ రాను రాను విపక్షాల ఆరోపణలు తీవ్రమవుతున్నాయి. టీఆర్ఎస్ రాజకీయంలో కానీ బీఆర్ఎస్ రాజకీయంలో కానీ.. తెలంగాణ ఏర్పడిన తర్వాత ఇతర పక్షాలను ఇబ్బంది పెట్టడం తప్ప.. బీఆర్ఎస్ ఎప్పుడూ ఇబ్బంది పడలేదు. ఓ అజెండాను సెట్ చేయడం తప్ప.. తాము ఫాలో అయింది లేదు . కానీ తొలి సారి ప్రశ్నాపత్రాల లీకేజీ విషయంలో కేటీఆర్ చేసిన వ్యాఖ్యలతో డిఫెన్సివ్ గేమ్ ఆడుతున్నట్లయింది. ఇది ఆయనపై అనేక రకాల ఆరోపణలు రావడానికి కారణం అవుతుంది. చివరికి రాజకీయంలో సిట్ జోక్యం చేసుకోవడం బీఆర్ఎస్‌కు మరింత ఇబ్బంది కలిగించే అవకాశం ఏర్పర్చిందని అనుకోవచ్చు.

# బాలాజీ దర్శన్ కు లక్షాల 14 వేల మంది...

**హైదరాబాద్ :**

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ పోర్టల్‌లో అందుబాటులో ఉన్న ప్రత్యేక ప్రవేశ దర్శన టోకెన్‌కు భక్తుల నుంచి మంచి స్పందన వస్తోంది. తిరుమలను చాలామంది దర్శించుకున్నారు.

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీఎస్ఆర్టీసీ) పోర్టల్‌లో అందుబాటులో ఉన్న తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ప్రత్యేక ప్రవేశ దర్శన టోకెన్‌కు భక్తుల నుండి మంచి స్పందన లభిస్తోంది. ప్రారంభించిన ఎనిమిది నెలల్లోనే 'బాలాజీ దర్శన్' ప్యాకేజీ కింద 1.14 లక్షల మంది దర్శన టిక్కెట్లతో పాటు బస్సు టిక్కెట్లను బుక్ చేసుకున్నారు.మద్దతుతో ఆర్టీసీ ఈ ఏడాది జూలైలో తన వెబ్‌సైట్లో రూ.300 ప్రత్యేక దర్శన టోకెన్‌లను ప్రవేశపెట్టినప్పటి నుండి, చాలా మంది ప్రయాణికులు ప్రతిరోజూ ప్రత్యేక దర్శన టోకెన్‌లతో బస్సు టిక్కెట్లను బుక్ చేస్తున్నారు. ఆర్టీసీకి నిత్యం దాదాపు 1,000 ప్రత్యేక దర్శన టిక్కెట్లు ఇస్తారు.తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి మద్దతుతో టీఎస్ఆర్టీసీఛైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ ప్రత్యేక చొరవ తీసుకున్నారు. టీఎస్ఆర్టీసి బస్సులలో ప్రయాణించే ప్రయాణికులకు బస్సు టిక్కెట్‌తో పాటు రూ.300 స్పెషల్ ఎంట్రీ దర్శనం టిక్కెట్లను అందించడానికి ఒప్పందం కుదుర్చుకున్నారు. తెలంగాణలోని వివిధ ప్రాంతాల నుంచి గత ఎనిమిది నెలల్లో 1,14,565 మంది ప్రయాణికులను సురక్షితంగా తిరుమలకు తీసుకెళ్లి వారి గమ్యస్థానాలకు చేర్చారు. ఈ బస్సులకు కనీసం వారం రోజుల ముందుగానే రిజర్వేషన్ చేసుకోవాల్సి ఉంటుంది. బస్ ప్యాకేజీ కోసం, లిలిలి.బిబతీబిఇనీనిశ్రీతినివ.తిని ఆన్‌లైన్‌లో లాగిన్ చేయవచ్చు లేదా టిక్కెట్ బుకింగ్ కౌంటర్‌లను సందర్శించి కనీసం ఒక వారం ముందుగానే దాన్ని పొందవచ్చు. 'రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి తిరుపతికి టీఎస్ఆర్టీసీ బస్సులు నడుపుతోంది. ప్రతిరోజు వెయ్యి మంది ప్రయాణికులకు రూ.300 శీఘ్ర దర్శన టికెట్లు ఇచ్చేందుకు అవకాశం ఉంది. భక్తులు దీనిని ఉపయోగించుకోవాలి.' టీఎస్ఆర్టీసీ ఛైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ చెప్పారు.

# చిన్నశేష వాహనంపై శ్రీ కోదండరాముడి కటాక్షం

**తిరుపతి:**

తిరుపతి శ్రీ కోదండరామస్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా రెండో రోజు మంగళవారం ఉదయం చిన్నశేష వాహనంపై శ్రీ రామచంద్రమూర్తి భక్తులకు కనువిందు చేశారు. ఉదయం 8 నుండి 9.30 గంటల వరకు వాహనసేవ జరిగింది. గజరాజులు ముందు కదులుతుండగా, భక్తజన బృందాలు చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి వాహనసేవ కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూర హారతులు సమర్పించి స్వామివారిని దర్శించు కున్నారు. కైవల్య జ్ఞాన ప్రాప్తిలో కుండలినీశక్తి జాగృతం అత్యంత ఉత్కృష్ఠమైనది. ఈ కుండలినీశక్తి సాధారణంగా సర్పరూపంలో ఉంటుంది. భగవంతునిలో ఐక్యం కావడానికి అవసరమైన కుండలినీశక్తి జాగృతాన్ని ప్రబోధించేదే చిన్నశేష వాహనం.

వాహన సేవ అనంతరం ఉదయం 11 నుండి 12 గంటల వరకు కల్యాణ మండపంలో శ్రీసీతా లక్ష్మణ సమేత శ్రీ కోదండరామస్వామివారి ఉత్సవర్లకు శాస్త్రోక్తంగా స్నపన తిరుమంజనం నిర్వహిస్తారు . ఇందులో పాలు, పెరుగు, తేనె, పసుపు, చందనం, కొబ్బరినీళ్లతో అభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్‌స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్‌స్వామి, ఆలయ డెప్యూటీ ఈవో నాగరత్న, విజివో మనోహర్, ఏఈవో మోహన్, సూపరింటెండెంట్ రమేష్, కంకణభట్టర్ ఆనందకుమార దీక్షితులు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్లు చలపతి, సురేష్, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# సీతారామ గోస ఎవ్వరికి పట్టదా....

**ఖమ్మం:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్మించతలపెట్టిన సీతారామ బ్యారేజీ నిర్మాణం, ఎత్తిపోతల పథకం నత్తనడకన సాగుతోంది. భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాలకు సాగునీటిని అందించే లక్ష్యంతో ఎత్తిపోతల పథకాలను ఆరంభించగా, భూ నిర్వాసితుల్లో 20శాతం మందికి కూడా పరిహారం దక్కకపోవడం గమనార్హం. మహబూబాబాద్ జిల్లాలోని డోర్నకల్ మండలంలో దాదాపు 600 మంది భూ నిర్వాసితుల్లో కేవలం 100 మందికే పరిహారం దక్కింది. ఇంకా 500 మంది రైతులు తమ భూములకు పరిహారం ఎప్పుడు వస్తుందా అంటూ వేచి చూస్తున్నారు.సీతారామ ఎత్తిపోతల సాగునీటి పథకానికి మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మండల వ్యాప్తంగా దాదాపు 612 ఎకరాల భూమిని సేకరించారు. ప్రభుత్వం తక్కువ రేటుతో నష్టపరిహారం చెల్లిస్తుండడంతో తమ విలువైన భూములను ఇవ్వమంటూ ఆ సమయంలో రైతులు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు. ఏకగ్రీవంగా పంచాయతీల్లో తీర్మానాలు చేసిన అధికారులు నయానో భయానో, పరిహారం ఆశ చూపడంతో దీర్ఘకాలిక ప్రయోజనాలుంటాయని భావించి భూములిచ్చేందుకు రైతులు అంగీకరించారు. ఆ భూముల్లో ఎలాంటి సాగు పనులు చేయవద్దని ఆదేశించారు.

అసంతృప్తిగా ఒప్పుకున్న రైతులు వెంటనే పరిహార సొమ్ములు అందితే మరో చోట కొనుగోలు చేసుకోవచ్చని భావించారు. కొందరు ఇంటి స్థలాలు, వ్యవసాయ భూముల కొనుగోలుకు కొంత డబ్బు కట్టి పరిహారం కోసం ఎదురు చూస్తున్నారు. అయితే రెండున్నరేళ్లుగా పరిహారం అందకపోవడంతో రైతులు అరిగోస పడుతున్నారు. ఉన్న భూముల్లో వ్యవసాయం చేయకుండా, ప్రత్యామ్నాయ మార్గం చూసుకోకుండా పరిహారం ఇవ్వకుండా ప్రభుత్వం ఇబ్బందులకు గురి చేస్తోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.పెరిగిన భూ విలువకు అనుగుణంగా పరిహారం పెంచాలని ఓవైపు, పైరవీలకు తావులేకుండా వెంటనే పరిహారం విడుదల చేయాలని రైతులు పోరాటాలు చేస్తున్నారు. ఇరిగేషన్ నిబంధనల ప్రకారం కల్వర్టులు, అక్విడెక్టులు, అండర్‌టన్నెల్స్ ఇతరత్రా అత్యవసర పనులు నిర్వహించాల్సిన ప్రాంతాల్లోని రైతులకు తక్షణం పరిహారం చెల్లించి పనులు మొదలుపెట్టాలి. అయితే ఈ నిబంధనలకు విరుద్ధంగా కొన్నిచోట్ల చెల్లింపులు జరుగుతుండడం నిర్వాసిత రైతుల్లో అనుమానాలు రేకెత్తుతున్నాయి.డోర్నకల్ మండలం ఉయ్యాలవాడ తదితర ప్రాంతాల్లో సీతారామ ప్రాజెక్టు అత్యవసర నిర్మాణాలు కొనసాగుతున్నాయి. వందకు 2శాతం చొప్పున పర్సంటేజీ ఇచ్చిన కొంతమంది రైతులకు పరిహారం డబ్బులు అందినట్లుగా కూడా ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అందుకే ఒక లెక్కాపత్రం లేకుండా అరకిలోమీటర్ దూరంలో కొందరికి, కిలోమీటర్నర దూరంలో కొందరికి




పరిహారం ఇచ్చినట్లుగా ఆరోపణలు వినిపిస్తున్నాయి.మా విలువైన భూములను తక్కువ ధరకు ప్రభుత్వం తీసుకుంది. రెండేళ్లు అవుతున్నా పరిహారం ఊసే లేదు. అనేక పర్యాయాలు ఉన్నతాధికారులను కలిసినా ప్రయోజనం లేదు. కొద్దిపాటి భూములను ప్రాజెక్టు పేరుతో ప్రభుత్వం తీసుకుంది. రెండేళ్ల క్రితం అధికారులు నిర్ణయించిన ప్రకారం నష్టపరిహారం చెల్లించినట్లయితే ప్రత్యామ్నాయ మార్గం ఉండేది. ఆర్థిక ఇబ్బందులకు తాళలేక ఊర్లు వదిలి పట్టణాలకు వెళ్లి కూలి పనులు చేసుకుంటున్నారు.మండలంలో కొందరికి ఇచ్చి.. మరికొందరికి ఇవ్వకపోవడంతో ఆందోళనకు గురవుతున్నారు. రెండేళ్లుగా ప్రభుత్వ పెట్టుబడి సాయం (రైతుబంధు) అందక, సాగుకు నోచుకోక ఆర్థికంగా చితికిపోయి రోడ్డున పడ్డాం. రెండేళ్ల క్రితం భూమి ధర ప్రస్తుతం రెండింతలు పెరిగింది. ప్రస్తుత ధర ప్రకారం పరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం

# పోషణ పక్షంను పకడ్బందీగా నిర్వహించాలి

## అంగన్ వాడి సూపర్ వైజర్ హేమలత

**కోరుట్ల:**



మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పోషక అభిమాన్ కార్యక్రమంలో భాగంగా అన్ని అంగన్ వాడి కేంద్రాల్లో పోషక పక్షం కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని అంగన్ వాడి సూపర్ వైజర్ కాసుల హేమలత అన్నారు.. మంగళవారం పట్టణంలోని 8,9,10,11వ వార్డులలోని అంగన్ వాడి కేంద్రాల్లో పోషకపక్ష కార్యక్రమంనిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్ వైజర్ హేమలత మాట్లాడుతూ పిల్ల తల్లులు, గర్భిణీలు 0 నుంచి 15 సంవత్సరాల ఆడపిల్లలు తీసుకోవాల్సిన పోషక పదార్థాలు ,ఆహార పదార్థాల గురించి అవగాహన కల్పించారు.. పుట్టిన బిడ్డకు ముర్రుపాలు త్రాగించడం వల్ల బిడ్డ ఆరోగ్యంగా ఉంటాడని, బాలికలు కచ్చితంగా పోషక పదార్థాలను ఎక్కువ మోతాదులో తీసుకోవాలని సూచించారు. పిల్లలు, మహిళల్లో, బాలికల్లో పోషక విలువలు పెంచడానికి చిరుధాన్యాలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు.. పిల్లల్లో, మహిళల్లో పోషకాల నివారించడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు..ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ దాసరి సునీత, అంగన్ వాడి టీచర్లు, పిల్ల తల్లులు గర్భిణీలు, బాలింతలు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు

ప్రజా తపన
prajathapana.com
News that matters

## హారికకు బెయిల్ పై మృతుడి బంధువుల అందోళన

**రాచకొండ**

సంచలనం సృష్టించిన అబ్దుల్లాపూర్ మెట్ పోలీసు స్టేషన్ పరిదిలోని నవీన్ మర్డర్ కేసులో నిహారిక కు అత్యంత త్వరగా బెయిల్ ఎలా వచ్చిందని ఎల్బీనగర్ డిసిపి ఆఫీస్ కి నవీన్ తల్లిదండ్రులు మంగళవారం వచ్చారు. ఎల్బీనగర్ డీసీపీ సాయిశ్రీ ఆఫీస్ లో లేక పోవడంతో ఆఫీస్ ముందు వారంతా ధర్నా కు దిగారు. నిహారికను అరెస్ట్ చేయాలని హరి హర కృష్ణ ని వెంటనే ఉరి తీయాలి. తమకు న్యాయం చేయాలని మృతుడి తల్లిదండ్రులు డిమాండ్ చేసారు.

## కాంగ్రెస్ లో వర్గపోరు

**సూర్యాపేట**

తిరుమలగిరి మండలం లో అకాల వర్షం తో నష్టపోయిన రైతులకు మద్దతుగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరాహార దీక్ష కార్యక్రమంలో కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి , దామోదర్ రెడ్డి పాల్గొనడానికి రాకముందే పార్టీ వర్గపోరు భగ్గుమంది .. కార్యక్రమనికి చిరంజీవి అనే వ్యక్తి ఫ్లెక్సీలు ఏర్పాటు చేశాడు , ఈ ఫ్లెక్సీలను మండల నాయకులు చించివేశారు .. దీంతో కార్యక్రమానికి ముందే గొడవ వాతావరణం చోటుచేసుకుంది ..ఈ దీక్ష తో నాయకులు అంత ఒక్కటవుతారు అనుకున్న కాంగ్రెస్ కార్యకర్తలకు ఈ ఫ్లెక్సీ లొల్లితో అయోమయంలో పడిపోయారు

## ఆలయంలో చేయి కోసుకున్న వ్యక్తి

**బాసర**

నిర్మల్ జిల్లా బాసర జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయంలో సైకో వీరంగం సృష్టించాడు. అమ్మవారి దర్శనానికి వచ్చి ఉప గర్భగుడిలో చేతిని కోసుకున్నాడు. ఇదే వ్యక్తి రెండేళ్ల క్రితం గుడిలో ఆత్మహత్య యత్నం చేసాడు. సైకోను నిజామాబాద్ జిల్లా ప్రసాద్ గౌడ్ గా గుర్తించారు. సైకొను పట్టుకొని బాసర పోలీసులకు ఆలయ సిబ్బంది అప్పగించారు. ప్రసాద్ గౌడ్ తరచు అమ్మవారి ఆలయంలో ఆత్మహత్య యత్నం చేస్తున్నాడు. అయితే, స్థానికులు మాత్రం అమ్మవారి ఆలయ సెక్యూరిటీ వైఫల్యం అని మండిపడుతున్నారు.

## బాలుడిపై కుక్కల దాడి

**హైదరాబాద్**

అంబర్ పేట్ డివిజన్ ప్రేమ్ నగర్ లో ఏడేళ్ల బాలుడిపై వీధి కుక్కలు దాడి చేశాయి. ఈ ఘటనలో బాలుడికి తీవ్ర గాయాలయ్యాయి. అంబర్పేట్ డివిజన్ ఓల్డ్ ప్రేమ్ నగర్ లో నివాసముండే మణికంఠ కుమారుడు సాయి వయస్సు ఏడు సంవత్సరాలు పాల కోసం స్థానికంగా ఉన్న కిరాణా షాపుకు వెళ్లాడు పాలు తీసుకొని తిరిగి వస్తున్న క్రమంలో అక్కడే ఉన్న మూడు వీధి కుక్కలు ఆ బాలుడిపై దాడికి పాల్పడ్డాయి ఈ ఘటనలో బాలుడి నడుము భాగంలో తీవ్ర గాయాలయ్యాయి దీన్ని గమనించిన స్థానికులు ఒక్కసారి గట్టిగా అరువగా కుక్కలు అక్కడి నుంచి పారిపోయాయి బాలుడిని వెంటనే చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తీసుకువెళ్లి ప్రాథమిక చికిత్స అందించారు

## అబ్కారీ లీలలు

### వేలం వేసిన వాహనాల్లో నల్ల బెల్లం తరలింపు

**మహబూబాబాద్**

కంచె చేను మేసే అనే సామెతను అచ్చం ఆకళింపు చేసుకునేల ఉన్నాయి అబ్కారీ లీలలు. అక్రమ వ్యాపారాల ఆట కట్టించే అబ్కారీ పోలీసులే బెల్లంఅమ్మకానికి పాల్పడటం జిల్లాలో చర్చ నియంశంగా మారింది. వివరాల్లోకి వెళ్తే మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణంలో కొద్దిరోజుల క్రితం వివిధ కేసుల్లో పట్టుబడ్డ వాహనాలను అబ్కారీ పోలీసుల ఆధ్వర్యంలో వేలం వేశారు.

వేలం లో కొనుగోలు చేసిన వాహనంలో కొన్ని క్వింటాళ్ల నల్ల బెల్లం ను అమ్మకానికి తరలిస్తూ మరిపెడ మండలంలోని ఓ మారుమూల తండాలో డంప్ చేస్తున్న క్రమంలో పసి గట్టిన మరిపెడ పోలీసులు సదరు వాహనాన్ని పట్టుకొని డ్రైవర్ ను తమదైన శైలిలో విచారించడం తో అసలు విషయం బయటికి వచ్చింది. మరిపెడ పోలీసులు సదరు వాహనాన్ని ఆ రాత్రి స్వాదీనం చేసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు. మేల్కొన్న అబ్కారీ అధికారి తమ ఆదినం నుంచే ఆ వాహనం వచ్చిందని ఒప్పుకోవడం తో లిఖిత పూర్వకంగా రాసి ఇచ్చి వాహనాన్ని ,బెల్లం ను తీసుకెళ్లారని సమాచారం.

## స్వచ్ఛత అవార్డులకు దరఖాస్తుల ఆహ్వానం

**బద్వేలు**

బద్వేల్ పురపాలక సంఘం పారిశుద్ధ్యం ఘన వ్యర్థాల నిర్వహణలో ప్రతిభ చూపిన మహిళలకు స్వచ్ఛత అవార్డులు ఇవ్వడానికై దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు బద్వేల్ పురపాలక సంఘం కమిషనర్ కెవి కృష్ణారెడ్డి ఒక ప్రకటనలో కోరారు. వ్యక్తిగత, స్వయం సహాయక, చిన్న తరహా, సామాజిక మరుగుదొడ్ల నిర్వహణ, సెప్టిక్ ట్యాంకుల శుభ్రత, వ్యర్థాల శుద్ధికరణ, చెత్త సేకరణ, మురుగునీటిని శుద్ధి చేసి తిరిగి వినియోగించే పద్ధతులు, చెత్తతో కళాకృతుల తయారీ, చెత్తతో సంపద తయారీ, పొడి చెత్తను వినూత్న రీతిలో వినియోగించడం, స్వచ్ఛతపై అవగాహన కల్పించడం, తడి చెత్త వినియోగంతో కంపోస్టు తయారీ మొదలగు విభాగాలలో వీటిని అందజేస్తామన్నారు.

## గవర్నర్ బిల్లులు పెండింగ్‌లో పెట్టడంపై కేంద్రానికి నోటీసులు

తెలంగాణ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ బిల్లులను ఆమోదించడం లేదంటూ తెలంగాణ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు కేంద్ర ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను ఈ నెల 27వ తేదీకి వాయిదా వేసింది. గవర్నర్ దగ్గర 10 పెండింగ్ బిల్లులు ఉన్నాయని తెలంగాణ ప్రభుత్వం పిటిషన్ లో పేర్కొంది. సోమవారం జరిగిన విచారణలో గవర్నర్‌కు నోటీసులు ఇవ్వవొద్దని సొలిసిటల్ జనరల్ ధర్మాసనాన్ని అభ్యర్థించారు. గవర్నర్ పదవి రాజ్యాంగబద్ధమైనదని, అటువంటి వారికి నోటీసులు ఇవ్వడం సరికాదని తుషార్ మెహతా సూచించారు. తెలంగాణ ప్రభుత్వం చెబుతున్న బిల్లులలో కొన్నింటిని కొద్ది రోజుల క్రితమే పంపారని... అసలు విషయం ఏమిటో తెలుసుకొని కోర్టుకు నివేదిస్తానని చెబుతాన్నారు. దీంతో కేంద్ర ప్రభుత్వానికి నోటీసులు జారీ చేస్తూ విచారణను సోమవారానికి వాయిదా వేశారు. గత ఏడాది సెప్టెంబర్‌లో జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ఉభయ సభలు ఆమోదముద్ర వేసిన 8 బిల్లుల్లో ఒక్క బిల్లును మాత్రమే ఆమోదించారు. ఏడు బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. ఇటీవల జరిగిన బడ్జెట్ సమావేశాల్లో ఆమోదించిన బిల్లుల్లో ద్రవ్య వినిమయ బిల్లుకు వెంటనే ఆమోదముద్ర వేసిన గవర్నర్ తమిళి సై మరో మూడు బిల్లులపై ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. దీంతో పది బిల్లులపై గవర్నర్ నిర్ణయం తీసుకోవాల్సి ఉన్నది. బడ్జెట్ సమావేశాల ముందు రాష్ట్ర ప్రభుత్వానికి, గవర్నర్ మధ్య విభేదాలు తలెత్తాయి. బడ్జెట్‌ను ఆమోదించక పోవడంతో తెలంగాణ సర్కార్ హైకోర్టుకె? వెళ్లింది. హైకోర్టు సూచన మేరకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున న్యాయవాది, రాజ్‌భవన్ తరఫున న్యాయవాది చర్చల జరిపారు. ఇరువురి మధ్య సఖ్యత కుదరడంతో బడ్జెట్ సమావేశాల సందర్భంగా గవర్నర్ ప్రసంగానికి తెలంగాణ సర్కార్ ఆమోదం తెలిపింది. ప్రభుత్వం, గవర్నర్ మధ్య ఉన్న వివాదాలు ఇక కొలిక్కి వచ్చినట్లేనని కొన్నినెలలుగా పెండింగ్‌లో ఉన్న బిల్లులకు కూడా ఆమోద ముద్ర పడుతుందని ప్రభుత్వం భావించింది. కానీ ఇప్పటికీ గవర్నర్ ఆమోదం తెలుపలేదు. పైగా మరో మూడు బిల్లులపైనా నిర్ణయం తీసుకోలేదు. విశ్వవిద్యాలయాల్లో నియామకాల కోసం తెచ్చిన కామన్ రిక్రూట్‌మెంట్‌బోర్డు ఏర్పాటు కోసం , సిద్ధిపేట జిల్లా ములుగులో ఏర్పాటు చేసిన అటవీ కళాశాల, పరిశోధనా సంస్థను అటవీ విశ్వవిద్యాలయంగా మారుస్తూ తెచ్చిన బిల్లు. ప్రైవేట్ విశ్వవిద్యాలయాల చట్ట సవరణ, జీహెచ్ఎంసీ, పురపాలక చట్టాలకు సవరణ, పబ్లిక్ ఎంప్లాయిమెంట్ చట్ట సవరణ, అజామాబాద్ ఇండస్ట్రియల్ ఏరియా చట్ట సవరణ, జీఎస్టీ చట్ట సవరణ ఇలా ఏడు బిల్లులను ప్రభుత్వం తెచ్చింది. వీటిని అసెంబ్లీ, మండలిలో ఆమోదించి గవర్నర్ ఆమోదం కోసం పంపింది. వీటిలో జీఎస్టీ చట్ట సవరణ బిల్లును మాత్రమే గవర్నర్ ఆమోదించడంతో చట్టంగా రూపుదాల్చింది. మిగిలినవి పెండింగ్‌లో ఉన్నాయి. తాజాగా ఉభయ సభలు వ్యవసాయ విశ్వవిద్యాలయం, పురపాలక, పంచాయతీరాజ్ చట్ట సవరణ బిల్లులు ఆమోదం తెలిపాయి. వీటికి గవర్నర్ ఆమోదం తెలపలేదు. బడ్జెట్‌కు సంబంధించిన రెండు ద్రవ్య వినిమయ బిల్లులకు నిన్న గవర్నర్ ఆమోదం తెలిపారు. గత సమావేశాల్లోని 7, తాజాగా 3 కలిపి మొత్తం పది బిల్లులపై గవర్నర్ ఆమోదించలేదు. వీటి కోసం సుప్రీంకోర్టుకు తెలంగాణ సర్కార్ వెళ్లింది. బిల్లుల ఆమోదంలేదా తిరస్కరణ విషయంలో కేంద్రానికి నోటీసులు జారీ చేయడంతో .. కేంద్రం ఈ బిల్లుల అంశంపై తన వాదన వినిపిచక తప్పదు. కేంద్రం ఏం చెబుతుందన్న దానిపై ఇతర అంశాలు ఆధారపడి ఉంటాయని భావిస్తున్నారు.

## దేవాన్ష్ పుట్టిన రోజు టీటీడీ కు రూ.33 లక్షల విరాళం

**తిరుమల**

టీడీపీ అధినేత నారా చంద్రబాబు తన మనవడు దేవాన్ష్ పుట్టిన రోజు సందర్భంగా టీటీడీ అన్నప్రసాద ట్రస్ట్ కు రూ.33 లక్షల విరాళం అందించారు. దీంతో ఒక రోజంతా తిరుమల తిరుపతి దేవస్థానం వారి తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద భవనంలో దేవాన్ష్ పేరు మీద అన్నప్రసాద వితరణ నిర్వహిస్తారు.. ప్రతి ఏడాది దేవాన్ష్ పుట్టినరోజు చంద్రబాబు కుటుంబ సభ్యులు అన్నదాన ట్రస్టుకు డొనేషన్ ఇవ్వడం ఆనవాయితీగా వస్తోంది. ఇక దేవాన్ష్ నామకరణం, అన్నప్రాశన కూడా తిరుమల లోనే జరగడం విశేషం.. ఇక టీటీడీ దాతల కోసం మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాదం ట్రస్ట్ లో ప్రత్యేక స్కీములు అమలు చేస్తోంది.. ఒక రోజు మొత్తం దాత పేరు మీద అన్న ప్రసాద వితరణ జరగాలంటే 33 లక్షలు ట్రస్టుకు డొనేషన్ చేయాల్సి ఉంటుంది... అదే మధ్యాహ్నం కానీ లేదా రాత్రి కానీ ఒక పూట అన్న ప్రసాద వితరణ చేయాలంటే 12.65 లక్షల రూపాయలు విరాళం చేయాల్సి ఉంటుంది.. ఉదయం పూట అల్పాహారం మాత్రమే డొనేట్ చేసే దాతలు 7.70 లక్షలు టీటీడీకి చెల్లిస్తే వారి పేరు మీద అన్న ప్రసాద వితరణ జరిగినట్టుగా బోర్డులో దాత పేరు ప్రదర్శిస్తుంది టీటీడీ. తిరుమలలో శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయానికి సమీపంలోనే ఉన్న మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాదం సెంటర్‌లో భక్తులు ఉచితంగా భోజనం చేయవచ్చు. తిరుమలకు వచ్చిన భక్తులకు ఉదయం అల్పాహారంతో పాటు, మధ్యాహ్నం, రాత్రికి భోజనాలను నిర్దేశిత సమయాల్లో అందిస్తుంటారు. ప్రపంచంలోనే అతి పెద్ద ఉచిత భోజన సదుపాయం ఉన్న వ్యవస్థగా దీనికి పేరుంది. ఇక్కడికి వచ్చే వేలాది సంఖ్యలో భక్తులు వేచి ఉండకుండానే భోజనం చేసేలా ఇక్కడ ఏర్పాటు ఉంటుంది. రెండు అంతస్తుల్లో నాలుగు అతి భారీ డైనింగ్ హాల్స్ ఈ సెంటర్‌లో ఉంటాయి. ఒక్కో డైనింగ్ హాల్‌లో ఏకంగా వెయ్యి మంది కూర్చొని ఒకేసారి భోజనం చేయవచ్చు

## టీడీపీ దళిత ఎమ్మెల్యే స్వామి పై భౌతిక దాడి అమానుషం

**రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షుడు సివేరి దొన్నుదొర**

**అల్లూరి సీతారామరాజు**

అసెంబ్లీలో తెలుగు దేశం పార్టీ దళిత శాసనసభ్యుడు డోలా వీరాంజనేయ స్వామి పై దాడి చేయడాన్ని ఖండిస్తూ తెలుగు దేశం పార్టీ అరకు నియోజకవర్గ నాయకులు మంగళవారం స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు అనంతరం అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రాన్ని సమర్పించారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి తెలుగు దేశం పార్టీ రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షుడు సివేరి దొన్ను దొర మాట్లాడుతూ జీవో 1 ని రద్దు చేయాలని అప్రజాస్వామికంగా తీసుకొచ్చిన చీకటి జీవో ను అడ్డం పెట్టుకొని ప్రతిపక్షాల గొంతు నొక్కడం సరికాదని స్పీకర్ ను కోరిన తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులపై అధికార పక్షం ఎమ్మెల్యేలు రౌడీయిజం చేయడం దుర్మార్గమని చెప్పారు ఇటువంటి దుర్మార్గపు ఆలోచనలు వైసీపీ నేతలు చేస్తుండడాన్ని రాష్ట్ర ప్రజలంతా గమనిస్తున్నారు ప్రజా సమస్యల ప్రస్తావించలేనప్పుడు ఆ సభ నిర్వహణ దేని కోసమని ఆయన నిలదీశారు శాసనసభ్యుల హక్కులను హరించే విధంగా వ్యవహరిస్తున్న స్పీకర్ తీరు మార్చుకోవాలని సూచించారు ఏ సామాజిక వర్గం నేతలు ప్రశ్నిస్తారో వారిని వైసీపీ లో ఉన్న అదే సామాజిక వర్గానికి చెందిన ఎమ్మెల్యేలు, మంత్రులతో తిట్టిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి కులాల మధ్య చిచ్చు పెడుతున్నారని అన్నారు. టీడిపి దళిత ఎమ్మెల్యే ను మరో వైసీపీ దళిత ఎమ్మెల్యే చేత తిట్లు తిట్టించడం భౌతిక దాడులు చేయించడం దీనికి సాక్ష్యం అని ఆయన అన్నారు ప్రతి పక్షాల గొంతు నొక్కాలని చూస్తే 2024 సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు ప్రజా క్షేత్రంలో సరైన తీర్పు తో బుద్ధి చెబుతారని హెచ్చరించారు ఇప్పటికైనా వైసీపీ ప్రభుత్వం తీరు మార్చుకోకపోతే తీవ్ర ప్రతి ఘటన ఎదుర్కోవాల్సి వస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ మండల అధ్యక్షుడు శెట్టి బాబురావు, పెదలబుడు మేజర్ పంచాయతీ సర్పంచ్ పెట్టెలి దాసుబాబు, జిల్లా ఎస్టీ సెల్ వైస్ ప్రెసిడెంట్ అమ్మన్న, టీడీపీ నేతలు, చందు బొరి బొరి లక్ష్మీ మహిళలు నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## పాత ఫోన్ల తో మూడోసారి ఈడీ విచారణకు హాజరయిన కవిత

**న్యూ ఢిల్లీ :**

మద్యం కుంభకోణం కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మూడోసారి ఈడీ విచారణకు హాజరయ్యారు. విచారణకు వెళ్తూ.. వెళ్తూ ధ్వంసం చేశారని ఆరోపణలు వచ్చిన 10 పాత ఫోన్లను కవిత మీడియాకు చూపించారు. కారులో ఉన్న ఫోన్లను బయటికి తీసి ప్లాస్టిక్ కవర్లలో ప్యాకింగ్ చేసిన ఫోన్లను స్వయంగా ఆమే చూపించారు. ఈడీ కార్యాలయానికి ఆ ఫోన్లను కవిత తీసుకెళ్లారు. ఢిల్లీలోని కేసీఆర్ నివాసం దగ్గర ఒకసారి.. ఈడీ ఆఫీసు ముందు మరోసారి కవిత తన ఫోన్లను చూపించారు. సోమవారం జరిగిన విచారణలో మొబైల్స్ తీసుకురావాలని ఈడీ అధికారులు ఆదేశించినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. దీంతో ఇవాళ తన వెంట కవిత ఆ ఫోన్లు తీసుకెళ్లారని తెలియవచ్చింది. ఈ ఫోన్లన్నీ ఈడీ ఆఫీసర్లకు కవిత ఇవ్వనున్నారు. కాగా సెప్టెంబర్ 2021 నుంచి ఆగస్టు 2022 వరకు కవిత 10 ఫోన్లు వాడినట్లు, ధ్వంసం కూడా చేసినట్లు ఈడీ అభియోగం ఉంది. ఈ కేసులో మొత్తం 36 మంది 170 ఫోన్లు మార్చారని ఈడీ అభియోగాలు ఉన్నాయి. స్పెషల్ కోర్టుకు దాఖలు చేసిన ప్రాసిక్యూషన్ కంప్లైంట్‌లో కవిత 10 ఫోన్లు వాడినట్లు ఈడీ స్పష్టంగా తెలిపింది. మొత్తానికి చూస్తే.. ఫోన్లు ధ్వంసం చేశారన్న ఈడీ అభియోగంపై ఇవాళ్టితో కవిత ఫుల్ క్లారిటీ ఇచ్చేశారు. కాగా మొదటిరోజు విచారణ రోజే కవిత వ్యక్తిగత ఫోన్‌ను ఈడీ సీజ్ చేసింది .కాగా.. ఇప్పటి వరకూ రెండుసార్లు విచారణకు హాజరైన కవిత తన వెంట లాయర్లను తీసుకెళ్లలేదు. అయితే ఇవాళ మాత్రం లాయర్లతో కలిసే ఈడీ ఆఫీసుకు వెళ్లారు. దీంతో విచారణ తర్వాత ఏం జరుగుతుందో ఏమో అని బీఆర్ఎస్ శ్రేణుల్లో టెన్షన్ పెరిగిపోయింది. అంతకుముందే న్యాయనిపుణులతో కవిత కీలక సమావేశం నిర్వహించారు. ఇవాళ్టి విచారణలో ఎలా ముందుకెళ్లాలి..? అనేదానిపై న్యాయవాదులతో ఆమె సలహాలు, సూచనలు తీసుకున్నట్లు తెలుస్తోంది. సుమారు అరగంటకుపైగా లాయర్లతో కవిత, మంత్రి కేటీఆర్ చర్చించినట్లు తెలుస్తోంది. న్యాయ వాదులతో సమావేశం అనంతరం కవిత తిరిగి కేసీఆర్ నివాసానికి చేరుకున్నారు. ఆ తర్వాత కవిత ఈడీ ఆఫీసుకు బయల్దేరివెళ్లారు. వాస్తవానికి ఈడీ విచారణకు ముందు కవిత ప్రెస్‌మీట్ పెట్టే అవకాశాలున్నాయని మొదట వార్తలు వచ్చాయి. మీడియా ప్రతినిధులు కూడా కేసీఆర్ నివాసం దగ్గర సిద్ధంగా ఉన్నారు. అయితే చివరి నిమిషంలో ప్రెస్‌మీట్ రద్దయ్యింది.

## అక్రమాలకు పాల్పడుతున్న ఎమ్మెల్యే ద్వారంపూడి-మాజీ ఎమ్మెల్యే వనమాడి

**కాకినాడ**

నిఘా వ్యవస్థను నిర్వీర్యం చేసి అసాంఘిక, సంఘ వ్యతిరేక కార్యకలాపాలకు కాకినాడ సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి పాల్పడుతున్నాడని అతను చేస్తున్న ఈ విధానంతో నిజ స్వరూపం బయటపడిందని కాకినాడ సిటీ మాజీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు) పేర్కొన్నారు. మంగళవారం స్మార్ట్ సిటీ కార్యాలయంలో ఉన్న కమాండ్ కంట్రోల్ అండ్ కమ్యూనకేషన్ సెంటర్ను ఆయన సందర్శించి నిలిచి పోయిన సీసీ కెమెరాల నిర్వహణ వ్యవస్థను పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ 2019లో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు 98 కోట్ల రూపాయలతో ప్రజా శ్రేయస్సు దృష్ట్యా ఏర్పాటు చేసిన నిఘా కెమెరాల వ్యవస్థ ప్రస్తుత ఎమ్మెల్యే ద్వారంపూడి నిర్వీర్యం చేసి రౌడీలు, గూండాలతో బాటుగా దొంగలను ప్రోత్సహించి తన చీకటి సామ్రాజ్యాన్ని విస్తరించుకుంటున్నారని వనమాడి ఆరోపించారు.

## ఫీల్డ్ అసిస్టెంట్లకు పేస్కేల్ అమలు చేయాలి

**జగిత్యాల,**

సెర్ఫ్ ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పే స్కేల్ విధానాన్ని ఉపాధి హామిలోని ఫీల్డ్ అసిస్టెంట్లకు అమలుచేయాలని తెలంగాణ ఫీల్డ్ అసిస్టెంట్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు గడ్డం రమేష్ ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం స్థానిక కార్యాలయంలో తెలంగాణ ఫీల్డ్ అసిస్టెంట్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ సమావేశం రమేష్ ఆధ్వర్యంలో జరిగింది. అనంతరం జగిత్యాల ప్రెస్ క్లబ్ లో ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామీ పతకంలో ఫీల్డ్ అసిస్టెంట్లుగా పనిచేస్తూ గ్రామీణ పేద కూలీలకు పని కల్పిస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలను విజయవంతం చేయడంలో ముందున్నామన్నారు. ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి వేసవి కాలంలో మండు టెండల్లో ఉపాధి హామీ పనులను చేపట్టడం జరుగుతోందన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి వలసలను నిరోధించడంలో ప్రధాన పాత్ర పోషిస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్ లను ప్రభుత్వం గుర్తించాలని సెర్ఫ్ ఉద్యోగులకు అమలు చేస్తున్న పే స్కేల్ పద్ధతిని ఫీల్డ్ ఆసిస్టేట్స్ కు వర్తింపచేయాలని తెలంగాణ ఫీల్డ్ అసిస్టెంట్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అద్యక్షులు గడ్డం రమేష్ కోరారు. ఆయన వెంట ఉపాధ్యక్షులు పొన్నం రాజు, గోగికార్ శ్రీనివాస్, కొలపాక రాజు, తొట్ల శంకర్, లక్ష్మణ్, రాజు తోపాటు వివిధ మండలాల ఫీల్డ్ అసిస్టెంట్స్ ఉన్నారు.

## ప్రభుత్వం వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని విద్యార్థులకు రాగి జావా పంపిణీ

**నంద్యాల**

నందికొట్కూరు మండలం బ్రాహ్మణ కొట్కూర్ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వము, పాఠశాలలో చదివే విద్యార్థిని విద్యార్థినిలకు, వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ఎంతో ప్రతిష్టాత్మకంగా జగనన్న గోరుముద్ద లో భాగంగా రాగి జావా, కార్యక్రమం మంగళవారం జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యా కమిటీ చైర్మన్ కె. పుల్లన్న ప్రారంభించారు. విద్యార్థులకు రాగి జావాను పంపిణీ చేస్తూ చైర్మన్ కూడా రాగిజావను రుచి చూశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నందికొట్కూరు జెడ్పిటిసి మెంబర్ ఎస్. కలి మున్నీసా బేగం, గ్రామ సర్పంచ్ జి.మరియమ్మ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు. సాయి తిమ్మయ్య, మరియు ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.

## ఆట పోటీలు యువతకు ఉల్లాసానిస్తాయి వైసీపీ యువ నాయకులు గురునాథ్ రెడ్డి



**కౌతాళం**

యువతకు ఆట పోటీలు, కబడ్డీ పోటీలు, క్రికెట్ పోటీలు, చాలా ఉల్లాసాన్ని ఉత్సాహాన్ని పెంచుతాయని స్నేహభావం మెరుగు పడుతుందని వైసీపీ యువ నాయకులు గురునాథ్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం బాపూరంలో శ్రీ భవాని దేవి జాతర సందర్భంగా వైసిపి నాయకులు గురునాథ్ రెడ్డి ,శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని కబడ్డీ పోటీలను ప్రారంభించారు. మాట్లాడుతూ పోటీలు పోటీ తత్వం ఉండాలని పోటీలో స్నేహభావంగా మెలగాలని కోరారు. కబడ్డీ పోటీలు పాల్గొన్న వారికి మొదటి బహుమతిగా పదివేల రూపాయలు రెండవ బహుమతిగా 5000 రూపాయలు బహుమతిగా ఇవ్వబడునని పేర్కొన్నారు. కబడ్డీ పోటీలు పాల్గొన్న ఇరువురు జట్టులకు దేవా రెడ్డి మరియు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో వారికి డ్రెస్ కోడ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శిల్ప రెడ్డి ,ఎంపీటీసీ సౌభాగ్యం, జయపాల్, దేవా రెడ్డి, మరియు పోటీలో పాల్గొన్న యువకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా తపన
prajathapana.com
News that matters

# నిరసన దీక్షలో నిరసనలలొల్లి

**నిజామాబాద్ :**

కాంగ్రెస్ పార్టి రాష్ట్ర అధినేత రేవంత్ రెడ్డి కామారెడ్డి జిల్లాలో హాథ్ సే సే హాథ్ జోడో పాదయాత్రలో ఉండగానే విభేదాలు బహిర్గతం అయ్యాయి. గాంధారి మండల కేంద్రంలో నిరుద్యోగ నిరసన దీక్ష సందర్భంగా పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి సాక్షిగా కామారెడ్డి జిల్లాలోని కామారెడ్డి, ఎల్లారెడ్డి నియోజకవర్గాలలో అసెంబ్లీ అభ్యర్థులను ఖరారు చేసే బాధ్యతపై షబ్బీర్ ఆలీ చేసిన వ్యాఖ్యలు మంటలు రేపాయి.రేవంత్ రెడ్డి సభ ప్రారంభానికి ముందే సభాస్థలి వద్ధ సుభాష్ రెడ్డి, మదన్ మోహన్ వర్గీయులు కయ్యానికి సిద్ధమయ్యారు. అప్పుడే రేవంత్ రెడ్డి ఎల్లారెడ్డి నియోజకవర్గానికి సుభాష్ రెడ్డి స్థానంలో జాజుల సురేందర్‌కు టికెట్ కేటాయించిన విధానంపై చేసిన వ్యాఖ్యలు కామారెడ్డి కాంగ్రెస్‌లో ఉన్న గ్రూప్ రాజకీయాలకు అజ్యం పోశాయి. దానితో మంగళవారం కామారెడ్డి జిల్లాలోనే సాగుతున్న రేవంత్ రెడ్డి పాదయాత్రకు మదన్ మోహన్ వర్గం దూరమయ్యింది. రేవంత్ రెడ్డి పాదయాత్ర జరుగుతున్న సమయంలోనే మదన్ మోహన్ కామారెడ్డిలో విలేకరుల సమావేశం నిర్వహించి మాజీ మంత్రి షబ్బిర్ ఆలీని ఉద్దేశించి చేసిన ఘాటు వ్యాఖ్యలు కాంగ్రెస్‌లో గ్రూప్ రాజకీయాలను బహిర్గతం చేశాయి.కామారెడ్డి జిల్లాలో మాజీ మంత్రి షబ్బీర్ ఆలీ ఒక వర్గం, టీపీసీసీ ఐటి సెల్ చైర్మెన్, పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కల్వకుంట్ల మదన్ మోహన్ రావులు మరో వర్గంగా గ్రూప్ రాజకీయాలను చేస్తున్నారు. గడిచిన పార్లమెంట్ ఎన్నికలలో తక్కువ మెజార్టితో జహీరాబాద్ ఎంపీగా ఓడిన మదన్ మోహన్ రావు ఓడిపోయినప్పటి నుంచి ఎల్లారెడ్డి నియోజకవర్గంలో పోటికి రంగం సిద్ధం చేసుకుంటున్నారు. కానీ అక్కడ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా ఉన్న సుబాష్ రెడ్డి సైతం తనకు టికెట్ వస్తుందని ధీమాతో అండర్ గ్రౌండ్ పని చేస్తున్నారు.మదన్ మోహన్ రావుకు పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహ్మద్ అజారుద్దిన్ అండగా ఉండగా, సుభాష్ రెడ్డి రేవంత్ రెడ్డి వర్గీయుడిగా షబ్బీర్ ఆలీ మద్దతు ఉంది. గడిచిన ఎడాది ఎల్లారెడ్డిలో రేవంత్ రెడ్డి చెపట్టిన రైతు భరోసా బహిరంగ సభ సాక్షిగానే ఇద్దరి మధ్య విభేదాలు బహిర్గతం అయ్యాయి. దానితో కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాస్ రావు టీపీసీ ఐటిసెల్ చైర్మెన్‌గా ఉన్న మదన్ మోహన్‌ను సస్పెండ్ చేయడం కలకలం రేపింది. దానిని అయన పార్టీ క్రమ శిక్షణ కమిటి ముందుకు తీసుకువెళ్లారు. స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా అధికార పార్టీ బ్యానర్లు, కరపత్రాలు ఉన్నాయని ఎల్లారెడ్డిలో మధన్ మోహన్ కాన్వాయ్‌పై సుభాష్ రెడ్డి వర్గీయులు దాడి చేశారు. అది అలా ఉండగానే ఇద్దరు ఎల్లారెడ్డి నియోజకవర్గంలో పోటీ పడి సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. ఈ నెల మొదటి వారంలో అజారుద్దీన్ ద్వారా ఎల్లారెడ్డిలో నిర్వహించిన నియోజకవర్గ కాంగ్రెస్ సమావేశంలో పార్టీ ఆదేశిస్తే తాను కామారెడ్డి నుంచి పోటీ చేస్తానని ఆయన ప్రకటించడం కాంగ్రెస్‌లో ఖయ్యానికి దారి తీసింది. తాజాగా హాథ్ సే హాథ్ జోడో కార్యక్రమంలో షబ్బీర్ ఆలీ కామారెడ్డి, ఎల్లారెడ్డి నియోజకవర్గ అభ్యర్థుల బాధ్యతలు చూస్తానని ప్రకటన చేయడం మధన్ మోహన్ వర్గానికి మింగుడుపడడం లేదు. ఎన్నికల్లో టికెట్ ఇచ్చినా ఇవ్వకపోయినా పార్టీ కోసం పని చేస్తానని టీపీసీసీ ఐటీ సెల్ చైర్మన్ కల్వకుంట్ల మధన్ మోహన్ రావు ప్రకటించారు. ఏడుసార్లు పోటీ చేసిన షబ్బీర్ ఆలీ ఒక్కసారే గెలిచారని, పార్టీ పదవుల్లో కనీసం కొడుకును గెలిపించుకోలేడని కామెంట్ చేసేశారు.వరంగల్ డిక్లరేషన్‌లో రాహుల్ గాంధీ పార్టీ కోసం కష్టపడ్డ వాళ్లకే టికెట్ ఇస్తామని ప్రకటించారని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎవరు సొత్తు కాదని, పార్టీ కోసం కష్టపడ్డ వారికే టికెట్ వస్తుందన్నారు. షబ్బీర్ ఆలీ రెండు నియోజకవర్గాల బాధ్యతలు చూస్తానని అనడంపై మండిపడ్డారు. ఎమ్మెల్యేల టికెట్లు ఎంపిక చేసే కార్యక్రమం ఏఐసీసీకి మాత్రమే ఉందని, పార్టీ కార్యకర్తలు అధైర్యపడొద్దని అన్నారు. ప్రజలు మధన్ మోహన్‌ను నాయకునిగా వద్దనుకుంటే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా ఉంటానని వ్యాఖ్యానించారు.

# ప్రభుత్వ భూముల కబ్జాలపై అధికారుల కన్నెర్ర

**కబ్జాలపై నివేదికలు సిద్ధం చేస్తున్న రెవిన్యూ అధికారులు**

**బద్వేల్ తో పాటు గోపవరం మండలంలో భారీ స్థాయిలో ప్రభుత్వ భూముల కబ్జాలు**

**కబ్జాలు భూముల ఆక్రమణాల పై బద్వేలు ఆర్డిఓ సీరియస్**

**బద్వేలు**

బద్వేలు మున్సిపాలిటీతోపాటు గోపవరం మండలంలో ప్రభుత్వ భూముల కబ్జాలకు కొదవలేదు ఈ రెండు ప్రాంతాల్లో ప్రభుత్వ భూములు డికెటి స్థలాలు వంక పోరంబోకులు దారి పోరంబోకులు చెరువు వంక వాగు కాలువ పోరంబోకులు అసైన్డ్ స్థలాలు యదేచ్ఛగా కబ్జాలు చేస్తున్నారు చాలాకాలంగా ఈ కార్యక్రమాలు సాగుతున్నాయి ఈతతంగం అంతా ఇటీవల రెవిన్యూ అధికారుల దృష్టికి వచ్చినట్లు సమాచారం ఇందులో భాగంగా ప్రభుత్వ అవసరాల కోసం కొన్ని ప్రాంతాల్లో వదిలిన స్థలాలను కూడా కబ్జాదారులు కబ్జా చేశారు చుక్కల భూములు కూడా వారు వదిలిపెట్టలేదు ఒకటేమిటి ఖాళీగా స్థలం కనిపిస్తే దానిని కబ్జా చేస్తున్నారు తమకున్న రాజకీయ పలుకుబడితో అధికారులను మచ్చిక చేసుకోవచ్చన్న భావనతో కబ్జాదారులు ఉన్నారు ఇలాంటి వారికి రెవెన్యూ అధికారులు షాక్ ఇవ్వబోతున్నారు కబ్జా చేసి నిర్మించిన భవనాలను ఇళ్లను కూల్చి వేసేందుకు అధికారులు సిద్ధమవుతున్నట్లు సమాచారం కబ్జాలపై భూ ఆక్రమణలపై బద్వేల్ ఆర్డిఓ ఆకుల వెంకట రమణ సీరియస్ గా ఉన్నట్లు సమాచారం ఇలాంటి వాటిపై ఉక్కు పాదం మోపేందుకు ఆయన సిద్ధమైనట్లు తెలిసింది బద్వేలు ఆర్టీవో గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత నకిలీ ఇంటి పట్టాలు భూములు కబ్జాలపై అప్పట్లో ఆయన ఉక్కు పాదం మోపారు ఇప్పుడు కూడా ప్రభుత్వ భూముల కబ్జాలపై మరోసారి బద్వేల్ ఆర్డిఓ చర్యలకు శ్రీకారం చుట్టినట్లు సమాచారం ప్రభుత్వ భూముల ఆక్రమణలు కబ్జాలపై నివేదికలు తెప్పించుకున్నట్లు తెలిసింది నిజానికి బద్వేలు ఆర్డీవో గా బాధ్యతలు స్వీకరించిన ఆకుల వెంకటరమణ కొన్ని నెలల పాటు తమ విశ్వరూపం చూపించారు గత రెండు నెలలుగా ఆయన నిశ్శబ్దంగా ఉన్నారు పూర్తిస్థాయిలో సమాచారం సేకరించి ఆ తరువాత చర్యలు తీసుకోవాలని ఆర్డిఓ నిర్ణయించినట్లు తెలిసింది గతంలో ఆర్డిఓ తీసుకున్న చర్యల కారణంగా బాధితులకు ఆయనపై పూర్తి నమ్మకం ఏర్పడింది అయితే గత కొద్ది మాసాలుగా పని ఒత్తిడి ఇతర ప్రభుత్వ కార్యక్రమాల వల్ల భూములకు కబ్జాలు ఆకమాలపై ఆయన దృష్టి పెట్టలేకపోయారు దీంతో కబ్జాదారులు ప్రభుత్వ భూముల ఆక్రమణదారులు రెచ్చిపోయారు ప్రభుత్వ భూములను ఇంటి స్థలాలను తమ సొంత ఆస్తిగా భావించి వాటి చుట్టూ ఇనుప కంచి వేయడం పునాదులు తీసి బేస్ మట్టాలు నిర్మించడం జరిగేది దౌర్జనంగా ఆక్రమించిన ఇలాంటి వాటికి పట్టాలు పుట్టించి లక్షలు లక్షలకు విక్రయాలు చేసేవారు ఇప్పుడు కూడా అదే జరుగుతుంది ఇలాంటి వారికి రెవిన్యూ శాఖలో పనిచేస్తున్న కొందరు ఉద్యోగులు అన్ని విధాల సహకరిస్తున్నట్టు సమాచారంగతంలో కొందరు రెవెన్యూ ఉద్యోగులపై కూడా పోలీసులు కేసు నమోదు చేశారు బద్వేలు గోపవరం మండలాల్లో జరుగుతున్న ప్రభుత్వ భూముల కబ్జాలపై పలు దినపత్రికల్లో కథనాలు రావడంతో ఆర్డిఓ మరింత సీరియస్ అయినట్లు సమాచారం పత్రికల్లో వచ్చిన కథనాల ఆధారంగా వివరాలు సేకరించి నివేదికలు ఇవ్వాలని రెవెన్యూ అధికారులను ఆర్డిఓ ఆదేశించినట్లు సమాచారం బద్వేల్ గోపవరం మండలాల రెవెన్యూ అధికారులు ఆర్డిఓ ఆదేశాల కొరకు పూర్తిస్థాయిలో నివేదికలు సిద్ధం చేసినట్లుతెలిసింది రెవెన్యూ అధికారులు నివేదికలు సిద్ధం చేయడంతో భూ కబ్జాలపై ఆర్డీవో కఠిన చర్యలు తీసుకోబోతున్నట్లు సమాచారం క్షేత్రస్థాయిలో భూకబ్జాలు అక్రమ కట్టడాలపై రెవిన్యూ అధికారులు త్వరలో: చర్యలు తీసుకుంటారని తెలిసింది అంతేకాకుండా సచివాలయాలకు దగ్గర్లో భూములు కబ్జాలు ఆక్రమణ లు జరిగాయి ఈ విషయం సచివాలయంలో పనిచేస్తున్న రెవెన్యూ సిబ్బంది కూడా తెలుసు అయినా వారు పై అధికారులకు ఎలాంటి సమాచారం ఇవ్వడం లేదు భూ కబ్జాలో సిబ్బంది పాత్ర ఎంత ఉంది అనే విషయం కూడా అధికారులు ఆరా తీస్తున్నారు ఆర్డిఓ మొదట్లో చేపట్టిన చర్యలకు అనుసంధానంగా మరోసారి కబ్జాదారులకు వెన్నులో వణుకు పుట్టించడం కాయంగా కనిపిస్తుంది త్వరలోనే ప్రభుత్వ భూముల కబ్జాలు ఆక్రమణలపై సీరియస్ గా చర్యలు ఉండబోతున్నట్లు విశ్వసనీయ సమాచారం

# పట్టణ ప్రగతి కింద రూ.4304 కోట్లు విడుదల

**హైదరాబాద్ :**

దేశంలో అత్యంత వేగంగా పట్టణీకరణ జరుగుతున్న రాష్ట్రాల్లో తెలంగాణ ముందున్నది పట్టణ ప్రగతి కింద ఫిబ్రవరి'20 నుంచి రూ.4304 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది.ఈ నిధుల్లో రూ.3936 కోట్లు (91.44%) వినియోగంపట్టణ ప్రగతి తో 142 పురపాలికల్లో మౌలిక వసతులు కల్పించనున్నారు.. పెరుగుతున్న జనాభా అవసరాలకు అనుగుణంగా ప్రణాళికాయుతమైన పద్ధతిలో మౌలిక వసతులు కల్పిం చుటకు ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు ఆకాంక్షల మేరకు పట్టణ ప్రగతి కార్యక్రమాన్ని ప్రభుత్వం అమలు చేస్తున్న ది. వినూత్న వరవడితో రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కె. టి. రామారావు నేతృత్వంలో చేపట్టిన ఈ కార్యక్రమంతో దేశంలో ప్రామాణిక నగరాలు, పట్టణాలు ఉన్న రాష్ట్రంగా ప్రతి యేటా తెలంగాణ కు జాతీయ అవార్డులు అందుతున్నాయి. పట్టణ ప్రగతి కింద ఫిబ్రవరి'20 నుంచి జిహెచ్ఎంసి తో పాటు 142 పురపాలక సంస్థలకు రూ.4304 కోట్ల నిధులను ప్రభుత్వం విడుదల చేసింది. ఈ నిధుల్లో ఇప్పటివరకు రూ.3936 కోట్లు అంటే దాదాపు 92 % నిధులను పురపాలక సంస్థలు వినియోగించుకున్నవి. అందులో జిహెచ్ఎంసి కి రూ.2276 కోట్లు, మిగిలిన 141 పురపాలికలకు రూ.2028 కోట్ల నిధులను ప్రభుత్వం మంజూరు చేసింది. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాల సాధనకు పురపాలక సంస్థలకు ఆర్థికంగా చేయుతగా నిలుచుటకు పట్టణ ప్రగతి కింద ప్రభుత్వం నెల నెలా నిధులు ఇస్తున్నది. అందులో భాగంగా 2022-23 లో ఫిబ్రవరి వరకు నెలకు రూ.116 కోట్ల చొప్పున విడుదల చేసింది. ఈ నిధుల్లో జిహెచ్ఎంసి కి నెలకు రూ.61 కోట్లు, ఇతర (141) పురపాలక సంస్థలకు రూ.55 కోట్ల చొప్పున ప్రభుత్వం మంజూరు చేసింది. పర్యావరణ పరిరక్షణ , శానిటేషన్ పైన పురపాలక సంస్థలు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నట్లు తెలుస్తోంది. జిహెచ్ఎంసి మినహా 141 పురపాలక సంస్థల్లో ప్రతిరోజూ 4,356 టన్నుల చెత్తను సేకరీస్తున్నవి. ఇంటింటికి తిరిగి 100% చెత్తను సేకరించి, తరలించుటకు కొత్తగా 2165 పారిశుధ్య వాహనాలుకొనుగోలు చేసినరు. గతంలో ఉన్న 2548 పారిశుధ్య వాహనాలు ద్వారా రోజుకు 2675 టన్నుల చెత్తను మాత్రమే సేకరించి తరలించేవారు. ప్రస్తుతం పారిశుధ్య చెత్త సేకరణ వాహనాలు సంఖ్య 4713 కు పెరుగుట వలన శానిటేషన్ పరిస్థితి గణనీయంగా మెరుగుపడింది. సేకరించిన చెత్తను ప్రాసెస్ చేయడానికి 141 పురపాలక సంస్థల్లో మొత్తం 1233 ఎకరాల విస్తీర్ణంలో డంప్ యార్డులను ఏర్పాటు చేశారు. చెత్తను తడి, పొడిగా విడదీయుట కు 206 డ్రై సోర్స్ కలెక్షన్ సెంటర్స్ ను ఏర్పాటు చేశారు. చెత్తను సేంద్రియ ఎరువుగా మార్చుటకు 229 కంపోస్టు బెడ్స్ ను నెలకొల్పారు. పర్యావరణ పరిరక్షణ లో భాగంగా జిహెచ్ఎంసి మినహా ఇతర చోట్ల రూ.428 కోట్లతో రోజుకు 2035 కిలో లీటర్ల సామర్థ్యం కలిగిన 139 మల వ్యర్థాల శుద్ధి ప్లాంట్లను ప్రభుత్వం మంజూరు చేసింది. వాటిలో 20 చోట్ల పూర్తయిన వి. 14 చోట్ల పనులు తుది దశలో ఉన్నాయి. 49 చోట్ల చేపట్టిన పనులు వివిధ దశల్లో వున్నవి. మరో 50 చోట్ల పనులు ప్రారంభం కానున్నాయి. పచ్చదనాన్ని పెంపొందించటానికి గ్రీన్ ఏక్షన్ ప్లాన్ ను పురపాలక సంస్థల్లో ప్రభుత్వం పటిష్టంగా అమలు చేస్తున్నది. 141 పురపాలక సంస్థల్లో వున్న 3468 వార్డుల్లో పట్టణ ప్రకృతి వనాలు కింద ట్రీ పార్క్ లను అభివృద్ధి చేస్తున్నారు. అందులో భాగంగా 2021 నుంచి ఇప్పటి వరకూ 34 .59 లక్షల మొక్కలను నాటారు. తెలంగాణకు హరితహారం కింద పెద్ద ఎత్తున మొక్కలు నాటి సంరక్షణ చర్యలు చేపట్టారు. 2023-24 లో 141 పురపాలక సంస్థల్లో 2.14 కోట్ల మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. అందుకు అనుగుణంగా 1012 నర్సరీ లలో 2.36 కోట్ల మొక్కలు పెంచుతున్నారు. మల్టీ లేయర్ అవెన్యూ ప్లాంటేషన్ లో భాగంగా 141 పురపాలికల్లో 796 స్ట్రెచ్ లలో 1208 కిలోమీటర్లకు పొడవున పలు రకాల మొక్కలు నాటారు. పచ్చదనం పెంపుదల పనులకై 141 పురపాలికల్లో ఇప్పటివరకు రూ.779 కోట్ల నిధులను గ్రీన్ బడ్జెట్ కింద కేటాయించారు. అలాగే హరిత నిధి కింద ట్రేడ్ లైసెన్స్ దారుల నుంచి రూ 128 .97 లక్షలు, ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు నుంచి రూ.14.28 లక్షలు కలిపి మొత్తం రూ.1 కోటి 43 లక్షల 25 వేలు జమ అయ్యాయి. 141 పురపాలక సంస్థల్లో ప్రభుత్వం 453 వైకుంఠదామము లను మంజూరు చేసింది. వాటిలో 297 వైకుంఠ దానములు పూర్తయ్యాయి. మరో 149 చోట్ల చేపట్టిన పనులు పురోగతిలో వున్నవి. ప్రభుత్వం చేపడుతున్న పర్యావరణహిత , అభివృద్ధి పనులతో తెలంగాణ లోని పురపాలక సంస్థ లు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నవి.

# ట్రాఫిక్ కానిస్టేబుల్ ను బెదిరించిన మేయర్ భర్త పై చర్య తీసుకోవాలి

**విశాఖపట్నం**

ఎమ్మెల్సీ ఎన్నికల విధుల్లో ఉన్న ట్రాఫి క్ కానిస్టేబుల్ తో దుర్భాసలాడి బెది రించిన మేయర్ భర్త గొలగాని శ్రీనివాస రావుపై చట్టపరమైన చర్యలు తీసుకో వాలని జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ పోలీస్ కమిషనరేట్ లోని ఫిర్యాదు చేశారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 13న ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగం గా ఆరిలోవలో పోలింగ్ బూత్ దగ్గర ట్రాఫిక్ కానిస్టేబుల్ స్వామి విధులు నిర్వహిస్తుండగా,షాడో మేయర్ గొల గాని శ్రీనివాస్ అక్కడికి చేరుకొని, ఆ పోలీసుతో అమానుషంగా దుర్భాస లాడి బెదిరించి భయభ్రాంతులకు గురి చేయడం దారుణం అన్నారు.రక్షక భటులైన పోలీసులను గౌరవించాల్సిం ది పోయి దుర్భాసలాడిన విషయం అన్ని చానల్లో, పత్రికల్లో వచ్చాయని తెలిపారు.విధులు నిర్వహిస్తున్న కాని స్టేబుల్ పై ఇంత దారుణంగా దుర్భాష లాడుతారా అంటూ మండిపడ్డారు. పోలీసులు సుమోటో గా కేసు నమోదు చేసి ఎందుకు చర్య తీసుకోలేదని ప్రశ్నించారు.

# వలలో చిక్కుకుని ఒంగోలు ఎద్దు మృతి

**ఎడ్ల పోటీలలో 28 బహుమతులు గెలుచుకుంది**

**ఉగాది పోటీలకు సిద్ధమవుతుండగా ప్రమాదంలో చిక్కుకుంది**

**కాకినాడ**



ఉగాది వేడుకల్లో భాగంగా ప్రతి ఏటా జరిగే ఎడ్ల పోటీల్లో పాల్గొనేందుకు తర్ఫీదు పొందుతుండగా చెరువులో వున్న వలలో చిక్కుకొని ఓ ఎద్దు మృతి చెందింది. వివరాల్లోకి వెళ్తే తూర్పుగోదావరి జిల్లా కడియం మండలం మురమండ మొగలపు చిన్నకు చెందిన ఈ ఎద్దు పట్టు ప్రదర్శనలు దిట్ట. రాష్ట్రంలో ఏ ప్రాంతానికి పోటీకి వెళ్ళినా బహుమతి గెలుచుకుంటుంది. ఉగాది సందర్భంగా దుళ్ల నందీశ్వర స్వామి ఆలయం వద్ద ప్రతి ఏటా జరిగే ఎడ్ల పోటీలో బహుమతి గెలుచుకునేందుకు తర్ఫీదిలో భాగంగా చెరువులో ఈతకు దింపారు. అయితే ఆ చెరువులో చేపల కోసం కొంగలు వాలకుండా ఉండేందుకు ప్లాస్టిక్ వలన ఏర్పాటు చేశారు. ఆ విషయం రైతుకు తెలియక చెరువులో దింపడంతో ఆ వలలో ఈ ఎద్దు చిక్కుకుని ప్రాణాలు కోల్పోయింది. ఆ ఎద్దును రక్షించేందుకు చుట్టుపక్కల రైతుల ఎంత ప్రయత్నించినా ఫలితం లేకపోయింది.ఈ ఎద్దు మాపురం పై సుడి ఉండడంవల్ల రైతు కుటుంబం దైవంగా కొలుచుకునేవారు.ఆ ఎద్దుకు నంది అనే పేరు పెట్టాడు.ఆ ఎద్దును లక్షల రూపాయలతో కొనుగోలు చేయడానికి పలువురు ముందుకు వచ్చినప్పటికీ అమ్మడానికి రైతు ఇష్టపడలేదు. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటివరకు 28 బహుమతులను గెలుచుకుంది.18 సంవత్సరాలు వయసున్న ఈ ఎద్దు పదో ఏట నుంచే పందాలుకు సిద్ధమైంది.అటువంటి ఎద్దు మృతి చెందడంతో రైతు కుటుంబం కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. తన వ్యవసాయ క్షేత్రంలోనే సాంప్రబద్ధంగా ఖననం చేశారు.

# అడబాల ట్రస్టు ఆధ్వర్యంలో పంచాంగ ఆవిష్కరణ

**కాకినాడ**




రమణయ్యపేట ఏపీఐఐసీ కాలనీలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో నూతన పంచాంగ ఆవిష్కరణ శాస్త్రోక్తంగా జరిగింది. ఈ సందర్భంగా ఆధ్యాత్మిక వేత్త వేధుల శ్రీరామ శర్మ మాట్లాడుతూ విశాఖపట్నం కి చెందిన వేద పండితులు అడబాల సత్యనారాయణ కుటుంబ సభ్యులు పంచాంగ కర్తలుగా పంచాంగాలు ప్రచురించడం అభినందనీయమని అన్నారు. శ్రీ శోభ కృత నామ సంవత్సరంలో అందరికీ శుభ ఫలితాలు లభిస్తాయి అని అన్నారు. ఏ పని చేపట్టినా ముందుగా శుభ ముహూర్తాన్ని సూచించేది పంచాంగం అని ఇది మన భారతీయుల సంప్రదాయమన్నారు. పొలంలో విత్తనాలు చల్లడం దగ్గర్నుంచి ఇంట్లోని ప్రతి కార్యక్రమానికి పంచాంగం ఎంతో ఉపయుక్తమని శ్రీరామ శర్మ తెలిపారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ అడబాల రత్న ప్రసాద్ ఆధ్వర్యంలో ప్రముఖ సిద్ధాంతి అడబాల సత్తిబాబును ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కుమార్ యాదవ్, చింతపల్లి సుబ్బారావు, అడబాల సత్యనారాయణ, రేలంగి బాపిరాజు, రాఘవరావు, సత్యనారాయణ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

# బల్లుగుడ గ్రామంలో మంచి నీటి కొళాయి ప్రారంభం

**దుంబ్రిగుడ**



మండల కేంద్రము పోతంగి పంచాయతీ పరిధిలో గల బల్లుగు డ గ్రామంలో మంగళ వారం వైస్ సర్పంచ్ జగ్గు నాయుడు అధ్వర్యం లో తాగు నీరు కొళాయి ప్రారంభిఛారు గతంలో బోరు తవ్వి 2 సంవత్సరం క్రితం బోరు కు గ్రామంలో ఎవరు పటించుకో లేదు గ్రామంలో ఎపుడు వైయస్ అర్ సిపి పార్టీలో ఎస్, జగు నాయుడు వైస్ సర్పంచ్ గెలవడం వల్ల గ్రామంలో మంచి నీటి కొళాయి ప్రారంభించడం వల్ల గ్రామ గిరిజనులు ఆనందంగా ఉందని గ్రామస్తు లు అన్నారు అలాగే 2024 లో కూడ మళ్ళీ సర్పంచిగా గెలిపించలని గ్రామ ప్రజలు కోరిక ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ గ్రామస్థులు వాలంటిర్ తదితరులు పాల్గొన్నారు

# విద్యుత్ చౌర్యం కేసులో నిందితుడికి జరిమాన

**జగిత్యాల,**

విద్యుత్ చౌర్యం కేసులో నిందితుడికి జరిమానా విధిస్తూ జగిత్యాల జిల్లా మొదటి అదనపు న్యాయమూర్తి వీరయ్య మంగళవారం తీర్పు వెలువరించారు. విజిలెన్స్ సీఐ కె. స్వామి కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం యామాపూర్ గ్రామానికి చెందిన పల్లెమీది మహేందర్ 26 జూన్ 2019 రోజున తన ఇంటికి ఏలాంటి అనుమతి లేకుండా విద్యుత్ చౌర్యానికి పాల్పడగా విద్యుత్ అధికారులు పట్టుకొని విజిలెన్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారని, వారు అతనిపై కేసు నమోదు చేసి రూ.1000 జరిమాన విధించారని తెలిపారు. జరిమానా చెల్లించిన నిందితుడు పల్లె మీది మహేందర్ ను మొదటి తప్పుగా భావించి వదిలి పెట్టడం జరిగిందన్నారు.తిరిగి అదే నేరస్థుడు ఫల్లెమీది మహేందర్ ఆగస్టు, 20, 2019 రోజున తన ఇంటికి ఎలాంటి అనుమతి లేకుండా రెండవసారి విద్యుత్ చౌర్యానికి పాల్పడగా విద్యుత్ అధికారులు పట్టుకొని విజిలెన్స్ పోలీసులకు ఫిర్యాధి చేశారన్నారు.

ప్రజాతపన
prajathapana.com

# కన్నీరు తెప్పిస్తున్న రంగమార్తాండ టీజర్



టాలీవుడ్ టాప్ డైరెక్టర్ కృష్ణ వంశీ తెరకెక్కించిన లేటెస్ట్ మూవీ 'రంగమార్తాండ'. ప్రకాష్ రాజ్, బ్రహ్మానందం, రమ్యకృష్ణ, శివాత్మిక రాజశేఖర్, రాహుల్ సిప్లిగంజ్, అనసూయ భరద్వాజ్ సహా పలువురు కీలక పాత్రలు పోషించిన ఈ సినిమా, ఉగాది కానుకగా మార్చి 22న విడుదల కానుంది. ఈ నేపథ్యంలో సినిమా యూనిట్ ట్రైలర్ ను రిలీజ్ చేసింది. ప్రేక్షకుల మనసును హత్తుకునేలా ఉంది ఈ ట్రైలర్.ఈ సినిమాలో రంగస్థల నటుడి కష్ట సుఖాలను చూపిస్తూ కృష్ణవంశీ మార్క్ కనబర్చారు. తన కుటుంబ సభ్యులే పెద్దరికానికి ఎదురు తిరగడం ఈ ట్రైలర్ లో ఆవేదన కలిగిస్తుంది. తన కూతురే తనని దొంగ అని ముద్ర వేయడం అందరినీ కంట తడి పెట్టించింది. ఇంట్లో జరిగే అవమానాలను తట్టుకోలేని ఇంటి పెద్ద మనిషి, భార్యతో కలిసి మరో ప్రయాణాన్ని మొదలు పెట్టడం హృదయాన్ని ద్రవింపజేస్తోంది.ట్రైలర్ అంతా ఎమోషన్స్ తో నిండిపోయి కనిపించింది. జీవితంలో నటనను ప్రాణంగా భావించిన ఒక రంగస్థల కళాకారుడి అనుభవాలు, జ్ఞాపకాలను బేస్ చేసుకుని కృష్ణ వంశీ 'రంగమార్తాండ' సినిమాను రూపొందించారు. వ్యక్తి జీవితంలోని అనుభూతులు, భావోద్వేగాలకు పెద్ద పీట వేస్తూ ఈ సినిమా కథ ముందుకు నడుస్తోంది. ఇక ప్రకాష్ రాజ్, రమ్యకృష్ణ, బ్రహ్మానందం నటన మరో లెవల్ లో ఉంది. వారి యాక్టింగ్ కు ప్రేక్షకులు ఫిదా అవుతున్నారు. ఇక ఇప్పటికే సినిమా నుంచి వచ్చిన పలు అప్ డేట్స్ ప్రేక్షకులలో ఆసక్తి కలిగించాయి. ప్రస్తుతం వచ్చిన ట్రైలర్ సినిమాపై అంచనాలను భారీగా పెంచేసింది. చాలా కాలం తర్వాత కృష్ణ వంశీ నుంచి వస్తున్న సినిమా కావడంతో ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.మరాఠీ భాషలో తెరకెక్కించిన 'నటసామ్రాట్' సినిమా అక్కడ పెద్ద హిట్ అయింది. విమర్శకుల ప్రశంసలను దక్కించుకున్న సినిమా అది. దీంతో ఈ సినిమాను తెలుగులో రీమేక్ చేయాలనుకున్నారు కృష్ణవంశీ. నాలుగేళ్ల క్రితమే సినిమాను మొదలుపెట్టారు. షూటింగ్ కంప్లీట్ అయినా, చాలా కాలంగా రిలీజ్ పై సస్పెన్స్ కొనసాగించారు. తాజాగా రిలీజ్ డేట్ అఫీషియల్ గా ప్రకటించారు ఇప్పటికే ఈ సినిమాకి ఓటీటీ రూపంలో మంచి ఆఫర్ వచ్చినట్లు తెలుస్తోంది. ప్రముఖ ఓటీటీ సంస్థ ఈ సినిమాను నేరుగా ఓటీటీలో రిలీజే చేయడానికి రూ.20 కోట్లు ఆఫర్ చేసిందని తెలుస్తోంది. 'రంగమార్తాండ' చిత్రాన్ని కాలెపు మధు, వెంకట్ కలిసి నిర్మించారు. ఈ సినిమాకి మ్యూజిక్ మ్యాస్ట్రో ఇళయరాజా సంగీతాన్ని అందించారు. ప్రకాష్ రాజ్, రమ్యకృష్ణ, బ్రహ్మానందం ప్రధాన పాత్రలు పోషించారు. ఉగాది కానుకగా మార్చి 22న విడుదల కానుంది

# 'పొన్నియిన్ సెల్వన్ 2' నుంచి 'ఆగనందే ఆగనందే..' పాట విడుదల



ప్రియుడి ప్రేమలో చోళ రాజ్యపు యువరాణి మైమరచిపోతుంది. అతన్ని చూసినా, తలుచుకున్నా ముఖంలో చిరునవ్వు విచ్చుకుంటుందని ఆమె తన మనసులో ప్రేమను 'ఆగనందే ఆగనందే' అంటూ అందమైన పాట రూపంలో పాడుకుంటుంది. ఆ చోళ రాజ్యపు యువరాణి ఎవరో కాదు.. కుందవై , ఆమె ప్రియుడు వల్లవరాయుడు. కుందవిగా త్రిష, వల్లవరాయుడిగా కార్తి సిల్వర్ స్క్రీన్‌పై మెప్పించనున్నారు. అసలు వారి మధ్య ప్రేమకు కారణమేంటో తెలుసుకోవాలంటే 'పొన్నియిన్ సెల్వన్ 2' సినిమా చూడాల్సిందేనంటున్నారు మణిరత్నం, సుభాస్కరన్.

ఇండియన్ ఏస్ డైరెక్టర్ మణిరత్నం ఆవిష్కరిస్తోన్న విజువల్ వండర్ 'పొన్నియిన్ సెల్వన్ 2'. ప్రముఖ నిర్మాణ సంస్థలు లైకా ప్రొడక్షన్స్, మద్రాస్ టాకీస్ బ్యానర్స్‌పై సుభాస్కరన్, మణిరత్నం ఈ సినిమాను భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. గత ఏడాది సెన్సేషనల్ హిట్ అయిన హిస్టారికల్ మూవీ పొన్నియిన్ సెల్వన్ 1కి కొనసాగింపుగా పొన్నియిన్ సెల్వన్ 2 తెరకెక్కుతోంది. రెండో భాగంపై హై ఎక్స్‌పెక్టేషన్స్ నెలకొన్నాయి. ఏప్రిల్ 28న వరల్డ్ వైడ్‌గా పాన్ ఇండియా మూవీగా తెలుగు, తమిళ, హిందీ, మలయాళ, కన్నడ భాషల్లో 'పొన్నియిన్ సెల్వన్ 2' రిలీజ్‌కి సన్నద్ధమవుతుంది.

సోమవారం ఈ సినిమా నుంచి 'ఆగనందే ఆగనందే' అనే పాటను చిత్ర యూనిట్ విడుదల చేసింది. ఆస్కార్ విన్నర్ ఎ.ఆర్.రెహమాన్ ఈ పాటను కంపోజ్ చేసి అందించారు. ఆనంత్ శ్రీరామ్ రాసిన ఈ పాటను శక్తిశ్రీ గోపాలన్ శ్రావ్యంగా ఆలపించారు. అత్యద్భుతమైన కోటలు, అంతకు మించిన కథ, కథనం, అందులో రాజతంత్రం, ఒకరికి ముగ్గురు హీరోలు, స్క్రీన్ నిండుగా హీరోయిన్లు అంటూ వేరే లెవల్ ఎక్స్‌పెక్టేషన్స్‌తో తెరకెక్కుతోంది పొన్నియిన్ సెల్వన్2. విక్రమ్, జయం రవి, కార్తి, ఐశ్వర్యారాయ్, త్రిష, జయరామ్ తదితరులు కీలక పాత్రల్లో నటించారు. ఏప్రిల్ 28న వరల్డ్ వైడ్‌గా ఈ పాన్ ఇండియా మూవీ తమిళ్ తెలుగు, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో గ్రాండ్ రిలీజ్ అవుతుంది.

# కిరణ్ అబ్బవరం, 'మీటర్' సెకండ్ సింగిల్ 'ఓ బేబీ' లాంచ్ చేసిన అనిల్ రావిపూడి



టాలీవుడ్ ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ సమర్పణలో యంగ్ హీరో కిరణ్ అబ్బవరం మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'మీటర్'. నూతన దర్శకుడు రమేష్ కడూరి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని క్లాప్ ఎంటర్‌టైన్‌మెంట్ నిర్మిస్తోంది. మైత్రీ మూవీ మేకర్స్ సపోర్ట్‌తో సినిమాకు సంబంధించిన ప్రమోషన్ కార్యక్రమాలు జోరుగా సాగుతున్నాయి. మీటర్ టీజర్‌కి అదిరిపోయే రెస్పాన్స్ వచ్చింది. సాయి కార్తీక్ అందిస్తున్న ఈ చిత్రం ఫస్ట్ సింగిల్ చమ్మక్ చమ్మక్ పోరి సూపర్ హిట్‌గా నిలిచింది. ఈరోజు, బ్లాక్ బస్టర్ డైరెక్టర్ అనిల్ రావిపూడి మీటర్ సెకండ్ సింగిల్ ఓ బేబీ లిరికల్ వీడియోను లాంచ్ చేశారు. సాయి కార్తీక్ లైవ్లీ బీట్‌లతో లవ్లీ నెంబర్ ని కంపోజ్ చేశారు. బాలాజీ సాహిత్యం ప్రత్యేక ఆకర్షణగా నిలవగా, ధనుంజయ తన వాయిస్ తో మస్మరైజ్ చేశారు. ఈ పాట కిరణ్ అబ్బవరం అతుల్య రవిపై ప్రేమను వర్ణిస్తుంది. అయితే ఆమెకు మొదట్లో అలాంటి ఫీలింగ్స్ లేవు. అతని ప్రయత్నాలు ప్రేమని అంగీకరించేలా చేస్తాయి. కిరణ్ అబ్బవరం పాటలో జాయ్ ఫుల్ గా కనిపించాడు. పాటలో కిరణ్ డ్యాన్స్ మూమెంట్స్ ఆకట్టుకున్నాయి. అతుల్య చాలా అందంగా కనిపించింది.మైత్రీ మూవీ మేకర్స్‌పై నవీన్ యెర్నేని, రవిశంకర్ యలమంచిలి సమర్పణలో చిరంజీవి (చెర్రీ), హేమలత పెదమల్లు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.వెంకట్ సి దిలీప్ సినిమాటోగ్రాఫర్ కాగా, జెవి ఆర్ట్ డైరెక్టర్. అలేఖ్య లైన్ ప్రొడ్యూసర్ కాగా, బాబా సాయి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్. కిరణ్ కెరీర్‌లోనే అత్యంత ఖరీదైన సినిమాగా రూపొందిన ఈ చిత్రానికి బాల సుబ్రమణ్యం కెవివి చీఫ్ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్.సమ్మర్ స్పెషల్‌గా ఏప్రిల్ 7న సినిమా గ్రాండ్ గా విడుదల కానుంది.




Printed, Published & Owned by K.Umadevi And Printed at Varadhi Publications,D.No:5-1-24/66 Lakshmipuram, Hindupur-515201,Sri Satya Sai District, Andhrapradesh.Published at D.No:5-1-24/66 Lakshmipuram, Hindupur-515201,Sri Satya Sai District, Andhrapradesh. EDITOR :K.Umadevi ,
e mail ID : b.nagaseshu47@gmail.com cell No:9985509053 RNI/APTEL/2021/80950